
'పేదలందరూ పక్కా ఇళ్లలో ఉండాలన్నదే నా అభిమతం'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12 సంచిక: 154

శనివారం 24-8-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




**నష్టాలకు విరామం**

సెన్సెక్స్ 228 పాయింట్లు అప్. నిఫ్టీ 88 పాయింట్లు లాభం -బిజినెస్‌లో



**సింధు, సాయి చరిత్ర...**

ప్రపంచ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీస్‌కు చేరిక. పతకాలు ఖాయం -స్పోర్ట్స్‌లో

# ఊళ్లకు ఊళ్లు మాయం!

## 58 మండలాల్లో కనిపించని 460 పల్లెలు

**ఇందులో వనపర్తి, గద్వాల పురపాలికలు కూడా..**

**రెవెన్యూ నిర్వాకం.. జనాభా లెక్కల సేకరణకు ఆటంకం**

**జిల్లాల పునర్విభజనతో గ్రామాల పేర్లు గల్లంతు**

**నోటిపై చేస్తారా... డీనోటిపై చేయాలా అని లేఖ రాసిన కేంద్రం**



డోకూరి వెంకటేశ్వర్‌రెడ్డి

మనుషులు అదృశ్యం కావడం.. వస్తువులు కనిపించకుండా పోవడం గురించి విన్నాం. అయితే ఇక్కడ ఏకంగా ఊళ్లకు ఊళ్లే మాయమయ్యాయి. అదెలా అని ఆశ్చర్యపోతున్నారా?.. మన రెవెన్యూ అధికారుల నిర్వాకంతో ఇది సాధ్యమైంది. జనాభా లెక్కల సేకరణతో అసలు విషయం వెలుగుచూసింది. 2021 జనగణనకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో 2011 సెన్సెస్‌ను పరిగణనలోకి తీసుకున్న అధికారులు ఆ జాబితా ఆధారంగా గ్రామాల వారీగా జనాభా వివరాల సేకరణకు కసరత్తు ప్రారంభించారు. ఇందులో కొన్ని గ్రామాలు కనిపించకుండా పోవడంతో కేంద్ర జనగణన శాఖ అవాక్కయ్యింది. ఏకంగా ఊర్లు మాయం కావడాన్ని సీరియస్‌గా పరిగణించింది. 2011 జనాభా లెక్కల అనంతరం ఏర్పడిన జిల్లాలు కలుపుకొని మొత్తం 14 జిల్లాల పరిధిలో 460 గ్రామాలు, 2 మున్సిపాలిటీల పేర్లు గల్లంతయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర జనగణనశాఖ జాయింట్ డైరెక్టర్ హెలెన్ ప్రేమకుమారి.. సదరు గ్రామాలను

మిగతా 2వ పేజీలో ▶

# వచ్చే ఖరీఫ్‌కు 'పాలమూరు'

**నిర్మాణ పనులు వేగిరం చేయండి..**

- వచ్చే వర్షాకాలానికి ఒక టీఎంసీ తరలించేలా చూడండి..
- పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై సీఎం కేసీఆర్ సమీక్ష
- వచ్చే వారం ప్రాజెక్టు పరిధిలో పర్యటన?

**7 లక్షలు** నీరు ఇవ్వనున్న ఎకరాలు

సాక్షి, హైదరాబాద్

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును వచ్చే ఏడాది ఖరీఫ్ నాటికి పాక్షికంగా అందుబాటులోకి తెచ్చేలా నిర్మాణ పనులు సాగించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. కనిష్టంగా ఒక టీఎంసీ నీటిని తరలించేలా పంప్‌హౌస్, టన్నెల్, కాల్వల పనులు పూర్తి చేయాలని సూచించారు. దీనిద్వారా వచ్చే ఏడాది ఖరీఫ్‌లోనే 7 లక్షల ఎకరాలకు నీరందించాలని స్పష్టం చేశారు. శుక్రవారం పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధర్, సీఈ రమేశ్, ఇతర అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్షించారు. ప్రాజెక్టుకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) ద్వారా అందనున్న రుణాలు, వాటి వినియోగం, వచ్చే ఏడాది ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు నీరు, దానికి తగ్గట్లు నిర్మాణ పనులు తదితర అంశాలపై ఆయన చర్చించారు.

**మొత్తం 12.3 లక్షల ఎకరాలకు..**

ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 జిల్లాల్లోని 70 మండలాల పరిధిలో 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాల్సి ఉంది. ఇందుకు 60 రోజుల్లో 120 టీఎంసీల నీటిని తీసుకోవాలని నిర్ణయించగా, ఇందులో 30 టీఎంసీలు డిండికి కేటాయించగా, 90 టీఎంసీలు పాలమూరు–రంగారెడ్డికి కేటాయించారు. ఈ మొత్తం ఆయకట్టులో వచ్చే ఏడాది ఖరీఫ్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 8 మండలాల పరిధిలో 1.03 లక్షలు, నారాయణపేట 9 మండలాల పరిధిలో 1.6 లక్షలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 మండలాల పరిధిలో 2.35 లక్షలు, రంగారెడ్డి జిల్లాలోని మొత్తం 3.6 లక్షల ఎకరాల ఆయకట్టులో 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని ఇంజనీర్లను సీఎం ఆదేశించారు. ఈ ఆయకట్టుకు నీరందిచేలా శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి రోజుకు ఒక టీఎంసీ నీటిని వరద ఉండే 60



రోజుల్లో తీసుకునేలా నిర్మాణ పనులు చేయాలని సూచించారు. ప్రాజెక్టులోని ప్రధానమైన నార్లాపూర్, ఏదుల, వట్టెం, ఉద్దండాపూర్ పంప్‌హౌస్‌లలో 145 మెగావాట్ల సామర్థ్యం గల మోటార్లను అమర్చాల్సి ఉండగా, ఇందులో తొలిదశలో 4 చొప్పున మోటార్లను వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి సిద్ధం చేయాలని, 2021 మార్చి–ఏప్రిల్ నాటికి

మిగతా 2వ పేజీలో ▶



# ఆర్థిక రంగాన్ని సరిదిద్దుతాం

**వ్యవస్థకు మధ్యంతర బూస్ట్: నిర్మలా సీతారామన్**

**పలు రంగాలకు ప్రోత్సాహకాలు** - బిజినెస్‌లో

- దేశ, విదేశీ ఇన్వెస్టర్లపై ఐటీ సర్‌చార్జీ అదనపు పెంపు నిర్ణయం ఉపసంహరణ
- హెచ్‌ఎఫ్‌సీకి నేషనల్ హౌసింగ్ బ్యాంకు నుంచి అదనంగా 20వేల కోట్ల నిధులు
- చౌకగా మారనున్న గృహ, వాహన, వినియోగ రుణాలు
- ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ ఆర్థిక సంవత్సరంలో 70,000 కోట్ల మూలధన నిధులు
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు నిధుల కొరత తీర్చేందుకు 30 రోజుల్లోనే జీఎస్టీ రిఫండ్‌లు

# సీబీఐకి ఓకే.. ఈడీకి నో

- 26 వరకూ చిదంబరాన్ని అరెస్టు చేయొద్దన్న సుప్రీం
- అప్పటిదాకా ఆయనకు ఈడీ నుంచి తాత్కాలిక రక్షణ
- ఢిల్లీ హైకోర్టు తీర్పుపై కూడా విచారణ ఆగస్టు 26నే
- అరెస్టు చేయకపోతే ఆయన నిజం చెప్పరు: ఈడీ

- వివరాలు 4లో

# అవినీతి, ఉగ్రవాదానికి అడ్డుకట్ట

**బంధుప్రీతి, ప్రజాధనం లూటీల్ని నియంత్రించాం**

- 70 ఏళ్ల 'తాత్కాలిక' సమస్యను పరిష్కరించాం
- ఇది నా గొప్ప కాదు.. జనమిచ్చిన తీర్పు వల్లే
- నవ భారతం కోసమే మాకు అధికారమిచ్చారు
- పారిస్‌లో 'భారత సంతతి'తో భేటీలో మోదీ వ్యాఖ్యలు

4లో



"తాత్కాలిక వ్యవహారాలకు ఇక భారత్‌లో చోటులేదు. ఎందుకంటే మనది గౌతమ బుద్ధుడు, మహాత్మాగాంధీ, రాముడు, కృష్ణుడు అవతరించిన గడ్డ. దాదాపు 125 కోట్ల మంది జనాభా ఉన్న ఈ దేశంలో అతి పెద్ద సమస్యగా మారిన కేవలం ఒకే ఒక్క తాత్కాలిక వ్యవహారాన్ని డీల్ చేయటానికి 70 ఏళ్లు పట్టిన విషయం మీరే చూశారు. ఈ పరిస్థితిపై నవ్వాలో ఏడ్వాలో నాకు తెలియడం లేదు. అయితే, శాశ్వత ప్రాతిపదికన చేపట్టే పనుల ద్వారానే లక్ష్య సాధన సాధ్యమవుతుంది. నవభారత్ నిర్మాణంలో భాగంగానే అవినీతి, బంధుప్రీతి, వారసత్వ రాజకీయాలు, ప్రజాధనం దోపిడీ, ఉగ్రవాదం వంటి వాటిపై గతంలో ఎన్నడూ లేని విధంగా పోరాటం సాగించి అడ్డుకట్ట వేశాం. అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు దూసుకెళ్తున్నాం. అధికారంలోకి వచ్చిన మొదటి 75 రోజుల్లోనే ఎన్నో కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టాం."

# హైకోర్టుకు ముగ్గురు జడ్జీలు

**రాష్ట్రపతి ఉత్తర్వులు** 2లో


తడకమళ్ల వినోద్‌కుమార్ | కోనూరు లక్ష్మణ్ | అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి











**ఇదండీ సంగతి**



పెడితే పెట్టారు కానీ! చర్యలు తీసుకుంటే ఏ లిస్టులోనూ పెట్టడానికి మనం ఉండం సార్!



# నీట్ మినహా అన్నీ ఆన్‌లైన్‌లో

**13 రకాల పోటీ పరీక్షల షెడ్యూలు జారీ**

- వచ్చే నెల 2 నుంచి జేఈఈ మెయిన్ దరఖాస్తులు
- 2020 జనవరి 6 నుంచి 11 వరకు జేఈఈ మెయిన్
- 2020 మే 3న నీట్ పరీక్ష
- డిసెంబర్ 2 నుంచి మొదటి విడత నెట్
- 2020 జూన్ 15 నుంచి రెండో విడత నెట్

సాక్షి, హైదరాబాద్: జాతీయ స్థాయి సంస్థల్లోని సాంకేతిక, వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం 13 రకాల పోటీ పరీక్షల షెడ్యూలును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) జారీ చేసింది. 2020–21 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్, నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్టు (నీట్), యూజీసీ నెట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ) ఎంబీఏ అడ్మిషన్ టెస్టు, సీఎస్ఐఆర్ యూజీసీ నెట్, కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్), గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్టు (జీప్యాట్), ఆలిండియా ఆయుష్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్టు, నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ వర్సిటీ ఎంబీఏ, బీఎడ్ అడ్మిషన్ టెస్టు, ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్), జేఎన్‌యూ ఎంట్రెన్స్ టెస్టు, ఢిల్లీ వర్సిటీ ఎంట్రెన్స్ టెస్టు నిర్వహణకు షెడ్యూలు విడుదల చేసింది. వీటిల్లో జేఈఈ, యూజీసీ నెట్, సీఎస్ఐఆర్–యూజీసీ నెట్ వంటి పరీక్షలను ఏటా రెండుసార్లు నిర్వహించేలా షెడ్యూలు రూపొందించింది. నీట్ మినహా మిగతా పరీక్షలన్నింటినీ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని పేర్కొంది. విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీల్లో 4 వేల ప్రాక్టీస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్‌టీఏ వివరించింది. ఇవి సెప్టెంబర్ 1 నుంచి పని చేస్తాయని, ప్రతి శనివారం, ఆదివారం వీటిని వినియోగించుకోవచ్చని వెల్లడించింది.

షెడ్యూలు వివరాలు 2లో




## పోటీ పరీక్షల షెడ్యూలు..

### జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్ష
**రిజిస్ట్రేషన్ తేదీలు:** సెప్టెంబర్ 2 నుంచి 30 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** డిసెంబర్ 6 నుంచి
**పరీక్షల తేదీలు:** 2020 జనవరి 6 నుంచి 11 వరకు
**ఫలితాల వెల్లడి:** జనవరి 31

### జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్ష
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 7 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** మార్చి 16 నుంచి
**పరీక్షల తేదీలు:** ఏప్రిల్ 3 నుంచి 9 వరకు
**ఫలితాల వెల్లడి:** ఏప్రిల్ 30

### నీట్ పరీక్షలు..
**రిజిస్ట్రేషన్ తేదీలు:** డిసెంబర్ 2 నుంచి 31 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** 2020 మార్చి 27 నుంచి
**పరీక్ష తేదీ:** మే 3
**ఫలితాల వెల్లడి:** జూన్ 4

### ఐఐఎఫ్‌టీ ఎంబీఏ అడ్మిషన్ టెస్టు
**రిజిస్ట్రేషన్ తేదీలు:** సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 25 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** నవంబర్ 11 నుంచి
**పరీక్ష తేదీ:** డిసెంబర్ 1
**ఫలితాల వెల్లడి:** డిసెంబర్ 11

### యూజీసీ నెట్ మొదటి విడత పరీక్ష
**రిజిస్ట్రేషన్ తేదీలు:** సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 9 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** నవంబర్ 9 నుంచి
**పరీక్షల తేదీలు:** డిసెంబర్ 2నుంచి 6 వరకు
**ఫలితాల వెల్లడి:** డిసెంబర్ 31

### యూజీసీ నెట్ రెండో విడత పరీక్ష
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 మార్చి 16 నుంచి ఏప్రిల్ 16 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** మే 15 నుంచి
**పరీక్షల తేదీలు:** జూన్ 15 నుంచి 20 వరకు
**ఫలితాల వెల్లడి:** జూలై 5

### సీఎస్ఐఆర్–యూజీసీ నెట్ మొదటి విడత
**రిజిస్ట్రేషన్ తేదీలు:** సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 9 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** నవంబర్ 9 నుంచి
**పరీక్ష తేదీ:** డిసెంబర్ 15
**ఫలితాల వెల్లడి:** డిసెంబర్ 31

### సీఎస్ఐఆర్–యూజీసీ నెట్ రెండో విడత
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 మార్చి 16 నుంచి ఏప్రిల్15 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** మే 15 నుంచి
**పరీక్ష తేదీ:** జూన్ 21
**ఫలితాల వెల్లడి:** జూలై 5

### సీమ్యాట్, జీప్యాట్
**రిజిస్ట్రేషన్ తేదీలు:** నవంబర్ 1 నుంచి 30 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** డిసెంబర్ 24 నుంచి
**పరీక్ష తేదీ:** 2020 జనవరి 24
**ఫలితాల వెల్లడి:** ఫిబ్రవరి 3

### ఆలిండియా ఆయుష్ పీజీ ఎంట్రెన్స్ టెస్టు
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 జనవరి 1 నుంచి 31 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** ఏప్రిల్ 1 నుంచి
**పరీక్ష తేదీ:** ఏప్రిల్ 29
**ఫలితాల వెల్లడి:** మే 10

### నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఎన్‌సీహెచ్ఎం)
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 29 వరకు.
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** ఏప్రిల్ 1 నుంచి
**పరీక్ష తేదీ:** ఏప్రిల్ 25
**ఫలితాల వెల్లడి:** మే 10

### ఇగ్నో ఎంబీఏ, బీఎడ్ అడ్మిషన్ టెస్టు
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 29 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** ఏప్రిల్ 1 నుంచి
**పరీక్ష తేదీ:** ఏప్రిల్ 29
**ఫలితాల వెల్లడి:** మే 10

### జేఎన్‌యూ ఎంట్రెన్స్ టెస్టు
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 మార్చి 2 నుంచి 31 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** ఏప్రిల్ 21 నుంచి
**పరీక్షల తేదీలు:** మే 11 నుంచి 14 వరకు
**ఫలితాల వెల్లడి:** మే 31

### ఐకార్ ఏఐఈఈఏ
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 మార్చి 1 నుంచి 31 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** ఏప్రిల్ 25 నుంచి
**పరీక్ష తేదీ:** జూన్ 1
**ఫలితాల వెల్లడి:** జూన్ 15

### ఢిల్లీ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్టు
**రిజిస్ట్రేషన్ తేదీలు:** 2020 మార్చి 2 నుంచి 31 వరకు
**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** ఏప్రిల్ 30 నుంచి
**పరీక్షల తేదీలు:** జూన్ 2 నుంచి 9 వరకు
**ఫలితాల వెల్లడి:** జూన్ 25

## వరంగల్... జిగేల్!






### వరంగల్ రైల్వే స్టేషన్ ఫొటోలు ట్విట్టర్‌లో పెట్టిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి

**రైల్వేగేట్ (వరంగల్):** వరంగల్ రైల్వేస్టేషన్ అత్యద్భుతంగా రూపుదిద్దుకుంటోంది. వరంగల్ స్టేషన్‌ను హెరిటేజ్ స్టేషన్‌గా ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం.. ఈ మేరకు స్టేషన్‌ను అభివృద్ధి చేస్తోంది. వరంగల్ శివనగర్ వైపు ముఖద్వారాన్ని విమానాశ్రయాన్ని తలపించేలా తీర్చిదిద్దారు. ఇక వరంగల్ బస్టాండ్ వైపు ప్రధాన ముఖద్వారాన్ని కాకతీయుల కళాతోరణం మాదిరిగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే.. స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫాంలపై 100 శాతం ఎల్ఈడీ లైట్లను అమర్చగా రాత్రివేళ ధగధగ మెరిసిపోతుంది. నాలుగు ప్లాట్‌ఫాంలపై గ్రానైట్ అమర్చే పనులు పూర్తి కాగా.. గోడలపై కాకతీయులు, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చిత్రాలు వేయించారు. ఈ స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ ట్విట్టర్‌లో పోస్ట్ చేయడం విశేషం.

# హైకోర్టుకు ముగ్గురు జడ్జీలు

- వినోద్‌కుమార్, అభిషేక్‌రెడ్డి, లక్ష్మణ్ నియామకం
- రాష్ట్రపతి ఉత్తర్వులు.. కేంద్రం నోటిఫికేషన్
- సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం



**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా న్యాయవాదులు తడకమళ్ల వినోద్‌కుమార్, అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి, కూనూరు లక్ష్మణ్ నియమితులయ్యారు. వీరి నియామకాలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం ఆమోదముద్ర వేశారు. అనంతరం ఈ ముగ్గురి నియామకాలను నోటిఫై చేస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నియామకపు ఉత్తర్వులు వెలువడిన తర్వాత ఈ ముగ్గురూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వీరిని అభినందించారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు హైకోర్టులో వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. ఈ ముగ్గురి నియామకంతో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 14కు చేరుకుంది. మరో 10 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ఈ ఖాళీల భర్తీకి హైకోర్టు సీజే జస్టిస్ చౌహాన్ నేతృత్వంలోని కొలీజియం ఇప్పటికే చర్యలు మొదలుపెట్టింది. అర్హులైన న్యాయవాదుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. కొత్త జడ్జీల నేపథ్యమిదీ..

### తడకమళ్ల వినోద్‌కుమార్
1964 నవంబర్ 17న జన్మించారు. నల్లగొండ జిల్లా దాచారం గ్రామానికి చెందినవారు. తల్లిదండ్రులు లక్ష్మీ నర్సింహారావు, శకుంతల. హైదరాబాద్ ఎంబీ హైస్కూల్‌లో ఎస్సెస్సీ, గన్‌ఫౌండ్రీలోని ఆలియా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్, జాంబాగ్‌లోని వీవీ కాలేజీలో బీఏ, ఓయూలో ఎల్ఎల్‌బీ చదివారు. 1988లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 1993లో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 2016 నుంచి హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి వాణిజ్య పన్నుల శాఖ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరిస్తున్నారు.

### కూనూరు లక్ష్మణ్
1966 జూన్ 8న జన్మించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భోగారం గ్రామానికి చెందినవారు. తల్లిదండ్రులు గోపాల్, సత్తెమ్మ. వీరిది చిన్న వ్యవసాయ కుటుంబం. రామన్నపేట జూనియర్ కాలేజీలో ఇంటర్, అమీర్‌పేట న్యూ సైన్స్ కాలేజీలో డిగ్రీ, నెల్లూరు వీఆర్ లా కాలేజీలో ఎల్ఎల్‌బీ చదివారు. 1993లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది ఎం.రాధాకృష్ణమూర్తి వద్ద జూనియర్‌గా చేరి వృత్తిలో మెళకువలు నేర్చుకున్నారు. 1999 నుంచి ప్రాక్టీస్ ప్రారంభించారు. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు న్యాయవాదిగా వ్యవహరించారు. సివిల్, రాజ్యాంగ, లేబర్ కేసుల్లో ప్రావీణ్యత సంపాదించారు. 2017 నుంచి అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ)గా కొనసాగుతున్నారు.

### అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి
1967 నవంబర్ 7న జన్మించారు. రంగారెడ్డి జిల్లాకు చెందినవారు. తల్లిదండ్రులు పుల్లారెడ్డి, శశిరేఖారెడ్డి. హైదర్‌గూడ సెయింట్ పాల్స్ పాఠశాలలో పదో తరగతి, ఉప్పల్ లిటిల్ ఫ్లవర్‌లో ఇంటర్, నిజాం కాలేజీలో బీఏ, ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్‌బీ చదివారు. వాషింగ్టన్‌లోని వాషింగ్టన్ కాలేజ్ ఆఫ్ లాలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయవాదిగా ఎన్‌రోలయ్యారు. ప్రముఖ న్యాయవాది అయిన తండ్రి ఎ.పుల్లారెడ్డి వద్ద న్యాయవాద జీవితాన్ని ఆరంభించి, వృత్తిలో మెళకువలు నేర్చుకున్నారు. హైకోర్టుతో పాటు సివిల్ కోర్టు, భూ ఆక్రమణల నిరోధక కోర్టులో ఎక్కువ కేసులు వాదించారు. సివిల్, రాజ్యాంగ కేసుల్లో మంచి పట్టు సాధించారు. 2004–07 మధ్య కాలంలో భూ ఆక్రమణల నిరోధక కోర్టులో ప్రభుత్వ న్యాయవాది కమ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించారు. 2007–09 కాలంలో హైకోర్టులో ఉన్నత, సాంకేతిక విద్యాశాఖల తరపున ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ, తెలంగాణ ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీకి న్యాయవాదిగా ఉన్నారు.

## వచ్చే ఖరీఫ్‌కు ‘పాలమూరు’

▶ మొదటి పేజీ తరువాయి

పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిసింది.

**నిధుల కొరత లేకుండా చూస్తా..**
ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ పనులు మాత్రం పూర్తిగా చేయాలని తెలిపినట్లుగా సమాచారం. నిర్మాణ పనుల పూర్తికి సంబంధించిన టైమ్ షెడ్యూల్‌ను సైతం ఈ సమావేశంలో ఖరారు చేశారు. ఇక జంట టన్నెల్ నిర్మాణాలు ఉన్న చోట కనీసం ఒక టన్నెల్ నిర్మాణ పనులైనా పూర్తి చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణాల పూర్తికి వీలుగా పీఎఫ్‌సీ ద్వారా రూ.10 వేల కోట్ల రుణాల ఒప్పంద ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రుణాలను వినియోగిస్తూ పంప్‌హౌస్‌ల నిర్మాణాలను పూర్తి చేయాలని, మిగతా వాటికి ప్రభుత్వపరంగా నిధుల కొరత లేకుండా చూస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. వచ్చే వారం పాలమూరు ప్రాజెక్టు పరిధిలో పర్యటిస్తానని చెప్పినట్లు నీటిపారుదల వర్గాలు వెల్లడించాయి. నార్లాపూర్‌లో రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మాణం చేయాలన్న గత ప్రతిపాదనను పక్కన పెట్టారని, ఇక్కడి రిజర్వాయర్ సామర్థ్యాన్ని సైతం 8.5 టీఎంసీల నుంచి 6.5 టీఎంసీలకు తగ్గిస్తూ నిర్ణయించినట్లు సమాచారం.

**కాళేశ్వరం మాదిరి వేగంగా..: సీఎం**
పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలను శరవేగంగా పూర్తి చేసి, వచ్చే వర్షాకాలంలో పంట పొలాలకు నీరందించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులపై సమీక్షించిన సీఎం.. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా పాలమూరు జిల్లాలోని సగం వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. మిగతా సగానికి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీరివ్వాలని సీఎం చెప్పారు.

## ‘నేను.. నా స్నేహితులు’



### పాత ఫొటోలు ట్వీట్ చేసిన కేటీఆర్

**సాక్షి, హైదరాబాద్:** టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన స్నేహితులతో చాలా ఏళ్ల క్రితం దిగిన ఫొటోలను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.‘1999లో నా స్నేహితుడు మహేష్ వోదెలతో నేను’అనే క్యాప్షన్‌తో ఓ ఫొటోను ట్వీట్ చేశారు. అలాగే గేదెల వెంకట సూర్యకిరణ్, ప్రదీప్‌రెడ్డి అనే మిత్రులతో కలసి ఉన్న మరో ఫొటోనూ ఆయన పోస్ట్ చేశారు.



# సీబీఐ విచారణకు సిద్ధం!

- లక్ష్మణ్ ఆరోపణలపై ట్రాన్స్‌కో సీఎండీ పరోక్ష స్పందన

**సాక్షి, హైదరాబాద్:** విద్యుత్ కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరిగిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ చేసిన ఆరోపణలను ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు తోసిపుచ్చారు. తెలంగాణ విద్యుత్ సంస్థలు పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితోనే కాదు సీబీఐ విచారణకు సైతం సిద్ధమని పేర్కొన్నారు. విద్యుత్‌సౌధలో శుక్రవారం ప్రభాకర్‌రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి లక్ష్మణ్ పేరు ప్రస్తావించకుండానే ఆయన ఆరోపణలకు బదులిచ్చారు. సరైన అవగాహన లేకనే ఈ ఆరోపణలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్టీపీసీ రూ.4.30కు యూనిట్ చొప్పున సౌర విద్యుత్ ఇచ్చేందుకు ముందుకు వచ్చిందనడంలో నిజం లేదన్నారు. ఎన్టీపీసీ 400 మెగావాట్ల విద్యుత్ ఇచ్చేందుకు అంగీకరించిందని, ఒప్పందం ద్వారా రూ.4.61 నుంచి రూ.5.19 ధరతో కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 71 మెగావాట్ల సౌరవిద్యుత్ స్థాపిత సామర్థ్యం కలిగి ఉన్నామని, ఇప్పుడు 3,600 మెగావాట్లకు పెంచామన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు

**సౌరవిద్యుత్‌ను నిర్లక్ష్యం చేయలేదు...**
సౌరవిద్యుత్‌ను నిర్లక్ష్యం చేసినట్లు విమర్శించడం సరికాదన్నారు. మన సౌర విద్యుత్ విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో ప్రశంసలు, పురస్కారాలు అందుకుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 7,778 మెగావాట్ల మాత్రమే ఉన్న స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 16,200 మెగావాట్లకు పెంచామన్నారు. 14 వేల మెగావాట్ల ట్రాన్స్‌మిషన్ సామర్థ్యాన్ని రూ.23 వేల కోట్ల ఖర్చుతో 31 వేల మెగావాట్లకు పెంచామన్నారు.

**ఎంవోయూ ఆధారంగానే పీపీఏ**
ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందని, దీని ఆధారంగా రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థలు పీపీఏ చేసుకున్నాయని ప్రభాకర్‌రావు చెప్పారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రూ. 3.90 యూనిట్ చొప్పున విద్యుత్ కొనుగోలు చేస్తున్నామన్నారు. విద్యుత్ సంస్థల ఆర్థికస్థితి బాగా లేదని, రేటింగ్ పడిపోయిందని అనడం సరికాదని, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర విద్యుత్ సంస్థలకు అత్యుత్తమమైన ‘ఏ+’రేటింగ్ ఇచ్చిందన్నారు. విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం ఇండియా బుల్స్ సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు.

**ఎలాంటి ఒత్తిళ్లు లేవు...**
విద్యుత్ సంస్థలు స్వయంప్రతిపత్తితో పనిచేస్తాయనీ, తమపై ఎలాంటి ఒత్తిళ్లు లేవని సీఎండీ అన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టితోనే రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు అధిగమించామన్నారు. సీఎం కేసీఆర్ కృషితోనే సౌత్, నార్త్ కనెక్టివిటీ గ్రిడ్ సాధ్యమైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు కాకముందు విద్యుత్ పరిస్థితి ఏమిటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి విద్యుత్ సంస్థకు అనేక ప్రశంసలు వస్తున్నాయనీ, నిన్ననే సరళ్ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రం రెండో స్థానం సాధించిందన్నారు. విద్యుత్ కొనుగోళ్లకు లెటర్ ఆఫ్ క్రెడిట్ తప్పనిసరి చేయడం గుదిబండగా మారిందన్నారు. సమావేశంలో డిస్కంల సీఎండీలు జి.రఘుమారెడ్డి, ఎ.గోపాల్‌రావు, ట్రాన్స్‌కో జేఎండీ సి.శ్రీనివాసరావు రావు, డైరెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# ఊళ్లకు ఊళ్లు మాయం!

▶ మొదటి పేజీ తరువాయి

డీనోటిఫై చేశారా?.. అలాగే కొత్తగా జాబితాలో 38 పంచాయతీలు చేర్చిన వైనాన్ని ప్రశ్నిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి లేఖాస్త్రం సంధించడం గమనార్హం. ఒకవేళ కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో చేరిస్తే.. ఆ వివరాలు పంపాలని కోరారు.

**రెవెన్యూ లెక్క తప్పింది!**
జిల్లాల పునర్విభజన అంశంతో కొన్ని పల్లెల వివరాలు రెవెన్యూ రికార్డుల నుంచి మాయమయ్యాయి. భౌతికంగా ఆ పల్లెలు యథాస్థానంలో ఉన్నా రికార్డుల నుంచి కనిపించకుండా పోవడం కలకలం సృష్టించడమే కాదు, అధికారుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తోంది. 2016లో కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేస్తూ జీఓ 221 నుంచి 250లను జారీ చేసింది. అయితే, జీఓల్లో గ్రామాలకు గ్రామాలే గల్లంతయ్యాయి. అలాగే జిల్లా కేంద్రాలుగా ఏర్పడ్డ 2 మున్సిపాలిటీల పేర్లు కూడా కనిపించకుండా పోయాయి. పోనీ, ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించారా! అంటే అదీ లేదు. 2021 జనాభా లెక్కల సేకరణకు కేంద్రం సిద్ధమవుతున్న తరుణంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆయా జిల్లాల్లోని గ్రామాల జాబితాను పరిశీలిస్తున్న క్రమంలో 58 మండలాల పరిధిలోని 460 గ్రామాలతోపాటు వనపర్తి, గద్వాల మున్సిపాలిటీల సమాచారం కూడా గల్లంతుకావడంతో జనగణన అధికారులు నివ్వెరపోయారు. ఈ విషయాన్ని గత మార్చిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ ద్వారా తెలియజేసింది. ఈ గ్రామాలున్నాయా? రద్దు చేశారా? అలాగే కొత్తగా 38 గ్రామాలను ఏర్పాటు చేశారు కదా.. వాటికి సంబంధించి ఉత్తర్వు కాపీలను పంపమని సూచించింది. భారత్–2021 జనాభా లెక్కలకు సంబంధించి ఈ ఏడాది చివరి నాటికి గ్రామాల హద్దులను ప్రకటించాల్సి ఉన్నందున తక్షణమే వివరాలను నివేదించాలని కోరింది.



**పట్టించుకుంటే పాపం!**
కేంద్రం లేఖతో తేరుకున్న రెవెన్యూ శాఖ.. గ్రామాల గల్లంతుపై దృష్టి సారించింది. అందులో భాగంగానే గత జూన్‌లో సీఎస్ జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా ఈ అంశంపై చర్చించారు. కేంద్రం పంపిన జాబితాలో గల్లంతైనట్లు గుర్తించిన గ్రామాలపై మండలాలవారీగా నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 589 తహసీల్దార్లలో కేవలం 167 మంది, 142 మున్సిపాలిటీల్లో 30 మంది మాత్రమే స్పందించారు. రెవెన్యూ యంత్రాంగం మాత్రం జిల్లాల పునర్వ్యస్థీకరణ గెజిట్ నోటిఫికేషన్‌లో కనిపించని గ్రామాల వివరాలను సేకరించి సవరణ ఉత్తర్వులు కూడా ఇచ్చామని చెబుతోంది.

| జిల్లా | కనిపించని గ్రామాల సంఖ్య | మండలాల పరిధి |
|---|---|---|
| ఆసిఫాబాద్ | 16 | ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బన, సిర్పూర్(టీ) |
| మంచిర్యాల | 24 | చెన్నూరు, కోటపల్లి, మందమర్రి, దండేపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూరు, బీమిని |
| నిర్మల్ | 8 | నిర్మల్, దిల్వార్‌పూర్ |
| భద్రాద్రి | 2 | చర్ల, దుమ్ముగూడెం |
| వరంగల్(గ్రామీణ) | 4 | ఖానాపూర్ |
| భూపాలపల్లి | 1 | వెంకటాపూర్ |
| మహబూబాబాద్ | 1 | గూడూరు |
| జగిత్యాల | 3 | సారంగపూర్, ధర్మపురి |
| సిద్దిపేట | 26 | దుబ్బాక |
| రంగారెడ్డి | 5 | యాచారం, తలకొండపల్లి, కొందుర్గు |
| మహబూబ్‌నగర్ | 108 | మహబూబ్‌నగర్, కోయిలకొండ, నవాబ్‌పేట, జడ్చర్ల, బాలానగర్, గండీడ్, నారాయణపేట, కోస్గి, ఉట్కూరు, మాగనూరు, నర్వ, హన్వాడ, మక్తల్, మద్దూరు |
| గద్వాల | 82 | మానవపాడ్, ఆలంపూర్, గద్వాల, ఇటిక్యాల,ఐజ, మల్దకల్ |
| వనపర్తి | 21 | వనపర్తి మండలం పూర్తిగా.. |
| నాగర్‌కర్నూల్ | 159 | నాగర్‌కర్నూలు, కొల్లాపూర్, వంగూరు, లింగాల, వెల్దండ, ఆమ్రాబాద్, బిజినేపల్లి, తెలకపల్లి, ఉప్పునూతల, తిమ్మాజీపేట, బల్మూర్, పెద్దకొత్తపల్లి |

**కనిపించని మండలాలు**
దుబ్బాక, హన్వాడ, మద్దూరు, మక్తల్, గద్వాల, ఇటిక్యాల, ఐజ, మల్దకల్, వనపర్తి, బిజినేపల్లి, పెద్దకొత్తపల్లి, తెలకపల్లి, తిమ్మాజీపేట, బల్మూర్, లింగాల, ఉప్పునూతల.

## క్లుప్తంగా...

### తెలంగాణకు పోషణ్ అభియాన్ అవార్డులు
**సాక్షి, న్యూఢిల్లీ:** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపం, రక్తహీనతను తగ్గించి మాతాశిశు మరణాలు తగ్గించేందుకు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ కార్యక్రమం అమలులో తెలంగాణకు పలు అవార్డులు దక్కాయి. జిల్లా స్థాయిలో లీడర్ షిప్, కన్వర్జెన్స్ అవార్డుల విభాగంలో సంగారెడ్డి జిల్లా, బ్లాక్ లెవల్ విభాగంలో ఇబ్రహీంపట్నంకు అవార్డులు దక్కాయి. శుక్రవారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతుల మీదుగా సంగారెడ్డి కలెక్టర్ హనుమంతరావు అవార్డు అందుకున్నారు. బ్లాక్ లెవల్ అవార్డులను ప్రాజెక్టు అధికారిణి శాంతిశ్రీ అందుకున్నారు. వ్యక్తిగత విభాగాల్లో అంకిరెడ్డిపల్లెకు చెందిన అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఏడబ్ల్యూహెచ్‌లు మరుబాయి, అంజనాబాయి, ఎం.శ్రీదేవి, జంగుబాయి, భాగ్యలక్ష్మి, కొల్కూరీ భాగ్య, కొలుకూరి సాయిలత, తుంగ ఇంద్ర, అనిత, ఉన్నం అంజమ్మలు కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

### నిమ్స్ డైరెక్టర్‌గా మనోహర్ కొనసాగింపు
**సాక్షి, హైదరాబాద్:** నిమ్స్ డైరెక్టర్ మనోహర్‌కు పొడిగింపునిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పదవీకాలం ఈ నెల 26వ తేదీతో ముగియనుండటంతో సర్కార్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అయితే తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మనోహర్ ఆ పదవిలో కొనసాగుతారని వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.

### స్మార్ట్ పోలీసింగ్‌లో రాష్ట్రానికి పురస్కారం
**సాక్షి, హైదరాబాద్:** స్మార్ట్ పోలీసింగ్‌లో రాష్ట్ర పోలీసు విభాగం ఫిక్కీ (ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) స్పెషల్ జ్యూరీ అవార్డు గెలుచుకుంది. డయల్ 100 ఫోన్‌కాల్స్ విభాగంలో అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించినందుకు ఫిక్కీ ఈ అవార్డు అందజేసింది. దేశంలో స్మార్ట్ పోలీసింగ్ ద్వారా ప్రజల రక్షణ, భద్రతా విషయాల్లో మెరుగైన సేవలు అందించిన వారి కోసం ఈ అవార్డు అందిస్తారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో శుక్రవారం అడిషనల్ డీజీ (టెక్నికల్ సర్వీసెస్) రవి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డయల్ 100, టెక్నాలజీ టీమ్స్, పెట్రోలింగ్ కార్స్, బ్లూకోల్ట్స్ అధికారులను డీజీపీ మహేందర్‌రెడ్డి అభినందించారు.

### 26న ఐసెట్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్
**సాక్షి, హైదరాబాద్:** టీఎస్ ఐసెట్–2019 అడ్మిషన్లకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 26న సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరు కావాలని ఐసెట్ కన్వీనర్ నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వెరిఫికేషన్‌కు స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 24, 25 తేదీల్లో ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకుని, ఫీజు చెల్లించాలని, 27వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు. ఈ నెల 28న సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. 28 నుంచి 31 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలన్నారు. 29 నుంచి 31 వరకు సీటు పొందిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని తెలిపారు.

### గవర్నర్, సీఎం కృష్ణాష్టమి శుభాకాంక్షలు
**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు వేర్వేరు ప్రకటనల్లో కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. సామరస్యం గల సమాజ నిర్మాణానికి బలమైన పునాదులు వేయాలని భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఇచ్చిన అజరామర సందేశాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని గవర్నర్ తన సందేశంలో తెలిపారు.

### టీఎస్ సెట్ ఫలితాలు విడుదల
**హైదరాబాద్:** అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జూనియర్ కాలేజీ లెక్చరర్ల పోస్టులు, పీహెచ్‌డీలో నేరుగా ప్రవేశాలకు గత నెల 5, 6 తేదీలలో జరిగిన తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ సెట్–2019) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. సెప్టెంబర్ మొదటి వారంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరగనుందని, ఫలితాలను **www.telanganaset.org, www.osmania.ac.in** అనే వెబ్‌సైట్లలో చూడవచ్చని అధికారులు తెలిపారు.





## Special Introductory Launch Price ₹9.69 Lacs* Onwards.

Presenting the all-new Kia Seltos. It's an incredible blend of aggressive looks and opulent interiors, category-first technology and class-leading features. With good looks and great attitude, the Kia Seltos is inspired by the badass in you.

**1.4 Turbo GDi with 7 DCT**



**First-in-segment**
Smartstream 1.4 Turbo GDi engine with 7 DCT for a power packed performance.

**Smart Head-up Display**



**First-in-segment**
Smart 20.32 cm (8.0") Head-up Display makes driving safer.

**HD Touchscreen Navigation**



**Best-in-segment**
26.03 cm (10.25") HD Touchscreen Navigation reduces distraction while driving.

**BOSE Premium Sound System**



**Best-in-segment**
BOSE Premium Sound System with 8-speakers will be a treat to your ears.

**Smart Pure Air Purifier**



**First-in-world**
Smart Pure Air Purifier with UVO Controls cleans the air inside the vehicle.

**UVO Connect**



**Best-in-segment**
Remote start and voice recognition with 37 smart connectivity features.

## Close to you, no matter where you are

Kia presents a nation-wide network of dealerships and service centres to ensure ready spare parts and service availability.

**160** City Coverage **265** Consumer Touchpoints **206** Sales Points **192** Service Points

KIA Service Promise to Care
Connected • Adaptive • Responsive • Engage

Nationwide Kia Care network with easy availability of Genuine Spare Parts | 3 Years Warranty for Unlimited Kms & up to 5th Year optional Extended Warranty* | 3 Years 24/7 Roadside Assistance | Kia Link service support app & IoT based workshops for digital experience | Scratch Care program for one time free repair* | My Convenience, the most unique customised maintenance program*

INNOCEAN-103/19

**For more information contact - 1800 108 5000**

Visit www.kia.com/in | Book Kia Seltos | @KiaMotorsIN @KiaMotorsIN Kia Motors India @KiaMotorsIN

*T&C Apply. *Ex-showroom all India (except Kerala). Visit your nearest Kia dealership for more details. The product shown is for representation purpose only, actual features, colours and specifications as shown may not be part of standard fitment and may vary. Segment is defined as Mid SUV whose length lies between 4260-4390mm and width between 1775-1825mm. Kia Motors India Pvt. Ltd. reserves the right to make any changes with respect to the trims, colors, specifications and other details of any model as mentioned or to discontinue any model without prior notice. Kia urges you to follow traffic rules, these are meant to keep you safe on roads.

KIA
The Power to Surprise

**FOR INFORMATION CONTACT: TELANGANA: HYDERABAD: CAR KIA,** JUBILEE HILLS, PH: 7997720333, **AUTOMOTIVE,** KONDAPUR, PH: 6309908117, **AUTOMOTIVE,** LB NAGAR, NAGOLE, PH: 6309908118, **VIHAAN AUTO,** SECUNDERABAD, PH: 9738312345, **VIHAAN AUTO,** KUKATPALLY, PH: 9394812345 **ANDHRA PRADHESH: ANANTAPUR: MG BROTHERS,** ANANTAPUR, PH: 8333099186 **GUNTUR: SIMHA,** INDIRA AUTONAGAR, PH: 7331122066 **TIRUPATI: HOSHI AUTO,** TIRUPATI, PH: 8688829739 **VIJAYAWADA: SIMHA,** RAMACHANDRA NAGAR, PH: 7331122055 **RAJAHMUNDRY: KANTIPUDI KIA,** LALACHERUVU, PH: 9015112345 **VISAKHAPATNAM: LAKSHMI KIA,** BIRLA JUNCTION, PH: 7997815777 **NELLORE: HOSHI AUTO,** NELLORE, PH: 8688829729

**OPENING SHORTLY AT KHAMMAM, NALGONDA, BHIMAVARAM, KURNOOL**



epaper.sakshi.com

# సీబీఐకి ఓకే.. ఈడీకి నో!



## 26 వరకూ చిదంబరాన్ని అరెస్టు చేయొద్దన్న సుప్రీం

- అప్పటిదాకా ఈడీ అరెస్టు నుంచి ఆయనకు తాత్కాలిక రక్షణ
- అరెస్టు చేయకపోతే చిదంబరం నిజం చెప్పరు: ఈడీ
- మా వాదన వినకుండానే హైకోర్టు తీర్పునిచ్చింది: చిదంబరం
- ఢిల్లీ హైకోర్టు తీర్పుపై కూడా విచారణ ఆగస్టు 26నే

**న్యూఢిల్లీ:** ఐఎన్‌ఎక్స్‌ మీడియా కేసులో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు చిదంబరాన్ని ఈ నెల 26వ తేదీ (వచ్చే సోమవారం) వరకూ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డైరెక్టరేట్‌ అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక రక్షణ కల్పించింది. అయితే ఇదే కేసులో చిదంబరం ఇప్పటికే సీబీఐ కస్టడీలో ఉన్నారు. విచారణను ఎదుర్కొంటున్నారు కూడా!!. సీబీఐ కస్టడీ కూడా ఆగస్టు 26నే ముగుస్తుండటంతో సుప్రీంకోర్టు ఆదేశాలు ఆయనపై ఎలాంటి ప్రభావం చూపే అవకాశం లేదు. నిజానికి చిదంబరానికి అరెస్టు నుంచి రక్షణ కల్పించవద్దంటూ ఈడీ వాదించినా, కోర్టు వారి వాదనను తిరస్కరించింది. ఈడీ, సీబీఐలు తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలన్న చిదంబరం అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు ఈ నెల 20న తిరస్కరించడంతో ఆయన సుప్రీంకోర్టులో అప్పీల్‌ చేయడం తెలిసిందే. అలాగే తనను ఆగస్టు 26 వరకు సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ కింది కోర్టు గురువారం ఇచ్చిన ఆదేశాలను కూడా సవాల్‌ చేస్తూ చిదంబరం సుప్రీంకోర్టులో తాజాగా మరో పిటిషన్‌ వేశారు. ఈ రెండు పిటిషన్లపై ఆగస్టు 26న విచారణ జరుపుతామనీ, అప్పటివరకు చిదంబరాన్ని ఈడీ అరెస్టు చేయకుండా తాత్కాలిక రక్షణ కల్పిస్తున్నామని జస్టిస్‌ ఆర్‌.భానుమతి, జస్టిస్‌ ఏఎస్‌.బోపన్నల ధర్మాసనం శుక్రవారం స్పష్టం చేసింది. మరోవైపు ఐఎన్‌ఎక్స్‌ మీడియా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీల అన్ని లావాదేవీలూ, చెల్లింపుల వివరాలు ఇవ్వాలంటూ బ్రిటన్, స్విట్జర్లాండ్, సింగపూర్, మారిషస్, బెర్ముడాలకు సీబీఐ లెటర్‌ రొగేటరీలను (ఎల్‌ఆర్‌) పంపింది.

### సోమవారమే ఆ పత్రాలు ఇవ్వండి: జడ్జీలు

ఈ కేసులో ఈడీ తరఫున సొలిసిటర్‌ జనరల్‌ తుషార్‌ మెహతా, చిదంబరం తరఫున కాంగ్రెస్‌ నేతలు, న్యాయవాదులు కపిల్‌ సిబల్, అభిషేక్‌ మను సింఘ్వీ వాదించారు. చిదంబరానికి అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ న్యాయమూర్తులు ఆదేశాలు ఇచ్చిన వెంటనే.. మెహతా మరికొన్ని పత్రాలను సీల్డు కవర్‌లో జడ్జీలకు ఇవ్వడానికి ప్రయత్నించారు. ఈ పత్రాలను చదివాక న్యాయమూర్తులు తమ అంతరాత్మ ప్రబోధానుసారం నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. మెహతా చర్యను సిబల్‌ వ్యతిరేకించారు. హైకోర్టులోనూ వాదనలు పూర్తయిన తర్వాత ఈడీ మరిన్ని పత్రాలను జడ్జీలకు అందజేసిందన్నారు. దీంతో మెహతా ఇచ్చిన పత్రాలను చదివేందుకు జడ్జీలు నిరాకరించారు. ఆ పత్రాలను సోమవారమే ఇవ్వాలని చెప్పారు.

### విదేశాల్లో 11 ఆస్తులు, 17 బ్యాంకు ఖాతాలు

చిదంబరం విదేశాల్లో 11 చోట్ల ఆస్తులను కూడబెట్టారనీ, 17 బ్యాంకుల్లో ఖాతాలున్నాయని మెహతా తెలిపారు. ఐఎన్‌ఎక్స్‌ మీడియా విదేశాల నుంచి నిధులు అందుకునేందుకు ఎఫ్‌ఐపీబీ ఆమోదం తీసుకునే విషయమై ఐఎన్‌ఎక్స్‌ గ్రూప్‌ ప్రమోటర్లు పీటర్‌ ముఖర్జీ, ఇంద్రాణీ ముఖర్జీలు చిదంబరాన్ని కలిసినప్పుడు కూడా, తన కుమారుడిని 'జాగ్రత్తగా చూసుకోవాలి' అని చిదంబరం వారితో అన్నట్లు మెహతా కోర్టుకు చెప్పారు. 'అరెస్టు నుంచి రక్షణ కల్పించి విచారిస్తే చిదంబరం నిజాలు చెప్పరు. మోసం వివరాలను పూర్తిగా తెలుసుకునేందుకు ఆయనను కస్టడీలో ఉంచుకునే విచారించాలి. డొల్ల కంపెనీలను సృష్టించిన అనేకమంది చిదంబరం మనవరాలి పేరిట వీలునామా రాశారు. వీటిపై ప్రశ్నించాల్సి ఉంది' అని ఆయన కోర్టుకు చెప్పారు. గతంలో చిదంబరాన్ని విచారించినప్పుడు సరైన సమాధానాలు ఇవ్వలేదని మెహతా అన్నారు.

### కోర్టు ఆ వ్యాఖ్యలు చేయాల్సింది కాదు

సిబల్‌ వాదిస్తూ ఈడీ సమర్పించిన ఓ నోట్‌లోని మొత్తం సమాచారాన్ని ఉన్నది ఉన్నట్టుగా హైకోర్టు రికార్డులోకి తీసుకుని చిదంబరానికి ముందస్తు బెయిలును నిరాకరించిదనీ, అందులోని సమాచారంపై తామకు వాదనలు వినిపించే అవకాశం కూడా ఇవ్వలేదని సుప్రీంకోర్టుకు చెప్పారు. సింఘ్వీ వాదిస్తూ 'ఆగస్టు 20న ఢిల్లీ హైకోర్టు ముందస్తు బెయిలును తిరస్కరిస్తూ, ఆర్థిక నేరగాళ్లు ముందస్తు బెయిలు పొందకుండా చట్టాలను పార్లమెంటు సవరించాల్సిన సమయం వచ్చిందని జడ్జి అన్నారు. ఆయన అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సింది కాదు. ఐఎన్‌ఎక్స్‌తో సంబంధం లేని ఎయిర్‌సెల్‌– మ్యాక్సిస్‌ కేసును ఆ రోజు జడ్జి ప్రస్తావించారు. అసలు సంబంధం లేని ఎయిర్‌సెల్‌– మ్యాక్సిస్‌ కేసు గురించి ఆయన ఎందుకు మాట్లాడారు? అంటే ఐఎన్‌ఎక్స్‌ కేసులో బెయిలు ఇవ్వకూడదని ఆ జడ్జి ముందుగానే అనుకున్నారు' అని సుప్రీంకోర్టుకు తెలిపారు. ధర్మాసనం తదుపరి విచారణను ఆగస్టు 26కు వాయిదా వేసింది.

### ఎయిర్‌సెల్‌- మ్యాక్సిస్‌ కేసులో చిదంబరానికి ఊరట

ఎయిర్‌సెల్‌– మ్యాక్సిస్‌ కేసుల్లో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు చిదంబరం, ఆయన కొడుకు కార్తీలను అరెస్టు చేయకుండా ఉన్న తాత్కాలిక రక్షణను ఢిల్లీ కోర్టు సెప్టెంబరు 3 వరకు పొడిగించింది. ముందస్తు బెయిలు కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను కూడా సెప్టెంబర్‌ 3 వరకు రిజర్వ్‌లో ఉంచింది. అయితే ఎయిర్‌సెల్‌– మ్యాక్సిస్‌ కేసుల్లో సీబీఐ, ఈడీల అభ్యర్థన మేరకు విచారణను వాయిదా వేసేందుకు మాత్రం కోర్టు నిరాకరించింది. చిదంబరం, కార్తీలకు సంబంధించిన ఐఎన్‌ఎక్స్‌ మీడియా కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున, విచారణను వాయిదా వేయాలని సీబీఐ, ఈడీ కోరాయి. దీనికి ప్రత్యేక న్యాయమూర్తి ఓపీ సైనీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, 'పరిస్థితులు నాకు చాలా ఇబ్బందికరంగా మారాయి. ప్రతిరోజూ మీరు ఎందుకు వాయిదాలు అడుగుతున్నారు? దాదాపు సంవత్సరం నుంచి ఇలాగే చేస్తున్నారు' అని మందలించారు. చిదంబరానికి ముందుస్తు బెయిలు అంశంలో ఆయనకు వ్యతిరేకంగా వాదనలేమైనా ఉంటే, వాటిని వినిపించేందుకు కోర్టు సెప్టెంబరు 3 వరకు సీబీఐ, ఈడీలకు గడువు ఇచ్చింది. రిజర్వ్‌లో ఉంచిన ఆదేశాలను సెప్టెంబరు 3న వెలువరిస్తామంది.



ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశి జిల్లాలో వరద బాధితులకు సామగ్రి తీసుకెళ్తూ కరెంటు తీగలను తప్పించబోయి బండరాళ్లపై క్రాష్‌ ల్యాండింగ్‌ అయిన హెలికాప్టర్‌. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు.

# 'ట్రిపుల్‌ తలాక్‌' చట్టాన్ని పరిశీలిస్తాం!

**చట్టం చెల్లుబాటుపై విచారణకు సుప్రీం ఓకే**

**న్యూఢిల్లీ:** ముస్లింలలో తక్షణ ట్రిపుల్‌ తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా పరిగణించి, మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా కేంద్రం తెచ్చిన చట్టం చెల్లుబాటును పరిశీలించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది. దీనికి సంబంధించి దాఖలైన పిటిషన్ల మేరకు కేంద్రానికి నోటీసులు ఇచ్చింది. ట్రిపుల్‌ తలాక్‌కు సంబంధించి 'ముస్లిం మహిళల (వివాహ హక్కుల పరిరక్షణ) చట్టం–2019'ని ఇటీవలి పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించటం తెలిసిందే. ఈ చట్టం రాజ్యాంగబద్ధతను పరిశీలించాలంటూ వచ్చిన నాలుగు పిటిషన్లపై జస్టిస్‌ ఎన్వీ రమణ, జస్టిస్‌ అజయ్‌ రస్తోగీల ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది సల్మాన్‌ ఖుర్షీద్‌ వాదిస్తూ, ట్రిపుల్‌ తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా మార్చడం, మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించడం పట్ల తాము ఆందోళనతో ఉన్నామన్నారు. ట్రిపుల్‌ తలాక్‌ చెల్లదని సుప్రీంకోర్టు గతంలోనే తీర్పు చెప్పినందున ఇప్పుడు శిక్షార్హమైన నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని ఆయన వాదించారు. బాధిత మహిళ వాదన విన్నాకనే బెయిలు మంజూరు చేయాలన్న షరతు కూడా సరికాదని ఖుర్షీద్‌ తెలిపారు. 'ట్రిపుల్‌ తలాక్‌ చెల్లదని కోర్టు గతంలోనే చెప్పినందున ఇప్పుడు ఆ పద్ధతే లేదు. మరి వారు దేనిని నేరంగా పరిగణిస్తారు' అని ఆయన ప్రశ్నించారు. దీనికి కోర్టు స్పందిస్తూ మరి ఎవరైనా ఇప్పటికీ ట్రిపుల్‌ తలాక్‌ పద్ధతిలో విడాకులిస్తే ఏం చేయాలనీ, దీనికి పరిష్కారం ఏంటని ప్రశ్నించింది. ఖుర్షీద్‌ సమాధానమిస్తూ ట్రిపుల్‌ తలాక్‌ను కోర్టు ఎప్పుడో రద్దు చేసిందని మళ్లీ చెబుతూ, చట్టంలోని వివిధ ఇతర అంశాలను పరిశీలించాలని కోరారు.

# తమిళనాడులో 'లష్కరే' జాడ

- కోయంబత్తూరులో ఆరుగురు తిష్ట?
- హై అలర్ట్‌..నిఘా వలయంలో రాష్ట్రం



శుక్రవారం కోయంబత్తూరులో మోహరించిన భద్రతాబలగాలు

**సాక్షి, చెన్నై:** తమిళనాడులోకి సముద్రమార్గం గుండా లష్కరే తోయిబా ఉగ్రవాదులు చొరబడినట్లు సమాచారం రావటంతో పోలీసులు శుక్రవారం గట్టి భద్రత చర్యలు చేపట్టారు. ఒక పాకిస్తానీతో పాటు శ్రీలంకకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు కోయంబత్తూరులో తిష్ట వేసినట్టు తెలియడంతో వారి కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు. తీవ్రవాదుల హిట్‌లిస్ట్‌లో చెన్నై, మధురై, కోయంబత్తూరు ఉన్నట్టుగా కేంద్ర నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశాయి. ఇటీవల ఈస్టర్‌ పర్వదినాన శ్రీలంకలో సాగిన వరుస బాంబు పేలుళ్ల అనంతరం ఎన్‌ఐఏ తమిళనాడుపై దృష్టి పెట్టింది. ఐసిస్‌ మద్దతుదారులకు విదేశాల్లో శిక్షణనిచ్చి ఇక్కడ చొప్పించేందుకు ప్రయత్నించిన ఉగ్రవాద సంస్థ సానుభూతిపరుల్ని ఎన్‌ఐఏ వర్గాలు అరెస్టు చేసి విచారణ కూడా జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడులో పోలీసులు రెడ్‌ అలర్ట్‌ ప్రకటించారు. డీజీపీ త్రిపాఠి, అదనపు డీజీపీ జయంతి మురళి పర్యవేక్షణలో ఐజీలు, డీఐజీలు, ఎస్పీల స్థాయి నుంచి కింది స్థాయి పోలీసు వరకు రంగంలోకి దిగారు.

### నుదుట తిలకం పెట్టుకుని...

కోయంబత్తూరులో చొరబడ్డ ఆరుగురు ఉగ్రవాదులు నుదుట తిలకం పెట్టుకుని ఉన్నారని, బాంబు పేలుళ్లే లక్ష్యంగా హిందూ సంఘాలు, బీజేపీ నేతల్ని సైతం గురిపెట్టారని ఇంటెలిజెన్స్‌ వర్గాలు చెబుతున్నాయి. దీంతో సాయుధ బలగాలనూ రంగంలోకి దింపారు. చెన్నైలో ఐదువేల మంది పోలీసులను మోహరించారు. ఎక్కడికక్కడ వాహనాల తనిఖీలు సాగుతున్నాయి. శ్రీలంకకు అతి సమీపంలో ఉన్న రామేశ్వరం, పాంబన్, వేదారణ్యం, ముత్తుపేట, నాగపట్నం తీర ప్రాంతాల్ని నిఘా వలయంలోకి తీసుకొచ్చారు.

## అమల్లోకి వేతన చట్టం

**న్యూఢిల్లీ:** జాతీయ స్థాయిలో 50 కోట్ల మందికి కనీస వేతనం అందేలా కేంద్రం తీసుకొచ్చిన 'వేతనాల చట్టం– 2019' అమల్లోకి వచ్చింది. గత పార్లమెంటు సమావేశాల్లో జూలై 30న లోక్‌ సభ, ఆగస్టు 2న రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించాయి. ఆగస్టు 8న రాష్ట్రపతి రామ్‌నాథ్‌ కోవింద్‌ కూడా ఈ బిల్లును ఆమోదించటంతో చట్టంగా మారింది. ఈ మేరకు కేంద్రం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. కనీస వేతనాలు, బోనస్‌లు, సమాన వేతనాలు వంటి నిబంధనలు కలిగిన నాలుగు చట్టాల స్థానంలో దీన్ని తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం వర్తక సంఘాలు, ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వేతనాలు నిర్ణయమవుతాయి.



గోకులాష్టమి సందర్భంగా అమృత్‌సర్‌లోని ఓ పాఠశాలలో జరిగిన వేడుకలో బాలకృష్ణుని వేషధారణలో అలరిస్తున్న చిన్నారి



# గౌడ X సిద్ధూ రగడ



- కాంగ్రెస్‌ను తట్టుకోలేక కుమారస్వామి ఏడ్చేవారు: దేవెగౌడ
- సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవటానికి దేవెగౌడే కారణం: సిద్దరామయ్య

**సాక్షి, బెంగళూరు:** మొన్నటి వరకు సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, జేడీఎస్‌ పార్టీల నేతలిపుడు నిందారోపణలకు దిగుతున్నారు. కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయి నెల రోజులు గడవటంతో ఇరు పార్టీల మధ్య రాజకీయ రచ్చ రాజుకుంటోంది. ప్రభుత్వం కూలిపోయింది మీ వల్లే అని జేడీఎస్‌ నేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ అంటే.. కాదు మీరు, మీ కుమారుల వల్లే కూలిపోయిందని మాజీ సీఎం సిద్దరామయ్య విమర్శలకు దిగారు.

**కాంగ్రెస్‌ వల్లే కుమారస్వామికి అష్టకష్టాలు..**

సంకీర్ణ ప్రభుత్వంలో తన కుమారుడు కుమారస్వామిని కాంగ్రెస్‌ నాయకులు అష్టకష్టాలు పెట్టి బాధపెట్టారని దేవెగౌడ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జేడీఎస్‌ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ''కాంగ్రెస్‌ పెట్టిన హింసలకు కుమారస్వామి నా దగ్గరకొచ్చి కన్నీళ్లు పెట్టుకునేవారు. అది చూసి నాకు భోజనం చేయడానికి కూడా మనసొప్పేది కాదు. కాంగ్రెస్‌ నేతలు పెట్టే బాధల్ని తట్టుకోలేక సీఎం పదవికి రాజీనామా చేస్తానని కుమార స్వామి చాలాసార్లు ప్రస్తావించారు'' అంటూ వెల్లడించారు.

**పతనానికి దేవెగౌడ కారణం: సిద్దరామయ్య**

జేడీఎస్‌– కాంగ్రెస్‌ సంకీర్ణ ప్రభుత్వం పతనం కావడానికి తాను కారణం కాదని సీఎల్పీ నాయకుడు సిద్దరామయ్య వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని దేవెగౌడ, ఆయన కుమారులే కారణమని, రాజకీయ దురుద్దేశంతో దేవెగౌడ తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో రామకృష్ణ హెగ్డే, ఎస్‌ఆర్‌ బొమ్మై, ధరంసింగ్‌ ప్రభుత్వాలను దేవెగౌడ కూల్చిన విషయం తనకు తెలుసన్నారు. జేడీఎస్‌తో మైత్రి వద్దన్న మాట వాస్తవమేనని, అది తన వ్యక్తిగత అభిప్రాయమని, కానీ ఆ తర్వాత కాంగ్రెస్‌ అధిష్టానం ఆదేశాల మేరకు పూర్తిగా సహకరించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## 21 ఏళ్ల జైలు జీవితం.. తర్వాత నిర్దోషిగా తీర్పు

**కటక్‌:** సాక్ష్యాధారాలను క్షుణ్నంగా పరిశీలించడంలో జిల్లా కోర్టు పొరపాటు చేయడంతో ఓ వ్యక్తి 21 ఏళ్ల 9 నెలల జైలు శిక్ష అనుభవించి... ఆ తరవాత నిర్దోషిగా విడుదలైన ఘటన ఒడిశాలో జరిగింది. గంజాామ్‌ జిల్లాలోని కంటపాడ గ్రామానికి చెందిన ప్రధాన్‌ 1997 నవంబర్‌లో హత్య కేసులో అరెస్టయ్యారు. మహిళను హత్య చేయడంతో పాటు ఆమె ఆభరణాలను కూడా దొంగిలించాడని జిల్లా కోర్టు అతన్ని దోషిగా తేలుస్తూ 1999 ఆగస్టులో జీవిత ఖైదు విధించింది. అనంతరం అతడు హైకోర్టులో తీర్పును సవాల్‌ చేశారు. ఈ వ్యాజ్యం జూలైలో జస్టిస్‌ ఎస్కే మిశ్రా, ఏకే మిశ్రాల ధర్మాసనం ఎదుటకు వచ్చింది. సాక్ష్యాధారాలను సరైన కోణంలో పరిశీలించని కింది కోర్టు పొరపాటు చేసిందని పేర్కొంటూ... తీర్పును సవరించి హైకోర్టు సోమవారం ఆయన్ను విడుదల చేసింది. హత్య వెనుక కారణాలను నిరూపించడంలో ప్రాసెక్యూషన్‌ విఫలమైందని తీర్పు సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది.

## ఆరోసారి రాజ్యసభకు..



ప్రమాణం సందర్భంగా వెంకయ్యతో మన్మోహన్‌

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని మన్మోహన్‌ సింగ్‌ మరోసారి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ చైర్మన్‌ వెంకయ్య నాయుడు శుక్రవారం ఆయనచేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాజస్తాన్‌ నుంచి మన్మోహన్‌సింగ్‌ తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. పెద్దల సభకు ఆయన ఎన్నికవడం ఇది ఆరవసారి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్‌ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్‌ గాంధీ, థావర్‌ చంద్‌ గెహ్లోత్, గులాంనబీ ఆజాద్, ఆనంద్‌ శర్మ, అహ్మద్‌ పటేల్, రాజస్తాన్‌ సీఎం అశోక్‌ గెహ్లోత్, సచిన్‌ పైలట్‌తో పాటు కొంతమంది బీజేపీ నాయకులు కూడా హాజరయ్యారు. మన్మోహన్‌ ఇంతకుముందు 28 సంవత్సరాల పాటు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు.

# బ్లాక్‌లిస్టులో పాక్‌..!



**న్యూఢిల్లీ:** ఉగ్రవాదులకు నిధులు అందకుండా చూడటంలో పాకిస్తాన్‌ విఫలమైందంటూ ఆ దేశాన్ని ఆర్థిక చర్యల టాస్క్‌ఫోర్స్‌ (ఎఫ్‌ఏటీఎఫ్‌) ఆసియా పసిఫిక్‌ గ్రూప్‌ బ్లాక్‌లిస్టులో పెట్టింది. ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో రెండు రోజులపాటు జరిగిన సమావేశాల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. అక్టోబర్‌లో మళ్లీ ఈ చర్చలు జరగనున్నాయి. ఆ లోపు పాక్‌ తన వైఖరి మార్చుకొని ఉగ్ర నిధులను ఆపకపోతే బ్లాక్‌ లిస్ట్‌లోనే ఉండిపోయే అవకాశం ఉంది. భారత్‌ కూడా సభ్యత్వం కలిగి ఉన్న ఈ ఎఫ్‌ఏటీఎఫ్‌ సదస్సుకు హోంశాఖ, విదేశాంగ శాఖ ప్రతినిధులు హాజరయ్యారు. పాక్‌ తరఫున పాకిస్తాన్‌ స్టేట్‌ బ్యాంక్‌ గవర్నర్‌ హాజరయ్యారు. ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్‌ వంటి వాటికి నిధులు అందకుండా చేయడంలో పాక్‌ విఫలమైందన్నది ఎఫ్‌ఏటీఎఫ్‌ ప్రధాన అభియోగం. ఈ బృందంలో 41 మంది సభ్యులు ఉండగా వారికి పాక్‌ సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయింది. ఉగ్ర నిధులకు వ్యతిరేకంగా రూపొందించిన 11 అంశాల్లో పదింటిని కూడా చేరలేకపోయింది. ఇప్పటికే గ్రే లిస్టులో ఉన్న పాక్‌ అక్టోబర్‌ కల్లా బృంద సభ్యులను మెప్పించగలిగేలా ఉగ్రనిధులను కట్టడి చేయాల్సి ఉంటుందని మరో అధికారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల కోసం ప్రయత్నిస్తున్న పాక్‌కు ఇది ఎదురు దెబ్బే.

**ఐరాసలో 'కశ్మీర్‌' మాటెత్తనున్న ఇమ్రాన్‌**

**ఇస్లామాబాద్‌:** కశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చూపించాలన్న ప్రయత్నాలు ఎప్పటికప్పుడు బెడిసికొడుతున్నా.. పాకిస్తాన్‌ వైఖరిలో మార్పు రావటం లేదు. త్వరలో జరగనున్న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో కశ్మీర్‌ అంశాన్ని పాకిస్తాన్‌ ప్రధాన మంత్రి ఇమ్రాన్‌ఖాన్‌ ప్రధానంగా ప్రస్తావించనున్నట్లు తెలిసింది. వచ్చే నెల 27వ తేదీన ప్రధాని ఇమ్రాన్‌ ఐరాసలో ప్రసంగించేలా షెడ్యూల్‌ ఖరారయిందని 'ది ఎక్స్‌ప్రెస్‌ ట్రిబ్యూన్‌' పత్రిక వెల్లడించింది. కశ్మీర్‌పై భారత్‌ ఇటీవలి కాలంలో తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇమ్రాన్‌ ప్రసంగించే అవకాశముందని పేర్కొంది. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు న్యూయార్క్‌ చేరుకోనున్న భారత ప్రధాని మోదీ వద్ద... భారత్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని ముస్లిం సంఘాలు, మానవ హక్కుల సంఘాలకు ఇమ్రాన్‌ సూచించినట్లు కూడా విశ్వసనీయ సమాచారం ఉందని ఆ పత్రిక పేర్కొంది. జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని రద్దు చేయడంపై భారత్‌తో సంబంధాలను పాక్‌ తెగదెంపులు చేసుకున్న విషయం తెలిసిందే.

## 70 ఏళ్లుగా బీజేపీపై మైనార్టీల్లో వ్యతిరేకత

**కేవలం 70 రోజుల్లో పోదు: నఖ్వీ**

**న్యూఢిల్లీ:** బీజేపీ పట్ల మైనార్టీల మనసుల్లో వ్యతిరేకత 70 ఏళ్లుగా నాటుకుపోయిందని, దాన్ని 70 రోజులు లేదా ఏడేళ్లలో తుడిచివేయలేమని మైనార్టీ వ్యవహారాల మంత్రి ముఖ్తార్‌ అబ్బాస్‌ నఖ్వీ పేర్కొన్నారు. బీజేపీ 1980లో ప్రారంభమైనప్పటికీ దాని అనుబంధ సంస్థ జన సంఘ్‌ 1950 నుంచే కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. ఓట్ల కోసం మైనార్టీలను దోపిడీ చేయకపోవడం, వివక్ష లేకుండా అభివృద్ధి చేయడం వల్లే ప్రధాని మోదీ నాయకత్వంలో పూర్తి రక్షణలో ఉన్నట్లు మైనార్టీలు భావిస్తున్నారని శుక్రవారం పీటీఐ ఇంటర్వ్యూలో నఖ్వీ వ్యాఖ్యానించారు. ట్రిపుల్‌ తలాక్‌ రద్దు వల్ల మోదీకి మైనార్టీల్లో ప్రజాదరణ పెరిగిందా? అన్న ప్రశ్నకు బదులిస్తూ ట్రిపుల్‌ తలాక్, ఆర్టికల్‌ 370 రద్దు, నోట్ల రద్దు, జీఎస్టీ వంటివి కేంద్రం తెచ్చిన సంస్కరణ చర్యలని, అవి ప్రజాదరణ కోసం ఉద్దేశించినవి కావని పేర్కొన్నారు.

## కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా భల్లా



**న్యూఢిల్లీ:** హోంశాఖ కార్యదర్శిగా సీనియర్‌ ఐఏఎస్‌ అధికారి అజయ్‌కుమార్‌ భల్లా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈ పదవిలో ఉన్న రాజీవ్‌ గౌబా స్థానంలో 1984 అస్సాం–మేఘాలయ కేడర్‌కు చెందిన అజయ్‌ భల్లా కొత్తగా నియమితులయ్యారు. గతంలో భల్లా కేంద్ర విద్యుత్‌ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన నియామకానికి ప్రధాని మోదీ అధ్యక్షతలోని కేబినెట్‌ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. రెండేళ్లపాటు భల్లా ఈ పదవిలో కొనసాగనున్నారు.

## లంకలో ముగిసిన ఎమర్జెన్సీ

**కొలంబో:** శ్రీలంకలో నాలుగు నెలల ఎమర్జెన్సీ కాలం ముగిసింది. ఎమర్జెన్సీ పొడిగింపుపై అధ్యక్షుడు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వబోరని తాజాగా ఆ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్‌ 12వ తేదీ ఈస్టర్‌ పర్వదినం నాడు ఆత్మాహుతి దాడుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఏప్రిల్‌ 23వ తేదీ నుంచి ఎమర్జెన్సీ విధించిన విషయం తెలిసిందే.

# అవినీతి, ఉగ్రవాదానికి అడ్డుకట్ట

- బంధుప్రీతి, ప్రజాధనం లూటీల్ని నియంత్రించాం
- 70 ఏళ్ల 'తాత్కాలిక' సమస్యను పరిష్కరించాం
- ఇది నా గొప్ప కాదు... జనమిచ్చిన తీర్పు వల్లే
- నవ భారతం కోసమే మాకు అధికారమిచ్చారు
- పారిస్‌లో 'భారత సంతతి'తో భేటీలో మోదీ వ్యాఖ్యలు

**పారిస్‌:** ముందెన్నడూ లేని రీతిలో దేశంలో అవినీతికి, బంధుప్రీతికి, ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేశామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ప్రజాధనాన్ని లూటీ చేయటానికి కూడా కళ్లేలు వేశామన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు తమకు అఖండ మెజారిటీ ఇస్తూ... 'నవభారత నిర్మాణం' అనే గురుతర బాధ్యతను తమ భుజాలపై పెట్టారన్నారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో భారత సంతతికి చెందినవారిని ఉద్దేశించి శుక్రవారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన.. వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం ట్రిపుల్‌ తలాక్‌ను రద్దు చేయటంతో పాటు దాన్ని శిక్షార్హమైన నేరంగా చేస్తూ కీలకమైన చట్టం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. జమ్మూ కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని రద్దు చేయడాన్ని పరోక్షంగా ఆయన ప్రస్తావిస్తూ.. 'తాత్కాలిక వ్యవహారాలకు ఇక భారత్‌లో చోటులేదు. ఎందుకంటే మనది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ, రాముడు, కృష్ణుడు అవతరించిన గడ్డ. దాదాపు 125 కోట్ల మంది జనాభా ఉన్న ఈ దేశంలో అతి పెద్ద సమస్యగా మారిన కేవలం ఒకే ఒక్క తాత్కాలిక వ్యవహారాన్ని డీల్‌ చేయటానికి 70 ఏళ్లు పట్టిన విషయం మీరే చూశారు. ఈ పరిస్థితిపై నవ్వాలో ఏడ్వాలో నాకు తెలియడం లేదు. అయితే, శాశ్వత ప్రాతిపదికన చేపట్టే పనుల ద్వారానే లక్ష్య సాధన సాధ్యమవుతుంది' అని స్పష్టంచేశారు. 'ఓట్ల రూపంలో ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారానే దేశ పురోగమనం సాధ్యమవుతోంది తప్ప మోదీ కారణంగా కాదు' అని ఆయన పేర్కొనగానే సభికులంతా హర్షధ్వానాలు వ్యక్తం చేస్తూ 'మోదీ ఉంటేనే సాధ్యం' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ''నవభారత్‌ నిర్మాణంలో భాగంగానే అవినీతి, బంధుప్రీతి, వారసత్వ రాజకీయాలు, ప్రజాధనం దోపిడీ, ఉగ్రవాదం వంటి వాటిపై గతంలో ఎన్నడూ లేని విధంగా పోరాటం సాగించి అడ్డుకట్ట వేశాం. అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు దూసుకెళ్తున్నాం. కాప్‌– 21 సమ్మిట్‌లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం వాతావరణ మార్పుల లక్ష్యాలను 2030 సంవత్సరం వరకు కాకుండా వచ్చే ఏడాదిన్నరలోనే సాధిస్తాం'' అని ప్రధాని తెలిపారు. ఇన్‌ఫ్రా అనే పదాన్ని ప్రస్తావిస్తూ... ''దీన్లో ఇన్‌ అంటే ఇండియా. ఫ్రా అంటే ఫ్రాన్స్‌. ఇన్‌ఫ్రా మాదిరిగా ఇరువురి సంబంధాలూ దృఢంగా ఉండాలి'' అన్నారాయన.



పారిస్‌లోని యునెస్కో హాల్‌లో భారత సంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

## ఫుట్‌బాల్‌ భాషలో మోదీ ప్రసంగం

భారత్‌తో ఫ్రాన్స్‌కు ఉన్న స్నేహ సంబంధాన్ని ఫుట్‌బాల్‌ ఆటతో పోలుస్తూ ప్రధాని మోదీ ఆసక్తికర ప్రసంగం చేశారు. వివిధ పరిస్థితుల్లో భారత్, ఫ్రాన్స్‌లు కలసి నిర్మాణాత్మక పద్ధతిలో పని చేశాయన్నారు. 'ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే దేశానికి నేనొచ్చాను. మీకందరికీ గోల్‌ ఎంత ముఖ్యమైనదో తెలుసు. గత అయిదేళ్లలో మేం కూడా అసాధ్యం అనిపించేలా ఉన్న గోల్స్‌ను అధికారుల ఆత్మవిశ్వాసం సాధించగలిగింది' అని ప్రధాని పేర్కొన్నారు. అంతకు ముందు ప్రధాని ఫ్రాన్సులో 1950, 1960ల్లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాద మృతుల స్మారక చిహ్నాన్ని ప్రారంభించారు. ఫ్రాన్స్‌ పర్యటన అనంతరం మోదీ యూఏఈ రాజధాని అబుదాబీకి బయలుదేరారు. అక్కడి నుంచి బహ్రెయిన్‌కు వెళ్లనున్నారు.

సాక్షి
శనివారం, ఆగస్టు, 24

# నికార్సయిన చర్య

విపక్షంలో ఉన్నప్పుడు ఒకవిధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరొకలా మాట్లాడటమే రివాజుగా మారిన వర్తమాన కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరి ప్రశంసలూ అందుకొనే రీతిలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో లోకాయుక్త నియామకం వీలయ్యేవిధంగా తీసుకొచ్చిన లోకాయుక్త సవరణ చట్టం–2019 అమలుకు గురువారం గెజెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఇందుకు తాజా ఉదాహరణ. అధికారంలోకొచ్చిన నెలరోజుల వ్యవధిలోనే లోకాయుక్త సవరణ బిల్లు ఆమోదానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇప్పుడు ఆ చట్టం అమలును నోటిఫై చేసింది. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారికి చిత్తశుద్ధి, సంకల్ప దీక్ష ఉంటే పను లు ఎంత చకచకా జరిగిపోతాయో చెప్పడానికి లోకాయుక్త సవరణ చట్టం మరో ఉదాహరణ. తాను అధికారంలోకొస్తే పారదర్శక పాలనను అందిస్తానని, ప్రజలకు జవాబుదారీగా ఉంటానని ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. పారదర్శకమైన, నీతిమంతమైన పాలన అందిస్తానని ప్రమాణస్వీకారం రోజునే చెప్పారు. అధికారం ఒళ్లో వాలిన మరుక్షణమే వాగ్దా నాలన్నిటినీ గాలికొదిలే దుష్ట సంస్కృతే అన్నిచోట్లా రాజ్యమేలుతున్న కాలంలో ఆయన తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అదే వేదికపై చూపుతూ దీన్ని తాను ఖురాన్‌లా, బైబిల్‌లా, భగవద్గీతలా భావిస్తానని...అందులోని ప్రతి ఒక్క వాగ్దానాన్నీ నెరవేర్చడానికి త్రికరణ శుద్ధిగా కృషి చేస్తానని ప్రకటించారు. అంతక్రితం అయిదేళ్లూ రాష్ట్రాన్ని మహమ్మారిలా చుట్టుముట్టిన అవినీతిని అంతం చేయడానికి తీసుకోబోయే చర్యలేమిటో కూడా ఆరోజే వెల్లడించారు. టెండర్ల విధానంలో పార దర్శకత ప్రవేశపెడతామని, అవినీతికి కాస్తయినా చోటీయనివిధంగా రివర్స్ టెండరింగ్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఇప్పుడు అమల్లోకి తీసుకొచ్చిన లోకాయుక్త సవరణ చట్టం ఆ వరసలో తదుపరి చర్యగా భావించాలి.

మన దేశంలో రాజకీయ అవినీతి ఎంతగా ఊడలు వేసిందో కనబడుతూనే ఉంది. ఎన్నడో 1966లో తొలిసారి మొరార్జీ దేశాయ్ నాయకత్వంలోని పాలనా సంస్కరణల సంఘం(ఏఆర్‌సీ) తాత్కాలిక నివేదికలో లోక్‌పాల్, లోకాయుక్తల ప్రస్తావన చేసింది. ఈ రెండు వ్యవస్థలూ అందు బాటులోకొస్తే ప్రజా సమస్యలు చాలావరకూ తీరుతాయని భావించింది. కానీ ఆ తర్వాత మరో అయిదారేళ్లకుగానీ తొలి లోకాయుక్త వ్యవస్థ ఆవిర్భవించలేదు. ఆ పని మహారాష్ట్ర చేసింది. చిత్ర మేమంటే...అనంతరకాలంలో మొరార్జీ దేశాయ్ ప్రధానిగా పనిచేసినా జాతీయ స్థాయిలో ఆయన లోక్‌పాల్ వ్యవస్థ తీసుకురాలేకపోయారు. మొన్న మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకిచంద్ర ఘోష్‌ను తొలి లోక్‌పాల్‌గా నియమించారు. అవినీతి అంతం విషయంలో మన రాజకీయ నాయకత్వం ఎలా నత్త నడక నడుస్తుందో చెప్పడానికి ఇదో ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్‌లో నిక్షేపంలా ఉండే లోకాయుక్త వ్యవస్థకు చంద్రబాబు తన హయాంలో తూట్లు పొడిచారు. ప్రస్తుత హైకోర్టు న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి లోకాయుక్త పదవికి అర్హులన్న ఆ చట్టంలోని నిబంధన అడ్డు పెట్టుకుని ఆ రెండు కేటగిరీల్లోనివారూ లభ్యం కావడంలేదని సాకు చెప్పి లోకాయుక్త నియామకం జోలికే బాబు పోలేదు. ఏ చట్టమైనా, నిబంధనైనా పనులు సజావుగా, సక్రమంగా సాగడానికే తప్ప వాటికి నిలువుగా, అడ్డంగా అడ్డుపడటానికి కాదు. అమలులో సమస్యలుంటే వాటిని అధిగమించడానికి ఏం చేయాలో ఆలోచించాలి. తనకు తోచకపోతే నిపుణుల సలహా తీసుకోవాలి. కానీ బాబు ఈ రెండూ చేయలేదు. ఇదే అదునని ఎడాపెడా నొల్లుకున్నారు. కుమారుడు లోకేష్‌ను కూడా తోడు తెచ్చుకున్నారు. వెరసి ఆంధ్రప్రదేశ్ అప్పట్లో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అదే సమయంలో ఆయన సూక్తిముత్యాలు వల్లించడానికి ఎక్కడా వెరవలేదు. నిప్పులాంటివాడినని చెప్పుకోవడం ఆపలేదు.

జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన లోకాయుక్త సవరణ చట్టం అవినీతిపై బ్రహ్మాస్త్రమే. ఎక్కడ అక్రమాలు జరిగాయని భావించినా, ప్రజాధనం దుర్వినియోగమైందనుకున్నా లోకాయుక్త తనంత తానే దర్యాప్తు చేస్తుంది. ఎవరి ఫిర్యాదులనైనా విచారణకు స్వీకరిస్తుంది. అవినీతి, అక్రమాలపై వివిధ మాధ్యమాల్లో వచ్చే ఆరోపణలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఆఖరికి ఊరూ పేరూ లేకుండా రాసే ఉత్తరాలకు సైతం విలువనిచ్చి విచారణ జరిపిస్తుంది. సారాంశంలో ఇది పాలనా వ్యవస్థలోని ఏ ఒక్కరూ అవినీతికి పాల్పడకుండా కట్టడి చేస్తుంది. అలాగే బాధ్యతారహితంగా నోటికొచ్చినట్టు మాట్లాడే రాజకీయ నాయకులకు, గాలి వార్తలు పోగేసే మాధ్యమాలకు కూడా క్రమశిక్షణ నేర్పుతుంది. ఇష్టానుసారం ఏదంటే అది ఆరోపణ చేయడంకాక, చేసినవాటికి సాక్ష్యాధారాలు సమర్పించాల్సి వస్తుంది. లోకాయుక్త సవరణ చట్టం అమలైతే ఏమవుతుందో అందరికన్నా బాబుకు బాగా తెలుసు. అందుకే కాబోలు సంబంధిత బిల్లుపై శాసనసభలో చర్చ జరుగుతున్నప్పుడు అసంబద్ధమైన అంశాలను లేవనెత్తడానికి ఆయన విఫలయత్నం చేశారు. చివరకు తన పాచిక పారడంలేదని గ్రహించాక, సభలో ఉంటే ఎక్కడ మాట్లాడక తప్పని స్థితి ఏర్పడుతుందోనని జడిసి వాకౌట్ అస్త్రాన్ని ప్రయోగించి నిష్క్రమించారు. అంతక్రితం శాశ్వత బీసీ కమిషన్ ఏర్పాటుతోసహా అట్టడుగు వర్గాలకు, మహిళలకు లబ్ధి చేకూర్చే వివిధ చరిత్రాత్మక బిల్లుల విషయంలోనూ ఆయన ప్రవర్తన డిటోయే. అవినీతిని అంతం చేయడానికి మాటలు చాలవు. చేతలు అవసరం. ఒక్క రూపాయి ప్రజాధనం కూడా దుర్వినియోగం కానీయరాదన్న సత్సంకల్పం పాలకులకు ఉన్నప్పుడే ఆ ఆదర్శం అట్టడుగు స్థాయి వరకూ విస్తరిస్తుంది. కనుకనే లోకాయుక్త సవరణ చట్టం నోటిఫై చేయడం ప్రశంసించదగ్గ చర్య. ఇక నియామకం ప్రక్రియ కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తయి రెప్పవాల్చని నిఘాతో అది కర్తవ్య నిర్వహణకు పూనుకుంటుందని ఆశించాలి.

## గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
శ్రావణ మాసం, తిథి బ.నవమి రా.2.54 వరకు,తదుపరి దశమి
నక్షత్రం రోహిణి రా.12.25 వరకు, తదుపరి మృగశిర
వర్జ్యం సా.4.17 నుంచి 5.55 వరకు,
దుర్ముహూర్తం ఉ.5.46 నుంచి 7.28 వరకు,
అమృతఘడియలు...రా.9.09 నుంచి 10.46 వరకు.

**సూర్యోదయం :** 5.47
**సూర్యాస్తమయం :** 6.18
**రాహుకాలం :** ఉ.9.00 నుంచి 10.30 వరకు
**యమగండం :** ప.1.30 నుంచి 3.00 వరకు

# మాంద్యానికి బిస్కెట్ మేలుకొలుపు


సిద్ధార్థ్ భాటియా

బిస్కెట్ చాలా చౌక వస్తువు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పార్లే జి బిస్కెట్ ధర యథాతథంగా ఉండటం కంపెనీ పాటించే వ్యాపార సూత్రం. దేశంలో ఒకపూట భోజనం చేయడానికి డబ్బులు లేని వారు కూడా ఒక కప్పు టీ, దాంతోపాటు రెండు బిస్కెట్లను తినడానికి పూనుకుంటారు. ప్రజల అభిరుచులు దెబ్బతీయని చోట ప్రభుత్వ విధానాలు దెబ్బతీస్తున్నాయి. బిస్కెట్లపై జీఎస్టీ విధింపు వల్ల ధరలు పెరిగాయి. బిస్కెట్‌ని కారుతో పోల్చి చూడలేం. ఎందుకంటే కారును ఒకసారి మాత్రమే కొనగలం. దాన్ని మళ్లీ మళ్లీ మార్చలేం. కానీ కేవలం ఐదు రూపాయల విలువైన బిస్కెట్ ప్యాకెట్‌ను కొనడానికి కూడా ప్రజలు వెనకాముందూ ఆలోచిస్తున్నారంటేనే ఆర్థిక సంక్షోభం తీవ్రమైందనే అర్థం. పారిశ్రామిక వేత్తల అభ్యర్థనలను ప్రభుత్వం పట్టించుకోకపోవచ్చు కానీ బిస్కెట్ల అమ్మకాల పతనం ప్రభుత్వాన్ని మేల్కొల్పాలి.

దాదాపు పదివేలమంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రముఖ బిస్కెట్ తయారీ సంస్థ పార్లే ప్రొడక్ట్స్ చేసిన ప్రకటన ఆటోమొబైల్స్ రంగంలో పొంచి ఉన్న మాంద్యాన్ని తలపిస్తూ కలవరం కలగించింది. బిస్కెట్లకు డిమాండ్ పడిపోవడంతో పాటు ప్రభుత్వ విధానాలు కూడా సంక్షోభాన్ని మరింత పెంచి పోషించాయని సంస్థ పేర్కొంది. అతి తక్కువ ఖర్చు అయ్యే ఒక బిస్కెట్ పాకెట్ కొనడానికి కూడా ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారంటే దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం పొంచివున్నట్లే లెక్క. ఒక బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేయడం అంత కష్టమైన పనా అని ఎవరైనా అడగవచ్చు. కానీ ఇది నిజం. కానీ ఈ సంక్షోభం ఇంకా తీవ్రస్థాయిలో ఉందని వార్తలు వెల్ల డిస్తున్నాయి. దేశంలో ప్రజల కొనుగోలు శక్తి ఎంతగా కుదించుకు పోయిందంటే, అతి తక్కువ ఖర్చు అయ్యే ఉత్పత్తులను కొనడానికి కూడా వారు సంసిద్ధంగా లేరు. భారత్ ఆర్థిక మాంద్యం వైపుగా పయనిస్తోందని దీనర్థం. అంతకు మించి ఈ సమస్యను ఎలా పరిష్క రించాలోకూడా ఎవరికీ తెలీనట్లు కనిపిస్తోంది.

బిస్కెట్‌ని కారుతో పోల్చి చూడలేం. ఎందుకంటే కారును ఒకసారి మాత్రమే కొనగలం. దాన్ని మళ్లీ మళ్లీ మార్చలేం. తిరిగి కొన లేం. కానీ బిస్కెట్లను మాత్రం వినియోగదారులు నిత్యం కొంటుం టారు. వారానికి పలుమార్లు కొంటుంటారు. ఒకేసారి లక్షల విలువైన వస్తువును కొనాలంటే ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. కానీ కేవలం 5 రూపాయల విలువైన బిస్కెట్ ప్యాకెట్‌ను కొనడానికి కూడా ప్రజలు వెనకాముందూ ఆలోచిస్తున్నారంటేనే ఆర్థిక సంక్షోభం తీవ్రమైందనే అర్థం.

దేశంలో అతి మారుమూల ప్రాంతాల్లో కూడా పార్లే జి బిస్కెట్లు అందుబాటులో లేని ప్రాంతం అంటూ లేదని ఆ సంస్థ సీనియర్ ఎగ్జి క్యూటివ్ ఒకప్పుడు నాకు చెప్పి ఉన్నారు. ఆయన తన ఉద్యోగ నిర్వ హణలో భాగంగా హిమాలయాల్లోని అతి మారుమూల ప్రాంతా లను, సాధారణంగా ఎక్కడానికి వీల్లేని కొండ మార్గాల్లోని అతి చిన్న గుడిసెలను కూడా సందర్శించేవారు. అక్కడ సైతం ఆయనకు తమ కంపెనీ బిస్కెట్లు ఉన్న ఒక షాప్ అయినా కనిపించేది. అది తమ సంస్థ కున్న సమర్థమైన పంపిణీ యంత్రాంగం మాత్రమే కాదని, పార్లే జి బిస్కెట్లకు డిమాండ్ ఉన్నందునే దుకాణదార్లు తమకుతా ముగా వాటిని కొనడానికి ప్రయత్నించేవారని ఆయన చెప్పారు.

ఒక బిస్కెట్ అనేక అవసరాలను నెరవేరుస్తుందని ఆ ఎగ్జి క్యూటివ్ అభిప్రాయం. ఉదయాన్నే వేడి టీ తాగుతూ బిస్కెట్‌ని తిన డంతో రోజు మొదలవుతుంది. పిల్లల లంచ్ బాక్సుల్లో అది స్నాక్‌గా ఇమిడిపోతుంది. వేళకు భోజనం ఆరగించలేనప్పుడు ఆకలిని చంపు కోవడానికి బిస్కెట్ తిని సరిపెట్టుకుంటుంటారు. అలాగే శ్రమజీవికి బిస్కెట్ లోని తియ్యదనం ప్రాణం పోస్తుంటుంది.

అన్నిటికంటే మించి బిస్కెట్ చాలా చౌక వస్తువు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పార్లే జి బిస్కెట్ ధర యథాతథంగా ఉండటం కంపెనీ పాటించే వ్యాపార సూత్రమని ఆయన చెప్పారు. కొన్ని రకాల బిస్కెట్ల ధరలు కాస్త పెరుగుతున్నప్పటికీ ప్రారంభ స్థాయిలో సగటు బిస్కెట్ ధరలు పెరగకుండా కంపెనీ జాగ్రత్తపడేది. పాకెట్ సైజులను



మార్చడం, ఇతర పద్ధతులను అవలంబించడం ద్వారా ధర మాత్రం పెరగకుండా చూసుకునేవారు. పన్నులు ఏవైనా ఉంటే వాటిని చివ రగా బిస్కెట్ పాకెట్ ధరకు జోడించేవారు. మరిన్ని డబ్బులు వెచ్చించి కొనడానికి శక్తిలేని కొనుగోలు దారుకు బిస్కెట్ అతి సరస మైన ధరకే లభిస్తూ ఉంటుంది. ప్రతి దినం నిత్యావసర వస్తువు లన్నింటి ధరలు పెరుగుతున్నా బిస్కెట్ ధర మాత్రం స్థిరంగా నిలిచి ఉంటుంది. కంపెనీ అప్పీల్‌కి అది అదనపు జోడింపుగా ఉండేది.

ఒక వస్తువుకు బ్రాండ్‌ని సృష్టించే అంశాలు చాలా ఉంటాయి. వాటిలో నాణ్యత ఒకటయితే, విశ్వసనీయత మరొకటి. ఇప్పుడు దాని పట్ల వ్యామోహం కూడా ఒక బ్రాండ్ స్థాయికి చేరుకోవడం విశే షం. మార్కెట్‌లో ట్రెండ్‌లకు అనుగుణంగా మార్పులు చేస్తున్న కంపెనీ తమ ఉత్పత్తిని వినియోగదారులు గుర్తుపెట్టుకోవడానికి గానూ పార్లే జి బిస్కెట్ పట్ల వారికి గతంనుంచి కొనసాగుతున్న వ్యామోహంపైనే ప్రధానంగా ఆధారపడుతోంది. అయితే మార్కెట్లో పోటీ కారణంగా అనేక సవాళ్లు ఎదురవుతుంటాయి. కానీ పార్లే జి కంపెనీ మాత్రం సంవత్సరాలుగా తన ఆధిపత్య స్థానాన్ని పదిలప ర్చుకోవడమే కాకుండా విస్తరించుకుంటూ వచ్చేది. ప్రజల అభిరు చులు దాని స్థానాన్ని దెబ్బతీయని చోట ప్రభుత్వ విధానాలు ఇప్పుడు దెబ్బతీస్తున్నాయి. బిస్కెట్లపై జీఎస్టీ విధింపు వల్ల ధరలు పెరిగాయి. పైగా పెరుగుతున్న నిరుద్యోగం, ఉద్యోగాలు కోల్పోవ డం, భవిష్యత్తు నిరాశాజనకంగా కనిపించడం వంటి కారణాలతో ఒక చిన్న బిస్కెట్ పాకెట్‌ను కొనడం కూడా ఎంతో ఖర్చుతో కూడు కున్నదిగా వినియోగదార్లకు భారమవుతూ వస్తోంది.

దేశంలో ఒకపూట భోజనం చేయడానికి డబ్బులు లేని వారు కూడా ఒక కప్పు టీ, దాంతోపాటు ఒకటి లేక రెండు బిస్కెట్లను తినడానికి పూనుకుంటారు. రోజు కూలీకి లేక కాంట్రాక్ట్ లేబర్‌కి ప్రతి రూపాయి లెక్కే మరి. ఈరోజు వారికి పని దొరక్కపోవచ్చు, రేపు కూలీ ఉండకపోవచ్చు. నెలవారీగా వేతనాలు పుచ్చుకునే ఉద్యోగు లకు కూడా మరికొన్ని నెలలు తమ ఉద్యోగం ఉంటుందనే గ్యారంటీ లేదు. ఆటో మొబైల్ రంగాలకు మీడియా విపరీత ప్రాధాన్యం ఇచ్చి కథనాలు రాస్తూండవచ్చు కానీ, చిన్న, మధ్య, పెద్ద స్థాయి కంపెనీ లన్నీ మీడియా కంటికి కనిపించకుండానే అనేక మందిని ఉద్యో గాల్లోంచి తొలగిస్తుండటం పరిపాటిగా మారింది.

ఉదాహరణకు, జెట్ ఎయిర్‌వేస్ సంస్థ కుప్పకూలిపోయిన ప్పుడు వేలాదిమంది అత్యంత నిపుణులైన, కఠినశ్రమకు ఓర్చుకోగల వృత్తి జీవులు రాత్రికి రాత్రే నిరుద్యోగులుగా మారిపోయారు. ఇంటి అద్దె, స్కూల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే వారు సెలవుల్లో ఎక్కడికైనా విహారానికి వెళ్లాలన్నా ఒకటికి రెండు సార్లు ఆలోచి స్తుంటారు. ఇదే పరిస్థితి నిర్మాణరంగంలో ఉన్న కార్మికులకు కూడా వర్తిస్తుంది. భవన నిర్మాణ పనులు లేని పరిస్థితుల్లో ఒక పాకెట్ బిస్కెట్ కొనడానికి కూడా వీరికి గగనమవుతూ ఉంటుంది.

తమ వ్యాపారం సజావుగా సాగించేందుకు ఏదైనా ఉపశమన చర్యలు కల్పించాలని పారిశ్రామిక సంస్థలు ప్రభుత్వాన్ని కోరుతుం టాయి. కాస్త కష్టం తగలగానే వ్యాపారసంస్థలు కేవలం చాపల్యం తోనే అలా వాదిస్తుంటాయని, పరిశ్రమవర్గాలు చీటికీమాటికీ ప్రభుత్వ సహాయాన్ని కోరకూడదని స్వేచ్ఛా మార్కెట్ ఆర్థికవేత్తలు వాదిస్తున్నప్పటికీ పరిశ్రమ డిమాండును అర్థం చేసుకోవలసిందే. వ్యాపారంలో మీకు మీరుగా ఎదగాల్సిందే తప్ప ప్రతిదానికి నాన్నా, నాన్నా అంటూ అడిగే చిన్నపిల్లల్లా వ్యవహరించ కూడదని ప్రభుత్వ ఆర్థిక సలహాదార్లు వ్యాపారస్తులకు చెబుతుంటారు.

కానీ వాస్తవమేమిటంటే, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత నిరాశా పూరితమైన పరిస్థితిని ప్రభుత్వం తప్పక పట్టించుకోవలిసి ఉంది. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు తమకు ఎదురవుతున్న సంక్షోభాన్ని ఉద్యోగుల తొలగింపు, లేక వారి సంఖ్య తగ్గింపువంటి చర్యలద్వారా అధిగమించవచ్చు. కానీ బడుగుజీవులకు మాత్రం ఎలాంటి రక్షణ కవచమూ లేదు. ఒకదశలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం వంటి పథకాలు బాగా అమలైన రోజుల్లో దేశంలోని నిరుద్యోగులందరికీ ఎంతో కొంత ఆదాయం లభించేది. వారికి పని, వేతనం దొరికి కాస్త గౌరవ లభించేది కూడా. పట్టణాల్లోకి వలసపోయిన వారు కూడా ఈ జాతీయ ఉపాధి పథకం పట్ల ఆకర్షితులై తమతమ గ్రామాలకు వెళ్లిపోవడంతో పారిశ్రామిక, కాంట్రాక్టు వేతనాలు కూడా పెరిగాయి. ఇప్పుడు ఇది పూర్తిగా తల్లకిందులైంది.

రానున్న కొద్ది సంవత్సరాల్లో 5 లక్షల కోట్ల డాలర్ల విలువకు ఆర్థిక వ్యవస్థను తీసుకుపోవడం అనేది ప్రభుత్వం నుంచి అందమైన ప్రకటనగా మిగిలిపోవచ్చు కానీ దేశం అంతర్జాతీయ శక్తిగా వెలి గేందుకు మదుపులను ఎలా అందిస్తుందనేది పరిశ్రమవర్గాలకు అంతుబట్టడం లేదు. ఇక వేతనజీవికి తన నెలవారీ ఈఎంఐలు ఎలా చెల్లించాలన్నది భారంగా మిగులుతోంది. ఇక రోజు కూలీకి కనీసం కుటుంబానికి బిస్కెట్ ప్యాకెట్ కొనడానికైనా పని దొరుకుతుందా అనేది వేదనగా మిగిలింది.

మాంద్య పరిస్థితుల్లో ఆర్థికవ్యవస్థ పునరుద్ధరణ ప్రారంభాన్ని కనిపెట్టే 'అండర్‌వేర్ ఇండెక్స్' గురించి ఆర్థికవేత్తలు మాట్లాడు తుంటారు కానీ ఇప్పుడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని సూచించే 'బిస్కెట్ ఇండెక్స్' రంగంలోకి వచ్చింది. పారిశ్రామిక వేత్తల అభ్యర్థ నలను ప్రభుత్వం పట్టించుకోకపోవచ్చు కానీ బిస్కెట్ల అమ్మకాల పతనం గురించి వార్తలు ప్రభుత్వాన్ని మేల్కొల్పాలి.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్
ద వైర్ సౌజన్యంతో



## సోషల్ మీడియా

### రెండు దెబ్బలు



"ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన ఆసియా పసిఫిక్ విభాగం పాకిస్తాన్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సహకారం అందిస్తోందన్న కారణంగా ఈ చర్యలు తీసుకుంది. అలాగే, వ్యక్తిగత స్థాయిలో మాట్లాడే అవకాశం యునిసెఫ్ సౌహార్ద్ర రాయబారి, బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాకు ఉందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. యుద్ధాన్ని బహిరంగంగా సమర్థించిందంటూ ఆమెను పదవి నుంచి తొలగించాలని పాక్ చేసిన ఫిర్యాదును తోసిపుచ్చింది. దీంతో కొన్ని గంటల వ్యవధిలోనే పాకిస్తాన్‌కు రెండు ఎదురు దెబ్బలు తగిలినట్టయ్యింది. "
– శివ్ శర్మ, బీజేపీ ఐటీ సెల్

### చివరికి



"భారత ఆర్థిక వ్యవస్థ అస్త వ్యస్తంగా ఉందని మేము ఎప్పటి నుంచో చేస్తున్న హెచ్చరికను చిట్టచివరికి ప్రభుత్వ సొంత ఆర్థిక సలహాదారులు అంగీకరించారు. ఇప్పుడు మా పరిష్కారాన్ని కూడా అంగీకరించి అవసరమైనవారికి నగదు అందేలా చూసి ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాల్సి ఉంది. "
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత

### విజయాలు



"2019లో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలు, 45 ఏళ్లలో ఎన్నడూ లేనంత నిరుద్యోగికతను సృష్టించడం, 70 ఏళ్లలో ఎప్పుడూ చూడని నగదు కొరతను ఎదుర్కొనేలా చేయడం, రూపాయి స్థాయిని అత్యంత అధమ స్థాయికి దిగజార్చడం, మార్కెట్ల నుంచి అత్యధికంగా విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడి తరలిపోయేలా చేయడం బీజేపీ సాధ్యం "
– షమా మహమద్, కాంగ్రెస్ నేత

### లవ్



"కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం అంటే పాకిస్తాన్‌కు ఎందుకు ఇష్టం? ఎందుకంటే, 2005లో ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఐబీ, రా, సీబీఐ హెచ్చరికలను కాదని ఇంగ్లండ్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీకి కరెన్సీ పేపర్ తయారు చేసే కాంట్రాక్ట్ ఇచ్చారు. అప్పటికే ఆ కంపెనీ పాకిస్తాన్ కరెన్సీ కూడా ముద్రిస్తుండటంతో నకిలీ నోట్ల తయారీ సులువయ్యింది. అందుకే ఐఎస్ఐ ఆయనను అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. "
– సుబ్రమణ్య స్వామి, బీజేపీ నేత

### అమెజాన్



"తగలబడుతున్న అమెజాన్ అడవులను కాపాడటానికి ప్రపంచం ఏమైనా చేయగలదా? అనుకుంటే ఏమైనా చేయొచ్చు. తమ ఉత్పత్తుల కోసం వినియోగించే మాంసం, పామాయిల్, సోయా బీన్, కాగితం, చెక్క తదితరాలను అమెజాన్ అడవుల నుంచి సేకరించమని ప్రతి కంపెనీ స్పష్టంగా పేర్కొనాలి. "
– శేఖర్ కపూర్, దర్శకుడు

### హలాల్



"తమ రెస్టారెంట్లన్నిటికీ హలాల్ సర్టిఫికెట్లు ఉన్నాయనీ, కావాలంటే మేనేజర్లను అడిగి ధ్రువీకరించుకోవచ్చని అంటున్న మెక్ డొనాల్డ్స్–మతపరమైన కారణాల రీత్యా హలాల్ ఆహారాన్ని స్వీకరించని వారి సంగతేమిటో చెప్పాలి. ఇందు కోసం మీ రెస్టారెంట్ల మేనేజర్లను ఏమి అడిగి ధ్రువీకరించుకోవాలి? మెక్ డొనాల్డ్స్ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పేలా అందరూ ఒత్తిడి చేయాలి. ఆ సంస్థ చూపుతున్న వివక్షను అలాగే వదిలేయడానికి వీల్లేదు. "
– కంచన్ గుప్తా, జర్నలిస్ట్

## పూర్వ పద్ధతే మేలు

నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు ప్రకారం పారా మెడికల్ వ్యక్తులకు పరిమిత శిక్షణ ఇచ్చి కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్ గా ప్రైమరీ మరియు ప్రివెన్టివ్ విభాగాలలో పరిమితముగా వైద్యం చెయ్యటానికి అనుమతినివ్వటం వలన వైద్య ప్రమాణాలు పడిపోయి రోగులకు సరైన వైద్య సేవలు అందకపోయే అవకాశం వుంది. అలాగే కమ్యూనిటీ ప్రొవైడర్‌గా ఎవరికి ఎలాంటి శిక్షణ ఇస్తారు? వారి విధి విధానాలు ఏమిటి? అనే పూర్తి వివరాలు ఇంకా నిర్ణయించలేదు. ప్రపంచం మొత్తం మీద వృత్తి నిపుణులకు ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన అటానమస్ ప్రొఫెషనల్ బాడీస్ ఉంటాయి. వీటిల్లో ఆ వృత్తికి సంబంధించిన నిపుణులు మాత్రమే సభ్యులుగా వుంటారు. ఎంబీబీఎస్ పట్టా గలిగిన నిరుద్యోగ వైద్యులందరికీ గ్రామీణ స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చి తగిన సౌకర్యాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్య సేవలు కల్పించవచ్చు. అప్పుడు కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్' అవసరమే వుండదు. కఠోర శ్రమతో చదివి డాక్టర్లు అయినవారిని అరకొర అర్హతలతో డాక్టర్లయ్యే వారితో సమానం చేయడం ఎంతమాత్రం సహించరానిది. ప్రయివేటు వైద్య కళాశాలల్లో 50 శాతం సీట్ల భర్తీ వరకే ప్రభుత్వ బాధ్యత అనడం, అయిదు సంవత్సరాలు చదువుకున్నా..చివరకు మళ్ళీ ఎగ్జిట్ పరీక్ష పెట్టి అందులో ఏ కారణం చేతైనా క్వాలిఫై అవకపోతే ప్రాక్టీసు చేయనివ్వకపోవడం సరి కాదు. ఇటువంటి చర్యలు వైద్య విద్యపట్ల విద్యార్థుల్లో విముఖత పెంచుతాయి. తద్వారా స్వచ్ఛ భారతం రోగ భారతము అవుతుంది. ఇప్పటికే ఒక్క శాతం బడ్జెట్‌తో వైద్య రంగం కునారిల్లుతోంది. ఆ బడ్జెట్‌ను కనీసం మూడు శాతానికైనా పెంచి, డాక్టరు పోస్టులు భర్తీ చేసి, వైద్య విద్యాలయాల ఫీజులు క్రమబద్ధీకరించి పేదవారు కూడా చదువుకోవడానికి వీలు కల్పిస్తే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే ప్రైవేటు కళాశాలల్లో సీట్ల భర్తీ, పోస్టు గ్రాడ్యుయేషన్ ఎంట్రన్సు విధానంలో పూర్వ పద్ధతినే అమలు పరచాలి.

డా. రాఘవ రావు,
డా. బొబ్బిలి ఝాన్సీరాణి,
డా. రషీద్ నూజివీడు

# వరదలో బురద రాజకీయాలు

విశ్లేషణ


శ్రీరమణ

అక్షర తూణీరం



అసలీ వరద మనది కాదు. బురద మాత్రం మనం పూసుకుంటున్నాం. ఎక్కడో పైన ఏ మహారాష్ట్రలోనో వానలు పడితే కృష్ణమ్మ చెంగనాలు వేస్తుంది. దారి పొడుగునా జలాశయాలు నింపి, గేట్లు వదిలించుకుని దిగువకు నడుస్తుంది. మనకున్న జలాశయాలు నిండుకుండల్లా తొణికిసలాడడం ఒక పండుగ. ఇదిగో , మొన్న సర్వత్రా కురిసిన వర్షాలకు వాగులు వంకలు పొంగి వరదలొచ్చినాయి. ఎవరికి వారు లాకులు ఎత్తివేశారు. తలుపులు తెరిచారు. దాంతో కావల్సినంత కరెంటు, అక్కర్లేనన్ని నీళ్లు! కట్టలు తెంచుకున్నప్పుడు వరదలొస్తాయ్. కృష్ణమ్మకి చివ్వరి మెట్టు విజయవాడ ప్రకాశం బ్యారేజి. ఆ బ్యారేజి దిగువకు నీళ్లొదిలితే కృష్ణ వూళ్ల వీదపడుతుంది. మొన్న అదే జరిగింది. ఇళ్లు ఊళ్లు మునిగి పోయాయి. పంటలు నీళ్లలో మురిగిపోయాయి. రైతులు గగ్గోలు పెట్టారు. అక్కడ నించి అమరావతిలో వరదకు మించి రాజకీయాలు వెల్లువెత్తాయి. కరకట్ట మీదున్న మాజీ ముఖ్యమంత్రి అధికార నివాసంలోకి వరద నీరు చేరింది. ఇంకేముంది? ఆ వరద బురదైంది. ఏ చిన్న అవకాశం దొరికినా తెలుగుదేశం వదిలిపెట్టే సహనంతో లేదు. సూదిని దూలానికి గుచ్చి టీడీపీ నాయకులంతా భుజాన వేసుకుని మీడియా వీధుల్లో వూరేగించేందుకు సిద్ధంగా వున్నారు. చంద్రబాబు నివాసంలోకి వరద నీటిని మళ్లించింది జగనేనని తెలుగుదేశం గొంతు సవరించుకుంది. అంతేకాదు చంద్రబాబు నివాసం మీదకి డ్రోన్‌లు పంపారని, అదొక దుష్టాలోచననీ ముక్తకంఠంతో ఎండగట్టే ప్రయత్నం చేశారు. చంద్రబాబు వరద ప్రాంతాల్లో పర్యటించారు. రైతులకు అండగా వుంటానని బురదలో నిలబడి మరీ చెప్పారు. ఈ దెబ్బతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పడిపోవడం ఖాయమనే పిచ్చి వుత్సాహంతో టీడీపీ వరద బురదలో ఆటలాడింది. మునిగి పోయిన రైతులు పాతనేతల మాటలకి రెచ్చపడక పోగా, తమరి హయాంలో మీరేం చేశారని ఎదురు ప్రశ్నించారు. ఇన్‌పుట్ సబ్సిడీ నుంచి రైతులకు చంద్రబాబు చేసిన దగాలను ఓ జాబితాగా వల్లె వేశారు వరద రైతులు. రాష్ట్రంలో యింత కల్లోలం జరిగితే, చంద్రబాబు మీదకి వరదని అమానుషంగా తోలితే కనీసం రాహుల్ గాంధీ పరామర్శకైనా రాలేదు. మమతా బెనర్జీ పలకరించనైనా లేదు. ఇది యిట్లావుంచి, వరద బురద యింకా ఉండగానే అమరావతి క్యాపిటల్ మీదికి ద్రోణి ఆవరించింది. వరద పర్యవసానాల్ని అడ్డం పెట్టుకుని అసలిక్కడ క్యాపిటల్ తగదనీ, అసలు పెద్దాయన యీ నల్లరేగడిలో పునాదులకే చాలా ఖర్చు అవుతుందని చెప్పనే చెప్పాడనీ ఓ సీనియర్ మంత్రి కెలికాడు. ఇంకే వుంది, అసలే సందేహాలతో కొట్టుమిట్టాడుతున్న కృష్ణ గుంటూరు ప్రజల గుండెలు గుబగుబలాడసాగాయి. వరద బురద దీంతో బాగా పాకాన పడింది. చంద్రబాబు కలల క్యాపిటల్ సాకారం కావాలంటే హీనపక్షం ఒకటిన్నర లక్షల కోట్లు కావాలి. ఆయనీ కల కని ఐదేళ్లు దాటింది. మూడు పంటలు పండే సుక్షేత్రాలైన నలభై వేల ఎకరాలను చంద్రబాబు బీడు పెట్టిన మాట వాస్తవం. ఇప్పుడు జగన్ ఇక్కడే క్యాపిటలని చెప్పినా జరిగేదేమీ లేదు. మొన్న బడ్జెట్‌లో అయిదొందల కోట్లు మాత్రమే క్యాపిటల్‌కి కేటాయించారు. ఈ లెక్కన ఈ విశ్వవిఖ్యాత నగరం పూర్తి కావడానికి చాలా ఏళ్లు పడుతుంది. పైగా అంతటి ప్రపంచ ప్రసిద్ధ నగరాన్ని చంద్ర బాబు ఎలా నిర్మిద్దామనుకున్నారో, ఆర్థిక వనరులేమిటో ఎక్కడా ఎవ్వరికీ చెప్పలేదు. లండన్, సింగపూర్ లాంటి దేశాల నుంచి బోలెడు తమాషాలు క్యాపిటల్‌కి వస్తాయని, వాళ్లంతా ల్యాండ్ పూలింగ్‌లో వచ్చిన భూముల్ని భయంకరమైన రేట్లకు కొనేస్తారని చంద్రబాబు అనుకున్నారు. డబ్బులు ఎవరికీ అంత తేలిగ్గా రావు! కాకపోతే, చంద్రబాబు వెంకటేశ్వరస్వామికి కొన్ని ఎకరాలు సమర్పించారు క్యాపిటల్ దగ్గర్లో. టీటీడీ కొన్ని వందల కోట్లు గుడి కోసం కేటాయించింది. ఇప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆలయం నిర్మాణం జరగవచ్చు. ఎందుకంటే శ్రీవారికి నిధుల కొరత లేదు కదా! అన్నీ సవ్యంగా ఉంటే అంతవరకు జరగచ్చు. మిగతా క్యాపిటల్ నిర్మాణం బహుకష్టం.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)

## ఆటలో అరటి పండు

మనిషికి ఎప్పుడు గెలవాలనే ఉంటుంది. కానీ అది ఎట్లా సాధ్యం? గెలుపోటములు సహజం. గెలుపుని స్వీకరించినంత సహజంగా ఓటమిని కూడా స్వీకరించ గలిగితే జీవితం ఎంత హాయిగా ఉంటుందో. కానీ, ఈ రోజుల్లో పిల్లలకి ఆ విషయాన్ని నేర్పటం లేదు పెద్దలు. అన్నింటిలోనూ ముందు ఉండాలని, ఎప్పుడూ మొదటి స్థానంలోమాత్రమే ఉండాలని నూరిపోస్తూ ఉంటారు. ఈ విధంగా పిల్లలపై ఒత్తిడి తెచ్చే తల్లిదండ్రులలో ఎంత మంది చదువులో, ఉద్యోగ, వ్యాపారాలలో ప్రథమస్థానంలో ఉన్నారు? అందుకే పిల్లలకి గెలవటంతో పాటు ఓడటం కూడా నేర్పాలి. ఇది ఒకప్పుడు మన పిల్లల పెంపకంలో భాగంగా ఉండేది. పిల్లలు నిలబడటం మొదలు పెట్టగానే ముందు పట్టుకునేవారు. తరువాత వదిలివారంతట వారు నిలబడటం అలవాటు చేసేవారు. మధ్యలో ఒకటి రెండుసార్లు కింద పడినా అవమానంగా కాక అభ్యాసంలో భాగంగా భావించటం జరిగేది. అట్లాగే ఎత్తు మీద నిలబెట్టి దూకమని పట్టుకునే వారు ముందుగా. వారికి దూకటం అలవాటు అయ్యాక పట్టుకునే వారు కాదు. అప్పుడప్పుడూ దెబ్బలు కూడా తగిలేవి. 'ఆటల్లో అరటి పండు' అని చెప్పి ఆ దెబ్బలని తియ్యని అనుభూతిగా చూపించేవారు.

జ్యోతిర్మయం

ఓడిపోవటం అనే చేదుని ఎట్లా ఆనందిస్తారు అనే సందేహం కలగటం సహజం. కానీ కాకరకాయ కూరని తిని మెచ్చుకుంటున్నామా, లేదా? పైగా కుంకుడుకాయ రసంలాంటి రుచి ఉన్న పానీయాల కోసం అర్రులు చాస్తున్నామా, లేదా? ఆవకాయ పేరు చెపితేనే నోరూరుతుందే చాలా మంది తెలుగువాళ్ళకి. మిరపకాయ బజ్జీలు, కొరివికారం మన ప్రత్యేకతలు కదా. నాలుక మండుతున్నా, కన్నీళ్లు వస్తున్నా తినటం ఆపం. నాలుక ఏ విధంగా అన్ని రుచులను ఆస్వాదిస్తుందో అదే విధంగా మనస్సు కూడా అన్ని భావాలను ఆనందించ గలదు. చిన్నతనం నుండి ఒక్కసారి కూడా కారం రుచి తెలియని వారికి మొదటిసారి ఆవకాయ అన్నం పెడితే తట్టుకోలేని విధంగా చిన్నతనం నుండి ఓటమిని, బాధని రుచి చూడని వారికి జీవితంలో ఒడిదుడుకులని తట్టుకోవటం కష్టం అవుతుంది. 'మా పిల్లలు బాగా సున్నితం' అంటూ గాజుబొమ్మల్లాగా పెంచటం కన్నా, ఆటుపోటులను తట్టుకునే బలిష్ఠులుగా తయారు చెయ్యటం మంచిది కదా.

– డాక్టర్ అనంతలక్ష్మి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
24-8-2019


క్రైమ్, పాలిటిక్స్, రిలీజియన్, టెర్రరిజంల కాక్‌టెయిల్ సేక్రెడ్ గేమ్స్-2

సాత్వికత రావాలంటే
తామస చర్య తప్పదేమో!
యుద్ధం తర్వాతే కదా..
ప్రశాంతత ఏలుతుంది!
నేటి భారతం .. కలియుగ
విషబీజమని నమ్మి..
దీని గర్భాన్ని పేల్చి..
సత్యయుగానికి పురుడు
పోయాలని రాసిన కథే..
సేక్రెడ్ గేమ్స్-2..

# విషబీజంలో బాంబు

‘‘ఇండియాను నాశనం చేయాలని పాకిస్తాన్... కక్ష్య తీర్చుకునే ప్రయత్నంలో ఇండియా.. జోక్యం చేసుకోవాలని అమెరికా.. ఆ జోక్యాన్ని సహించని చైనా... ఇదంతా చూస్తూ ఊరక ఉండని రష్యా.. ఇలా అన్ని దేశాలు పిచ్చిపట్టిన కుక్కల్లా కాట్లాటకు దిగుతాయి. ప్రపంచం ముగిసిపోతుంది. అప్పుడు కొత్తగా ఇంకో లోకం ఏర్పడుతుంది. అదే సత్యయుగం. ఆ కాలం తర్వగా రావాలంటే ఈ కాలం త్వరగా ముగిసిపోవాలి. దానికి నువ్వే కర్తవు.. ’’ గురూజీ తన శిష్యుడితో చెప్పిన మాట.

సేక్రెడ్ గేమ్స్ థీమ్ కూడా ఇదే. నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అవుతున్న ఈ సిరీస్ సెకండ్ సీజన్ అంతా దీని చుట్టే తిరుగుతుంది. గతానికి, వర్తమానానికి మారుతూ సాగే ఆ కథ క్లుప్తంగా ఇక్కడ..

బాంబ్ పేలుళ్లతో ముంబై భూస్థాపితం కాబోతోంది.. ముంబైని కాపాడమని మాఫియా డాన్ గణేష్ గైతొండే (నవాజుద్దీన్ సిద్దిఖీ) ఇన్‌స్పెక్టర్ సర్తాజ్ (సైఫ్ అలీ ఖాన్)కు చెప్తాడు. ముందు అసలు గైతొండేను పట్టుకుంటే డొంక కదులుతుందని బంకర్‌లో దాక్కున్న గైతొండేని అరెస్ట్ చేయబోతాడు సర్తాజ్. పట్టుబడడం ఇష్టం లేని గైతొండే తనను తాను కాల్చుకుంటాడు తుపాకితో. ఇక్కడితో ఫస్ట్ సీజన్ ఎండ్ అవుతుంది.

**సెకండ్ సీజన్‌లో..**

ఆత్మహత్యా యత్నం చేసిన గైతోండే కెన్యాలో ప్రత్యక్షమవుతాడు. అతణ్ణి అక్కడికి తీసుకెళ్లింది ఎవరో కాదు రా ఏజెంట్ కుసుమ్ దేవి యాదవ్ (అమృతాసుభాష్) అని సెకండ్ సీజన్ ప్రారంభంలోనే తెలుస్తుంది. గైతొండేని పావుగా ఉపయోగించి ముంబైలో పేలుళ్లకు కుట్ర పన్నుతున్నదెవరో తెలుసుకోవడానికి ఆమె అలా చేస్తుంది. కెన్యాలో డ్రగ్స్, వెపన్స్ వ్యాపారంలోకి గైతొండే అడుగుపెట్టేలా చేస్తుంది కుసుమ్ దేవి యాదవ్. ఆ వ్యాపారం ద్వారా మళ్లీ ఇండియాతో సంబంధాలు పెంచుకుంటాడు గైతొండే. ఆ సమయంలోనే అతని పార్ట్‌నర్ త్రివేది.. అతణ్ణి క్రొయేషియాలో ఉన్న గురుజీ (పంకజ్ త్రిపాఠీ)దగ్గరకు తీసుకెళ్తాడు. ఆ గురుజీ తనను తాను అవతార పురుషుడిగా భావిస్తుండడమే కాక తన అనుయాయులనూ నమ్మిస్తూంటాడు. తన దగ్గరున్న కాలగ్రంథంలోని బోధనలతో గైతొండే మనసులో తండ్రిగా స్థానం సంపాదించుకుంటాడు. తను ఏం చెబితే అదే నిజమని గైతొండే విశ్వసించేటట్టు తయారు చేసుకుంటాడు గురూజీ. గైతొండే కూడా గురుజీ సాంగత్యంలో ప్రశాంతతను ఆస్వాదిస్తుంటాడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ ఆశ్రమాన్ని కన్‌ఫెషన్ బాక్స్‌లా భావిస్తుంటాడు.

**సర్తాజ్ సింగ్..**

తన తండ్రి కానిస్టేబుల్ దిల్‌బాఘ్‌సింగ్‌కు గురూజీతో, గైతొండేతో లింక్స్ ఉన్నట్టు తెలుస్తుంది ఇన్‌స్పెక్టర్ సర్తాజ్‌సింగ్‌కు. అసలు ఆ గురూజీ ఎవరో తెలుసుకోవడానికి ముంబైలో ఉన్న ఆశ్రమానికి వెళ్తాడు సర్తాజ్. అక్కడే గురూజీ అనుంగు శిష్యురాలైన బత్యా (కల్కి కొచ్లిన్)తో స్నేహమేర్పడుతుంది. ఆ బోధనలకు అతనూ ఆకర్షితుడవుతాడు. తన జీవితంలోని విషాదాలన్నిటికీ అక్కడ సాంత్వన పొందుతూంటాడు. అయితే అప్పటికే గురూజీ చనిపోయి ఉంటాడు.

గురూజీ ఎలా చనిపోయాడో తెలుసుకునే ముందు అసలు దిల్‌బాఘ్ సింగ్‌కి గైతొండే, గురూజీలతో ఉన్న సంబంధం గురించి..


సేక్రెడ్ గేమ్స్-2లోని నటీనటులు

### ఇంతకన్నా ఏం కావాలి?

స్టార్స్‌తో నేనెప్పుడూ వర్క్ చేయలేదు. ఇదే ఫస్ట్ టైమ్. సైఫ్ చాలా ఇంటెలిజెంట్, బాగా చదువుతాడు.. ప్రతి విషయాన్ని శ్రద్ధగా విని అంతే శ్రద్ధతో ఎక్స్‌ప్రెస్ చేస్తాడు. ఒక డైరెక్టర్‌కి ఇంతకన్నా ఏం కావాలి? దాంతో అతణ్ణి డైరెక్ట్ చేయడం డే వన్ నుంచే నాకు ఈజీ అయిపోయింది. సెట్స్‌లో పాలిటిక్స్ గురించి డిస్కస్ చేసేవాడు.. పాత్రలో ఇమిడిపోవడానికి.

– నీరజ్ ఘేవాన్ (మసాన్ ఫేం)

..సేక్రెడ్ గేమ్స్2లో సైఫ్ అలీ ఖాన్ ఎపిసోడ్స్‌ను డైరెక్ట్ చేశాడు.



**దిల్‌బాఘ్ సింగ్...** గురూజీని గుడ్డిగా అనుసరించే అనుచరుల్లో ఒకడిగా ఉండడమే కాక సత్యయుగాన్ని తీసుకురావాల్సిన గురూజీ బాధ్యతల్లో పాలుపంచుకునే భారాన్నీ మోస్తూంటాడు. గైతొండేకు గురూజీని పరిచయం చేయడమే దిల్‌బాఘ్ భుజాల మీదున్న భారం. ఒక సందర్భంలో గైతొండేను రక్షిస్తాడు దిల్‌బాఘ్. కానుకల ద్వారా ఆ కృతజ్ఞతను తీర్చుకోవాలనుకుంటాడు గైతొండే. ప్రత్యుపకారం చేయాలని ఉవ్విళ్లూరుతున్న అతని స్థితి చూసి.. అతణ్ణి గురూజీకి పరిచయం చేయాల్సిన కరెక్ట్ టైమ్ ఇదేనని గ్రహిస్తాడు దిల్‌బాఘ్. ‘‘తిరిగి నువ్వు నాకు సాయం చేయాల్సిన పనేంలేదు కాని నేను దేవుడిగా భావిస్తున్న గురూజీని ఒకసారి కలువు చాలు’’ అని చెప్తాడు గైతొండేతో. అలా మొదటిసారి గురూజీ గురించి తెలుసుకుంటాడు గైతొండే.

**గురూజీ మరణం..**

‘‘అహం బ్రహ్మాస్మి’’ అంటూ మార్దవ స్వరంతో అందరినీ మంత్రముగ్ధులను చేస్తున్న గురూజీ మెదడు ఒక క్రౌర్యమని తెలుసుకున్న గైతొండే హతాశుడవుతాడు. తనను అడ్డం పెట్టుకొని టెర్రరిస్ట్ సంస్థలతో కలిసి ముంబైని భూస్థాపితం చేయాలని ప్లాన్ చేస్తున్నాడని అర్థమై గురూజీని చంపేస్తాడు గైతొండే.

### ఆడియెన్స్‌ను ఇన్‌వాల్వ్ చేయడానికి..

సేక్రెడ్ గేమ్స్ ఫస్ట్ సీజన్ పట్ల ఎలాంటి ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకోలేదు. సెకండ్ సీజన్ పట్లా లేవు క్రైమ్, పాలిటిక్స్, రెలీజియన్, టెర్రరిజం అన్నీ కలిసి జటిలంగా అనిపిస్తాయి. నవాజ్.. నేను అనుకున్నదానికన్నా గొప్పగా చేశాడు. ఫస్ట్ సీజన్‌లో కొన్ని విమర్శలు వచ్చాయి. ఒక కథ చెప్తున్నప్పుడు ఆడియెన్స్‌ను అందులో ఇన్‌వాల్వ్ చేయడానికి ఆ కాలమాన పరిస్థితులను, అప్పుడు జరిగిన సంఘటనలు, సందర్భాలనూ కథలో చూపించాల్సి ఉంటుంది. సేక్రెడ్ గేమ్స్ క్రెడిట్ అంతా టీమ్‌దే. ఎస్పెషల్లీ వరుణ్ గ్రోవర్, విక్రమ్‌చంద్ర, పూజ, స్మిత, వసంత్, ధ్రువ్, నిహిత్.. అందరిదీ.

– అనురాగ్ కశ్యప్



**వర్తమానంలో..**

అలా గురూజీ మరణించిన తర్వాతే ఆ ఆశ్రమానికి వస్తాడు సర్తాజ్. అప్పటికే అంటే అతని టీన్స్‌లోనే సర్తాజ్ తండ్రీ చనిపోతాడు. ఆడియో ద్వారా, బత్యా ద్వారా గురూజీ ఉపన్యాసాలతో ప్రభావితుడై ఆ భావజాలంలో మునగబోతున్న సర్తాజ్‌కు ఒక రోజు.. గురూజీ కలలు కన్న సత్యయుగం గురించి చెప్తుంది బత్యా. దానికోసం వేసిన ముంబై పేలుళ్ల పథకానికీ అతని సహాయం అడుగుతుంది. యాజ్ యూజువల్‌గా షాక్ అవుతాడు సర్తాజ్. ‘‘మీరంతా ఒక పిచ్చిలోకంలో బతుకుతున్నారు’’ అంటూ అక్కడినుంచి వెళ్లిపోతాడు. కాని ముంబై పేలుళ్ల కుట్రను భగ్నం చేయాలంటే బత్యాతో స్నేహం నటించాలని మళ్లీ ఆశ్రమానికి వెళ్తాడు సర్తాజ్. ఈలోపు గురూజీని చంపేసిన గైతొండేని పట్టుకోవాలని ఆశ్రమంలోని వారికి పురమాయిస్తుంది బత్యా. జోజో అనే జూనియాక్టర్స్ సప్లయర్, బ్రోతల్ హౌజ్ ఓనర్‌ను ఎరగా వేసి గైతొండేను పట్టుకునే ప్రయత్నం మొదలుపెడ్తారు వాళ్లు. అది తెలుసుకున్న గైతొండే జోజోను చంపేస్తాడు. ఇటువైపు సర్తాజ్ కూడా బత్యాను తుపాకితో కాల్చి.. ఆశ్రమంలోని కాలగ్రంథాన్ని తీసుకెళ్లిపోతాడు.

### ఆర్‌జీవీ

ఇందులో రామ్‌గోపాల్‌వర్మ మీద ఒక స్పూఫ్ ఉంటుంది. కెన్యాలో ఉన్న గైతొండే.. తన గురించి మరిచిపోయిన ముంబైకి తన జీవిత చరిత్రను సినిమాగా తీసి గుర్తుచేయాలనుకుంటాడు. మాఫియా డాన్స్ మీద సినిమా తీయడానికి రామ్ జీ వర్మ (రామ్‌గోపాల్ వర్మ పాత్ర)ను మించిన డైరెక్టర్ లేడని తెలుసుకొని అతణ్ణి ఆఫ్రికా రప్పించి సినిమా తీయిస్తాడు గైతొండే. ఇరవై నాలు గ్గంటలూ సెల్‌ఫోన్ చూసుకుంటూ, టెక్స్ట్ చేసుకుంటూ.. ఆర్‌జీవీ బాడీ లాంగ్వేజ్‌ను, మ్యానరిజమ్స్‌ను, శ్రీదేవి పట్ల అతనికున్న అబ్సెషన్‌ను అద్భుతంగా అభినయించాడు రామ్ జీ వర్మగా నటించిన విజయ్ మౌర్య.


విజయ్ మౌర్య


రామ్‌గోపాల్‌వర్మ

**చేయను.. చూస్తా..**

నిజానికి ఆ ఎపిసోడ్‌లో ఆ డైరెక్టర్ రోల్‌కి రామ్‌గోపాల్ వర్మనే అడిగాడట అనురాగ్ కశ్యప్. ‘‘నేను చేయను. కాని ఎవరు చేశారో.. ఎలా చేశారో సిరీస్‌లో చూస్తా. అసలు నువ్వు నన్నెలా చూశావో .. చూస్తున్నావో.. తెలుస్తుంది ఆ రోల్‌తో’’ అని అనురాగ్‌తో అన్నాడట ఆర్‌జీవీ.

**అప్పటికే..**

ముంబై నడి బొడ్డున ఉన్న ఓ పార్కింగ్ కాంప్లెక్స్‌లో న్యూక్లియర్ బాంబ్‌ను సెట్‌చేసి పెడ్తాడు పాకిస్తాన్ ఏజెంట్ షాహిద్ ఖాన్. అతను ఎవరో కాదు సర్తాజ్ పెద్దమ్మ కొడుకే. ఇండియా, పాకిస్తాన్ విభజన సమయంలో లాహోర్ నుంచి ఇండియాకు వస్తున్నప్పుడు బార్డర్‌లో సర్తాజ్ పెద్దమ్మను కిడ్నాప్ చేసి లాహోర్‌కే తీసుకెళ్లిపోతారు ముస్లింలు. ఈ కుటుంబం మళ్లీ లాహోర్‌కు వెళ్లి.. ఆమెను వెదికే పరిస్థితి ఉండదు. దాంతో ఆమె అక్కడే పాకిస్తాన్‌లోనే ఉండిపోయి ముస్లిం వ్యక్తికే భార్య అయి.. షాహిద్ ఖాన్‌కు తల్లి అవుతుంది. ఈ విషయం ఇటు సర్తాజ్‌కు, అటు షాహిద్ ఖాన్‌కూ తెలియదు. ఇక బాంబు సంగతికి వస్తే.. గురూజీ ఆధ్వర్యంలో కొందరు రాజకీయ నేతలు, పోలీస్ అధికారుల అండదండలతో తయారైన ఆ న్యూక్లియర్ బాంబు .. హిరోషిమాను పేల్చిన అణుబాంబు కన్నా అరవై రెట్ల అధిక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఆ బాంబు సమాచారం తెలిసిన వెంటనే ఆ స్థలానికి వెళ్లిన పోలీసు అధికారుల మీద కాల్పులు జరుపుతాడు అక్కడే పొంచి ఉన్న షాహిద్ ఖాన్. ఈలోపు కాల గ్రంథంతో అక్కడికి చేరుకుంటాడు సర్తాజ్. బాంబ్‌ను నిర్వీర్యం చేసే సైంటిస్ట్ ఆ పాస్‌వర్డ్ ప్యాటర్న్ కనుక్కోలేక ఉన్న అయిదు ఎటెంప్ట్స్‌లో రెండిటిని వృథా చేస్తుంది. అది పేలడానికి ఎనిమిది నిమిషాల టైమే ఉంటుంది. షాహిద్ ఖాన్‌ను పట్టుకొని టార్చర్ పెట్టినా పాస్‌వర్డ్ చెప్పడు. ఆగ్రహావేశంలో అతణ్ణి కాల్చేస్తాడు సర్తాజ్. ఇంక బాంబ్‌ను నిర్వీర్యం చేయడం అసాధ్యమని అక్కడినుంచి వెళ్లిపోతారంతా. సర్తాజ్ మాత్రం అక్కడే ఉండి ఆ కాలగ్రంథంలోని ప్యాటర్న్స్‌తో ట్రై చేస్తూంటాడు. చివరి ఎటెంప్ట్‌తో సెకండ్ సీజన్ ఎండ్ అవుతుంది. ఈ ఎండ్‌లెస్ ఎండ్ మూడో సీజన్ ఉందే మోనన్న క్లూనిస్తోంది కాని ఉంటుందన్నట్టుగానైతే ప్రకటించలేదు దర్శక నిర్మాతలు.

– సరస్వతి రమ

---

**చెట్టు నీడ**

## పోయిన నోటు

ఒక పెద్ద మనిషి ఓ బ్యాంకులోంచి డబ్బులు తీసుకుని డబ్బుల పెట్టెను భుజాన వేసుకుని ద్విచక్రవాహనంలో వెళ్తున్నాడు. ఆ పెట్టెలో వంద రూపాయల కట్టలు దాదాపు వంద ఉన్నాయి. అయితే మార్గమధ్యంలో గతుకుల రోడ్డుపై వెళ్తుండడంతో పెట్టె మూత కొద్దిగా తెరచుకుంది. అందులోంచి ఓ వంద రూపాయల కట్ట కింద పడిపోయింది. అది చూసుకోకుండానే అతను వేగంగా వెళ్ళిపోతున్నాడు.

కిందపడిన నోట్ల కట్టలోంచి ఒక్క నోటు మాత్రం బయటికొచ్చి గాల్లో ఎగిరెళ్ళి కాస్తంత దూరంగా పడిపోయింది.

ఆ నోటు పడిన పక్కగా ఒకతను నడుచుకుంటూ వచ్చాడు.

అతను ఆ ఒక్క నోటూ తీసుకుని దగ్గర్లో ఉన్న ఇరానీ కేఫ్‌కి వెళ్ళాడు.



ప్లేటు దోసె, ప్లేటు ఇడ్లీ తిని, ఒక కాఫీ తాగాడు.

ఆ తర్వాత అక్కడికి దగ్గర్లో ఉన్న వినాయకుడి గుడికి వెళ్ళాడు. అక్కడి హుండీలో ఓ పది రూపాయల నోటు వేసి, దేవుడికి కృతజ్ఞతగా దణ్ణం పెట్టుకున్నాడు.

సంతోషంతో ఇంటికి చేరాడు.

పడిపోయిన నోట్ల కట్టలో 99 అక్కడే ఉన్నాయి. ఆ దార్లో కాస్సేపటికి ఒకడు వచ్చాడు.

అతను ఆ నోట్ల కట్ట తీసుకున్నాడు. వెంటనే లెక్కపెట్టాడు.

వంద రూపాయల నోట్లు 99 ఉన్నాయి. మళ్ళీ మళ్ళీ లెక్కించాడు.

ఎన్నిసార్లు లెక్కించినా 99 ఉన్నాయి.

బ్యాంకులో 99 నోట్లున్న కట్ట ఇవ్వరు. కనుక మిగిలిన నోటు ఆ పక్కనే ఎక్కడో పడి ఉండవచ్చని అనుకుని వెతకడం మొదలుపెట్టాడు.

చాలాసేపు వెతికాడు. కానీ ఫలితం లేకపోయింది. అయినా వెతుకులాట మానలేదు.

ఈ కథను చెప్పి గురువు ఫకాలున నవ్వాడు.

ఒక్కనోటు దొరికిన వ్యక్తి దర్జాగా హోటల్‌కు వెళ్ళి ఇడ్లీ తిన్నాడు. కాఫీ తాగాడు.

కానీ 99 నోట్లు దొరికిన వ్యక్తి వాటిని ఖర్చు పెట్టుకోక మరో నోటు కోసం వెతకడం మొదలుపెట్టాడు.

మనలో చాలా మంది ఈ తరహానే.

లభించిన దానితో ఉన్నదానితో అనుభవించరు. దాంతో తృప్తిపడరు.

లేని దానికోసం బుర్రలు పాడుచేసుకుంటారు. ఉన్నదాని పట్ల శ్రద్ధ ఉండదు. దేహం ఓ వైపు లాగుతుంటే మనసు మరోవైపు పోతుంటుంది. ఈ రెండింటి మధ్య సమన్వయం లేకుంటే ఎంతున్నా అసంతృప్తి తప్పదు.

– యామిజాల జగదీశ్

---

**పరమ గురువు**

# జగదాచార్యునికి వందనమ్

వసుదేవుని సుతుడు, కంసచాణూరులను మర్దించినవాడు, దేవకీదేవికి పరమానందం కలిగించినవాడు, జగద్గురువు అయిన శ్రీకృష్ణునికి వందనం.

ఒకనాడు శ్రీకృష్ణుడు పాండవులను వెంటబెట్టుకుని, అంపశయ్య మీద ఉన్న భీష్మపితామహుడిని దర్శించి, ‘తాతా! నీ మనుమలకు ధర్మబోధ చెయ్యి’ అన్నాడు. శ్రీకృష్ణుని మాటలకు చిరునవ్వుతో భీష్మపితామహుడు, ‘జగన్నాటక సూత్రధారీ! చతుర్దశ భువనాలనూ సృష్టించి, పోషించి, లయం చేసే పరాత్పరుడవు, జగదాచార్యుడవు. నీ సమక్షంలో నేను పాఠం చెప్పడమంటే, గురువుగారి సమక్షంలో శిష్యుడు పాఠం చెప్పినట్లుంటుందయ్యా’ అన్నాడు. అలా భీష్ముడంతటి వాడు స్వయంగా శ్రీకృష్ణుడిని ‘జగదాచార్యా!’ అని సంబోధించాడు. (ఉషశ్రీ భారతం నుంచి)

జగద్గురువు, జగదోద్ధారకుడు, జగదాచార్యుడు, గీతాచార్యుడు... ఎన్ని నామాలతో స్మరించినా తనివి తీరదు. దశావతారాలలో శ్రీకృష్ణుడిని మాత్రమే సంపూర్ణావతారంగా, మిగిలిన అవతారాలను అంశావతారాలుగా వివరించారు. కృష్ణస్తు భగవాన్ స్వయమ్... కృష్ణుడు స్వయంగా భగవంతుడు... అని శ్రీకృష్ణుని స్తుతించారు.

కురుక్షేత్ర యుద్ధం కురుపాండవుల మధ్య జరిగింది. ఆవలి పక్షంలో ఉన్న కురు, గురు వృద్ధులను చూసిన అర్జునుడికి వైరాగ్యంతో చేతిలో గాండీవం జారిపోతోంది, నన్ను పెంచి పెద్ద చేసిన తాతలను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సంహరించలేను, నేను యుద్ధం చేయలేను’ అన్నాడు. నవ్వురాజిల్లెడు మోముతో శ్రీకృష్ణపరమాత్ముడు భగవద్గీత ప్రబోధించాడు. అర్జునుడు కర్తవ్యం తెలుసుకున్నాడు. చేసేవాడు, చేయించేవాడు అన్నీ ఆ పరమాత్ముడేనని అవగతం చేసుకున్నాడు. అంతే! గాండీవం అందుకున్నాడు. శత్రు సంహారం చేశాడు. లోకాలకు శాంతి చేకూర్చాడు. ఇదంతా అర్జునుడు చేసినది కాదు. జగద్గురువు శ్రీకృష్ణుడు నడిపించాడు. సాక్షాత్తూ పరమాత్ముడు భగవంతుడై, భగవంతుడు శ్రీకృష్ణుడై మానవజాతి సంక్షేమానికి ఉపకరించేలా సమగ్రమైన మార్గదర్శక సూత్రాలను ‘భగవద్గీత’ గా అందించి జగద్గురువయ్యాడు.



### గురువంటే...

గురువు త్రిమూర్త్యాత్మకంగా ఉండాలి. శిష్యులలోని అజ్ఞానాన్ని పోగొట్టి, నడిపించే శక్తి కలిగి ఉన్నవాడు గురువు. అజ్ఞానమనే చీకటిని పారద్రోలగలిగేవాడు గురువు అని శాస్త్రం చెబుతోంది. తన సందేశం ద్వారా మొత్తం ప్రపంచాన్ని నడిపించగలిగినవాడిని జగద్గురువు అంటారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీతతో ఆయన జగద్గురువయ్యాడు.

– డా. పాలపర్తి శ్యామలానందప్రసాద్

శ్రీకృష్ణుని పేరులోనే ఆకర్షణ ఉంది. కర్షతి ఇతి కృష్ణ... ఆకర్షించేవాడని అర్థం. శ్రీకృష్ణునిలాగే, భగవద్గీత కూడా అందరినీ ఆకర్షిస్తూనే ఉంటుంది. మానవజాతిని శాసిస్తూనే ఉంటుంది. ఆ శాసనాన్ని భగవంతుడు తియ్యగా గానం చేశాడు. కఠినమైన పాఠాన్ని శిష్యులకు సులభంగా అర్థమయ్యేలా చెప్పగలిగాడు. గురువులకే గురువైన శ్రీకృష్ణుడు జగద్గురువయ్యాడు.

ఉపనిషత్తుల సారమే భగవద్గీత. మానవజాతికి మానవ ధర్మాలను బోధించిన సరళమైన సమగ్ర గ్రంథం. భక్తి జ్ఞాన వైరాగ్యాలను, వ్యక్తిత్వ వికాసానికి కావలసిన ధైర్యాన్ని, మానసిక స్థైర్యాన్ని, కార్యశీలతను కేవలం 700 శ్లోకాలలో చెప్పాడు. కాల ప్రాంతాలకు అతీతంగా అందరికీ ఎక్కడైనా పనికొచ్చేలా మార్గనిర్దేశం చేశాడు. శ్రీకృష్ణుడు బోధించిన అంశాలు సర్వకాల సర్వావస్థలలో సర్వ మానవాళికీ ఆచరణయోగ్యంగా ఉంటాయి కనుకనే ఆయన జగద్గురువయ్యాడు.

‘మానవజాతికి పిరికితనం పనికిరాదు. హృదయ దౌర్బల్యాల వల్ల ఏమీ సాధించలేం’ అని ఉపదేశించాడు. ఒక పని చేసేటప్పుడు ఆందోళన పడకుండా, ఫలితం కోసం ఆశపడకుండా, పనిని శ్రద్ధగా ఆచరిస్తే సత్ఫలితాలొస్తాయని చెబుతూ, ‘కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన...’ అన్నాడు. ‘‘మనసులో చెలరేగే కోరికలను అక్కడే అణగదొక్కి ఆత్మయందే అన్నిటినీ అనుభవించగలవాడు స్థితప్రజ్ఞుడు. క్లేశాలకు కుంగడు, సుఖాలు మీదపడినా లొంగడు. భయం, క్రోధం, రాగం అనేవాటిని దరిచేరనివ్వడు’’ అన్నాడు. అత్యాశతో సమాజాన్ని పీడించకుండా, సుఖదుఃఖాలను సమానంగా భావించాలి... అంటూ అన్ని మతాలు, అన్నిప్రాంతాల వారికి సందేశం ఇచ్చాడు. అందువల్లే ఆయన జగద్గురువయ్యాడు.

లోకంలో జనసామాన్యం తమ కంటె ఉత్తములైన వారినే అనుసరిస్తారు. ముల్లోకాలలో చెయ్యవలసింది యేదీ లేకపోయినా, వాంఛించేది లేకపోయినా జ్ఞానులు నిరంతరం కర్మ చేస్తూనే ఉండాలి. కర్తవ్యం నిర్వర్తించకపోతే సోమరులవుతారు. దానివల్ల లోకనాశం తప్పదు. జ్ఞానులు కర్మ చేస్తూ అజ్ఞానులకు మార్గదర్శకులు కావాలని బోధించి జగద్గురువయ్యాడు.

జ్ఞానబోధ చేస్తూ, ‘‘ఎన్ని పాపాలనైనా జ్ఞానం నశింపచేస్తుంది. పాపనాశన విధానం తెలుసుకోవడం కోసమే గురు శుశ్రూష చేయాలి’’ అని గురువు ఔన్నత్యాన్ని బోధించి జగద్గురువయ్యాడు. ఒక్క భగవద్గీత చేత పట్టుకుని స్వామి వివేకానంద ప్రపంచమంతా పర్యటించాడు. విద్యారణ్యులు విజయనగర సామ్రాజ్యం స్థాపించాడు.

యశోదా నందనుడైన చిన్ని శిశువుకి, దేవకీ సుతుడైన జగద్గురువుకి వందనమ్!!!

– డా. పురాణపండ వైజయంతి

### భగవద్గీతలోని కొన్ని శ్లోకాల అర్థాలు...

- కర్మ చెయ్యని వాని కంటె కర్మ చేసే వాడే ఉత్తముడు
- జ్ఞానికి ఈ లోకంలో భేద దృష్టి లేదు. విద్యతో వినయ సంపత్తితో భూషితుడై విద్వాంసుడు ఎలా కనిపిస్తాడో అలానే ఆవునీ, ఏనుగునీ, కుక్కనీ, కుక్క మాంసం తినేవానినీ చూస్తాడు
- దొరికిన దానితో తృప్తిగా జీవిస్తూ జీవయాత్ర నడుపుతూ, నిందలకు కుంగకుండా, పొగడ్తలకు గర్వపడకుండా స్థిరచిత్తంతో ఉండేవాడు ప్రీతి కలిగించే భక్తుడు
- ఆత్మస్తుతి, ఆడంబరం, హింస దరి చేరరాదు. ఓరిమి, సౌమ్య స్వభావం, సద్గురుసేవ, శుచి, నిగ్రహం, విరాగం అవసరం
- కామక్రోధలోభాలు మూడూ నరక ద్వారాలే. అందుకే వీటిని జయించాలి. అప్పుడు శ్రేయోమార్గం ప్రాప్తిస్తుంది
- కర్మలన్నిటిలోనూ దోషం ఉన్నది. పొగ లేని నిప్పు ఉండదు. పొగను చూసి దూరం పోతే అగ్ని లభించదు కదా.



సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
24-8-2019




# పెరుమాళ్లపురం గారెల రుచే వేరయా...



**వింటే భారతం వినాలి తింటే గారెలే తినాలన్నారు పెద్దలు. అయితే తింటే పెరుమాళ్లపురం బెల్లంపాకం గారెలే తినాలి అన్నట్టుగా తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి పొందాయి పాకం గారెలు. తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం కోన ప్రాంతం సమీపిస్తుండగానే పెరుమాళ్లపురం బెల్లం పాకం గారెల ఘుమఘుమలు పట్టి లాగేస్తుం టాయి. తెలుగు సంప్రదాయ వంటకాల్లో బూరెలకు, గారెలకు ఒక ఆదరణ ఉంది. పూర్వం బూరెలు, బెల్లంగారెలే పెళ్లివారి విందులో ఉండేవి. అత్తారింటికి అల్లుడు వచ్చాడంటే బెల్లం గారెలతో స్వాగతం పలికేవారు. ఇప్పటికీ నైవేద్యాలలో, విందు భోజనాల్లోనూ బెల్లం పాకం గారెలదే మొదటి స్థానం. నోరూరించే ఈ పాకం గారెను ఇలా నోట్లో వేసుకోగానే అలా కరిగిపోతాయి. ఆహా! ఆ మధురానుభూతే వేరు. ఓ హోటల్‌లో సాయం సమ యంలో యాదృచ్ఛికంగా వేసిన బెల్లం గారెలకు డెబ్బై ఏళ్ల చరిత్ర ఉందంటే ఆశ్చర్యంగా ఉంది కదూ.**

### ఇదీ అసలు కథ

తూర్పుగోదావరిజిల్లా సముద్ర తీరప్రాంతంలో తొండంగి మండలం పెరుమాళ్లపురం గ్రామానికి చెందిన పేరూరి కన్నయ్య, అప్పయ్యమ్మ దంపతులు 1940 కాలంలో పెరుమాళ్లపురంలో అప్పట్లో పుంత రోడ్డుగా ఉన్న రహదారిలో చిన్న కాకా హోటల్ నడి పేవారు. ఉదయం పూట ఇడ్లీ, సాయంత్రం పకోడి వేసేవారు. ఎప్పుడూ పకోడీలేనా అని అక్కడివారు అనడంతో అప్పయ్యమ్మ మినప్పప్పు రుబ్బి ఆ పిండితో గారెలు వేసి, బెల్లం పాకంలో వేసి వండటం ప్రారంభించింది. అవి ఎంతో రుచిగా ఉండటంతో అప్పయ్యమ్మ బెల్లంపాకం గారెలకు క్రమంగా మంచి పేరు వచ్చింది. ప్రతిరోజూ సాయంత్రం అయ్యేసరికి పాకం గారెల అమ్మకం జోరుగా సాగేది. అప్పట్లో అణాకు నాలుగు గారెలు అమ్మేవారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అప్పయ్యమ్మ హోటల్ నిర్వ హణతోనే ఇద్దరు కుమారులు, కుమార్తెలను పెంచి పెద్ద చేసింది. అమ్మాయికి వివాహం కూడా చేసింది. ఆ తరవాత నుంచి అప్పయ్యమ్మకు కుమారులైన సత్యనారాయణ, సూర్యనారాయణలు సహాయపడే వారు. శుభకార్యాలకు ఆర్డర్లు వస్తే ఇంటిల్లిపాదీ కష్ట పడేవారు. పెద్దవారు గతించడంతో ప్రస్తుతం చిన్న కుమారుడు సూర్యనారాయణ తన కుమారుడితో కలిసి బెల్లం పాకం గారెలు వ్యాపారం కొనసాగిస్తు న్నారు. నిత్యం హోటల్‌లో అమ్మడంతోపాటు శుభ కార్యాలకు అర్డర్లు వస్తే వండి పంపిస్తున్నారు. నాయ నమ్మ ప్రారంభించిన బెల్లం పాకం గారెలను నేటికీ నాణ్యత తగ్గకుండా తండ్రి సూర్యనారాయణ, మన మడు రాంబాబులు షాపును నిర్వహిస్తున్నారు. పెరు మాళ్లపురం పాకం గారెలకు ప్రసిద్ధిగాంచడంతో ఇటీ వల కాలంలో వీరితోపాటు స్థానికంగా మరో రెండు కుటుంబాల వారు గారెలు వండటం ప్రారంభించి స్వయం ఉపాధి పొందుతున్నారు. కాగా అప్ప య్యమ్మ శతాధిక వృద్ధురాలిగా 105 ఏళ్ల వయ స్సులో 2019 జూలైలో కాలం చేశారు.

### రోజుకి 1000 నుంచి 1200 గారెల అమ్మకం

కిలో మినపగుళ్లు రుబ్బగా వచ్చిన పిండి నూనెలో వేయిస్తే 150 వరకూ గారెలు తయారౌతాయి. ఈ గారెలకు నాలుగు నుంచి ఐదు కిలోల బెల్లం పాకం సిద్ధం చేస్తారు. అప్పయ్యమ్మ తమ హోట ల్‌లో పాకం గారెల వ్యాపారం చేయడం ప్రారంభించేనాటికి కిలో మినప్పప్పు రూపాయిన్నర ఉండేదని, బెల్లం కిలో అర్ధరూపాయి ఉండేదని గతం లోకి అనుభవాలను పంచుకుంటారు. పాకం గారె లను ప్రతీరోజూ సాయంత్రం హోటల్‌లో వేడివేడిగా వండి అమ్ముతారు. గతంలో సాధారణ రోజుల్లో ఐదొందలకు పైగా అమ్మేవారు. ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో నిత్యం 1000 – 1200 గారెలు తయారు చేసి అమ్ముతున్నారు.

### పేటెంట్ హక్కుల కోసం ప్రయత్నిస్తున్నాను...


పేరూరి అప్పయ్యమ్మ

మా నాయనమ్మ డెబ్బై ఏళ్ల క్రితం నుంచి బెల్లం పాకం గారెలు వండి అమ్మడం ప్రారంభించింది. వృద్ధురాలు కావడంతో పాకం గారెల తయారీ నా తండ్రి సహకా రంతో కొన్నాళ్లు మేమంతా నిర్వహించాం. ఆయన కూడా వృద్ధుడు కావడంతో పూర్తిగా గారెల తయారీని నేనే నిర్వహిస్తున్నాను. బెల్లం పాకం గారెలకు పేటెంట్ హక్కులతో పాటు, జియోగ్రాఫి కల్ గుర్తింపు సాధిం చేందుకు ప్రయత్నిస్తు న్నాను.



– పేరూరి రాంబాబు,
(పేరూరి అప్పయ్యమ్మ మనమడు)

### రుచి చూసిన ప్రముఖులు...

దీర్ఘకాలం నుంచి పేరూరి అప్పయ్యమ్మ వేసిన బెల్లం పాకం గారెలు కోనసీమ ప్రాంతంలో పేరొంద డంతో ఎవరైనా ప్రముఖులు ఈ ప్రాంతానికి వస్తే పెరుమాళ్లపురం బెల్లం గారెలను రుచి చూపించే వారు. సినీనటులు జమున, నందమూరి తారక రామారావు, చిరంజీవి, ఇంకా పలువురు సినీ, రాజ కీయప్రముఖులు రుచి చూశారు. ఉభయగోదావరి జిల్లాలకు ఎవరైనా ప్రముఖులు వస్తే ఆత్రేయపురం పూతరేకులు, తాపేశ్వరం మడత కాజా, కాకినాడ గొట్టం కాజాతో పాటు పెరుమాళ్లపురం బెల్లం పాకం గారెలు తీసుకెళ్లి రుచి చూపించడం ఆనవాయితీగా మారిపోయింది.

### సామాజిక మాధ్యమాల రాకతో పెరిగిన డిమాండ్

పెరుమాళ్లపురం పాకం గారెలకు ఉభయగోదా వరి జిల్లాలతోపాటు ఇతర తెలుగు ప్రాంతాలలో కూడా ప్రాచుర్యం పొందాయి. ఇటీవలి కాలంలో వాట్సాప్, యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగడంతో శుభ కార్యాలకు అర్డర్లు ఎక్కువయ్యాయని నిర్వాహకుడు పేరూరి రాంబాబు అంటున్నారు.

– పోతుల జోగేష్,
తొండంగి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

---




## పనీర్ పాయసం

**కావలసినవి:** చిక్కటి పాలు – 3 కప్పులు; పనీర్ తురుము – అర కప్పు; పంచదార – 6 టేబుల్ స్పూన్లు; ఏలకుల పొడి – ఒక టీ స్పూను; బాదం పప్పులు – 15 (సన్నగా తరగాలి); పిస్తా పప్పులు – 15 (సన్నగా తరగాలి); జీడి పప్పులు – 15 (చిన్న చిన్న ముక్కలు చేయాలి); కుంకుమ పువ్వు – కొద్దిగా; రోజ్ వాటర్ – ఒకటిన్నర టీ స్పూన్లు.

**తయారీ:** ● మందపాటి పాత్రలో పాలు పోసి స్టౌ మీద ఉంచి సన్న మంట మీద పాలను మరిగించాలి ● బాగా మరిగిన తరవాత పంచదార వేసి కలిపి ఐదు నిమిషాలుపాటు మరిగించాలి ● డ్రైఫ్రూట్స్ తరుగులు వేసి బాగా కలిపాక, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు వేసి అన్నీ కలిసేలా బాగా కలియ బెట్టాలి ● కుంకుమపువ్వు వేయడంతో అందమైన రంగులోకి మారుతుంది ● ఆ తరవాత పనీర్ తురుము వేసి కలపాలి ● పనీర్ బాగా ఉడికే వరకు కలుపుతుండాలి ● బాగా ఉడికినట్లు అనిపించాక రోజ్ వాటర్ జత చేసి మరోమారు కలపాలి ● కుంకుమ పువ్వు వల్ల మంచి రంగు, రోజ్ వాటర్ వల్ల సువా సన వస్తుంది ● పనీర్ పాయసాన్ని వేడి వేడిగా కాని, చల్లగా కాని తీసుకోవచ్చు ● పనీర్ పాయసాన్ని సర్వ్ చేసే ముందు పాత్రలో చిటికెడు కుంకుమ పువ్వు లేదా డ్రై ఫ్రూట్స్ తరుగు లేదా గులాబీ రేకలు వేస్తే కంటికి ఇంపుగా ఉంటుంది.




## సాథ్ పడీ పూరీ

**కావలసినవి:** మైదా పిండి – రెండున్నర కప్పులు; ఉప్పు – తగినంత; నూనె – 2 టేబుల్ స్పూన్లు; నీళ్లు – తగినంత; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

**పేస్ట్ కోసం:** బియ్యప్పిండి – అర కప్పు; నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు

**తయారీ:** ● ముందుగా ఒక పాత్రలో మైదా పిండి, ఉప్పు, రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి తగినన్ని నీళ్లు జత చేస్తూ పరాఠాల పిండిలా కలుపుకుని అర గంట సేపు పక్కన ఉంచాలి ● మరొక పాత్రలో అర కప్పు బియ్యప్పిండి, రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి పిండిని ముద్దలా చేసుకోవాలి (నీళ్లు పోయకూడదు) ● మైదాపిండిని పద్నాలుగు సమాన భాగాలుగా చేసి ఒక్కో ఉండను చపాతీలా ఒత్తాలి ● ముందుగా ఒక చపాతీ మీద బియ్యప్పిండి, నెయ్యి కలిపిన ముద్దను కొద్దిగా పూసి ఆ పైన మరో చపాతీ ఉంచాలి ● ఈ విధంగా మొత్తం ఏడు చపాతీ లను ఒకదాని మీద ఒకటి ఉంచాక ఏడవ చపాతీ మీద కూడా బియ్యప్పిండి ముద్ద పూసి నెమ్మదిగా ఆ ఏడు చపాతీలను రోల్ చేయాలి ● చాకుతో గుండ్రంగా ముక్కలు కట్ చేయాలి. ఒక్కో ముక్కను జాగ్రత్తగా అప్పడాల కర్రతో ఒత్తాలి ● బాణలిలో నూనె కాగాక వీటిని ఒక్కొక్కటిగా నూనెలో వేసి రెండు వైపులా బంగారు వర్ణం వచ్చేవరకు వేయించి తీసేయాలి.




## బాదాం కుల్ఫీ

**కావలసినవి:** పాలు – 4 కప్పులు; ఏలకులు – 5; పంచదార – పావు కప్పు; కార్న్ ఫ్లోర్ – ఒక టీ స్పూను; బాదం పప్పులు – 10; బ్రెడ్ – ఒక స్లైస్.

**తయారీ:** ● ఏలకుల తొక్క తీసి పొడి చేసి వాడుకునే వరకు గాలిచొరని డబ్బాలో ఉంచాలి ● బాదం పప్పులను చిన్నచిన్న ముక్కలుగా చేసి పక్కన ఉంచాలి ● బాదం పప్పుల తొక్క తీయకుండా ఉంచితే, కుల్ఫీ తినే టప్పుడు రుచిగా ఉంటుంది ● అలాగే కుల్ఫీ తయారయ్యాక చూడటానికి కూడా అందంగా ఉంటుంది ● బ్రెడ్ స్లైస్ అంచులు వేరు చేసి, బ్రెడ్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసి పక్కన ఉంచాలి ● ఇప్పుడు కుల్ఫీ తయారుచేయడం ప్రారంభించాలి ● నాలుగు కప్పుల పాల నుంచి అర కప్పు పాలు వేరు చేసి పక్కన ఉంచాలి ● మందంగా ఉన్న పాత్రను స్టౌ మీద ఉంచి, మిగిలిన మూడున్నర కప్పుల పాలు అందులో పోసి సన్నని మంట మీద పాలను మరి గించాలి ● మూడున్నర కప్పుల పాలు ఒకటిన్నర కప్పుల పరిమాణంలోకి వచ్చేవరకు మరిగించాలి ● పాలు మరీ చిక్కబడిపోతే రెండున్నర కప్పుల పరి మాణం వచ్చినా పరవాలేదు ● మిక్సీ జార్‌లో బ్రెడ్ ముక్కలు, కార్న్ ఫ్లోర్, అర కప్పు పాలు వేసి అన్నీ కలిసి మెత్తగా ముద్దలా అయ్యేవరకు సుమారు రెండు నిమిషాలపాటు మిక్సీ పట్టాలి ● పాలు బాగా చిక్కబడిన తరవాత మిక్సీ పట్టిన పాల ముద్దను వేసి ఆపకుండా కలుపుతుండాలి ● లేదంటే అడుగు అంటి మాడు వాసన వస్తుంది ● ఈ మిశ్రమం బాగా చిక్కబడ్డాక పంచదార జత చేసి మరోమారు కలియబెట్టాలి ● పంచదార వేయగానే పాలు పల్చబడతాయి ● అందువల్ల పాలు మళ్లీ గట్టిపడేవరకు కలుపుతూ ఉడికించాలి ● బాగా గట్టిపడ్డాక స్టౌ మీద నుంచి దింపేయాలి ● ముందుగా తయారు చేసి ఉంచుకున్న ఏలకుల పొడి, డ్రైఫ్రూట్స్ తరుగు వేసి కలపాలి ● బాగా చల్లబడ్డాక, కుల్ఫీ మౌల్డ్స్‌లోకి ఈ మిశ్రమం వేసి మూత పెట్టి, డీప్ ఫ్రీజర్‌లో ఆరు గంటలపాటు ఉంచి తీసేయాలి ● మౌల్డ్‌లో నుంచి కుల్ఫీని జాగ్రత్తగా బయటకు తీసి చల్లగా అందించాలి.




## ధనియా పంజీరీ

**కావలసినవి:** ధనియాల పొడి – ఒక కప్పు; పంచదార పొడి – ఒక కప్పు; మఖనీ – ఒక కప్పు (తామర గింజ లు); ఉడికించిన కొబ్బరి తరుగు – అర కప్పు; నెయ్యి – పావు కప్పు; జీడి పప్పులు – 10; బాదం పప్పులు – 10; చిరోంజీ – 2 టేబుల్ స్పూన్లు; ఏలకులు – 4 (చిన్నవి).

**తయారీ:** ● ముందుగా డ్రై ఫ్రూట్స్‌ను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి ● మఖనీలని చాకుతో చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి ● స్టౌ మీద బాణలి ఉంచి వేడిచేయాలి ● బాగా వేడిగా అయిన తరవాత మనం తీసుకున్న నేతిలో సగ భాగాన్ని బాణలిలో వేయాలి ● నెయ్యి బాగా కరిగిన తరవాత మఖనీ ముక్కలను వేసి కరకరలాడే వరకు వేయించాలి ● మంటను బాగా తగ్గించి, మఖనీ లను బంగారు రంగులోకి వచ్చేవరకు కలపాలి ● వాటిని వేరే పాత్ర లోకి తీసుకోవాలి ● ఆ తరవాత కొబ్బరి తురుము వేసి రంగుమారే వరకు వేయించి మరో పాత్రలోకి తీసుకోవాలి ● ఆ తరవాత డ్రైఫ్రూట్స్ వేసి ఒక నిమిషం పాటు వేయించి మరో పాత్రలోకి తీసుకోవాలి ● ఇప్పుడు మిగతా నెయ్యి వేసి కరిగాక ధని యాల పొడి వేసి వేయించాలి ● ఆపకుండా కలుపుతుం డాలి ● మంచి వాసన వచ్చేవరకు వేయించాలి ● ధనియాల పొడి బదులు ధనియాలు కూడా వాడు కోవచ్చు ● ధనియాల పొడిని మరో పాత్రలోకి తీసుకోవాలి ● ఇప్పుడు ఒక పెద్దపాత్రలో ధనియాల పొడి, పంచదార పొడి, కొబ్బరి తురుము, డ్రైఫ్రూట్స్, ఏలకుల పొడి, చిరోంజీ వేసి కలపాలి ● ఇది పొడిగా ఉంటుంది ● మఖనీలను చేతితో మెత్తగా నలపాలి ● ఆ పొడిని కూడా జతచేసి మరో మారు కలపాలి ● మఖనీ బదులు మెలన్ గింజలు కూడా వేసుకోవచ్చు.

---




### ఆర్తి

మూడో నంబర్ ప్లాట్‌పారమ్ మీద ఒక మూల ఒక యువతి మెలకువలాంటి నిద్రలో ఉంది. రెండేళ్ల పిల్లవాడు ఆమె పరుచుకున్న కొంగు పై నుంచి చల్లని నేల మీదకు జారిపోయాడు. గత రెండు రోజులుగా ఆమెకు ఒంట్లో బాగా లేదు. ఒక్క రూపాయి కూడా సంపాదించ లేకపోతోంది.

ఆమెకు పెళ్లి చేసిన తరువాత తండ్రి చనిపో యాడు.

భర్త ఏదో గొడవల్లో పోలీసు కాల్పుల్లో మర ణించాడు.

దుండగుల చేతిలో ఇల్లు కూడా తగలబడిపో యింది. నిండు చూలాలుగా పారిపోయి వచ్చింది. తననీ, తన కడుపులోని బిడ్డను కాపాడుకుంది. ఆమె వయసు పాతికా ముప్పై మధ్య ఉంటాయి. కాని యాభై పైబడిన స్త్రీలా తయారయ్యింది.

శరణార్థుల కుటుంబా నికి చెందిన ఆమె కన్నీటి కథ (బెంగాలి మూలం: దీపెందు దాస్)లో చదవండి.

### మనిషి రూపాలు

స్టీరింగ్ మీద బరువుగా వాలి పోయినట్లు కూర్చున్న డ్రైవరు ఉన్న ట్టుండి వికృతంగా నవ్వాడు. జరిగి నదానికి సంతోషపడుతున్నట్లుగా ఉంది అతడి వ్యవహారం. చురు కైన రెండు కళ్లు చీకట్లో మెరుస్తు న్నాయి.

''ఆడు సంపదల్చుకుంటే పూర్తిగా సంపేయాల'' అన్నాడు అతడు కోపంగా మొహం పెట్టి. కోపానికి అతని కళ్లు పెద్దవయ్యా యి....

మనిషి రూపాలను లోతుగా తరచి చూపే కథ 'రేపటి ఫన్‌డే'లో చదవండి.



### గోవిందం భజ మూఢమతే

అజ్ఞానం ఎప్పుడు మొదలైందో ఎవరూ చెప్పలేరు. అజ్ఞానం వల్లనే అవివేకం. దేహాభిమానం.

చిత్తవృత్తుల చేత రూపొందే కర్మలే జీవుణ్ణి శరీరం పొందేలా పురికొల్పి దుఃఖానికి గురిచేస్తున్నా యి. మానవుణ్ణి కోరికల పుట్టగా తయారుచేస్తున్నా యి.

కోరికలే దుఃఖానికి మూలమా?

గోవిందం భజ మూఢమతే (శంకరాచార్యుల జీవితచరిత్ర)లో చదవండి.

*ఇంకా...*
*భారతదేశ ప్రతీక: బాబూ రాజేంద్రప్రసాద్ (ధ్రువతారలు), చాపల్యం తెచ్చిన చేటు (పురానీతి), కొత్త కల్లు కొట్టు (కిర్ర్...ర్!), క్రాస్ ఓవర్ స్టైల్ క్రాప్‌టాప్ (లేడీస్ టైలర్), మదనా సుందరీ (పాట తత్త్వం), తెలుగు జాతీ యాల పరిచ యం.. మిమ్మల్ని ఆకట్టు కునే మరెన్నో శీర్షి కలు రేపటి ఫన్‌డేలో చదవండి.*



---

## తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

**న్యాయస్థానంలో** సాగుతున్న విషయంలో విజయానికి గట్టి అవకాశముంది. అయితే విలువైన జీవితకాలం కాస్తా ఎప్పటికప్పుడు దూరం దూరం జరిగిపోతూ ఇతమిత్థమైన నిర్ణయం ఇంకా రాని కారణంగా ఏం కాబోతోందో? ఏ నిర్ణయాన్ని తీసుకోవలసి ఉందో? రాబోయే కాలానికి ప్రణాళిక ఏమిటో... అనేదంతా అగమ్యగోచరంగా ఉంటుంది ఓ పక్క.

ఆర్థికంగా క్రమంగా కుదుటపడుతున్న కారణంగా కుటుంబ నేపథ్యంలో వచ్చిన కష్టాలూ ఎదుర్కొన్న క్లిష్ట సంఘటనలూ మీకు ఏమాత్రమూ గుర్తుకు రావు. మంచి అను భవం కూడా వచ్చినట్లుగా భావిస్తారు. అయితే సంతానానికి చదువు విషయంలో కొంత వెనుకబాటుతనం వచ్చే అవకాశముంది గనక కొంత మనోఘర్షణ కలగవచ్చు.

సంతానాన్ని మీ వద్దే పెంచుకుంటూ ఉన్న పక్షంలో కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది కాబట్టి ఉద్యోగరీత్యా సంతానం తలిదండ్రులూ ఉండే చోటుకే రావడం కోసం ప్రయత్నాలని ప్రారంభిస్తారు. తల్లి/ తండ్రి అనేవాళ్లు సంతానానికి దూరంగా గాని ఉన్న పక్షంలో సంతానపు ప్రవర్తనలో మార్పుని ఎప్పటి కప్పుడు గమనించుకుంటూ ఉండడం అవశ్యం.

వృద్ధులైన తల్లి/తండ్రి ఆరోగ్యంలో కొంత మార్పు కనిపిస్తూ ఉండే అవకాశముంది. తేలికపాటి ఆరోగ్య పరీక్షలు మంచిది. వీలయినంతవరకూ అస్త్ర సన్యాసం చేసి ఉండడం మంచిది.

ఇతరుల ద్రవ్యాన్ని పొందాలనే దురుద్దేశం ఉండవచ్చు. దానికోసం తపన పడడం, రాలేదే అనే చింతతో ఉండడం మంచిది ఏమాత్రమూ కాదు. సుఖమయ జీవితానికి దుఃఖాన్ని పులుముకుంటున్నట్లే. గమనించి మానుకోండి పరద్రవ్యాసక్తిని.

**లౌకిక పరిహారం:** మీకున్నదానితో తృప్తి పడండి. అధర్మార్జనపట్ల ఆసక్తి వద్దు.
**అలౌకిక పరిహారం:** కృష్ణాష్టమి సందర్భంగా చిన్న పిల్లలకు జున్నుని పంచండి.

## ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

**ఉ**ద్యోగం, వృత్తి, వ్యాపారమనే వాటిని మీరెంతో కాలం నుండి చేస్తున్నప్పటికీ సమయ నియమపాలనమనేది ఇంకా మీకు అలవడి ఉండకపోవచ్చు. ఈ కారణంగా ఓ చిన్న ఇబ్బందిని ఎదుర్కొనే అవకాశముంది కాబట్టి ఈ వారంలో మాత్రమే సమయ నియ మాన్ని పాటించడం కాకుండా ఆ నియమాన్ని గట్టిగా పాటించి తీరాల్సిందే! అనే దృఢాభి ప్రాయానికి రండి. దెబ్బ తగిలాక వైద్యం చేయించుకోవడం కంటె ముందే జాగ్రతపడడం మంచిది. దూర భార ప్రయాణాలని మిత్రుల జన్మదినాల కోసం, బంధువుల ఇళ్లలో ఉత్స వాల కోసమంటూ చేయకండి. శారీరకమైన చిన్న అనారోగ్యం – ముఖ్యంగా కీళ్ల పట్టుల్లో చిన్న తేడాలూ అలాగే మడమలూ నడుమూ వంటి ప్రదేశాల్లో బెణుకునొప్పులూ వంటివి వచ్చి ఉండడం లేదా వచ్చే అవకాశాలున్న కారణంగా వ్యాధుల వైపుగా శరీరాన్ని పరిగెత్తేలా చేయడం ఎంత మంచిది? ప్రయాణాలని తక్కువ చేయండి. ఉద్యోగపు ఒత్తిడీ వ్యాపారంలో మానసిక చింతా వృత్తిలో గట్టి పోటీ ఉండి తీరుతుంది ప్రస్తుత గ్రహస్థితి కారణంగా. ఆ కారణంగా తీవ్ర ఆలోచనలని చేస్తూ కాలం సహక రించక – సకాలంలో భోజనం సకాలంలో నిద్రా మీకు కలిసొచ్చినట్లూ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు కలిసొచ్చి నట్లూ మీదే విజయం అయినట్లూ భావిస్తారు గాని శారీరక ఆరోగ్యాన్ని నష్టపరుచుకుని సంపాదించి, ఆ ద్రవ్యాన్ని వైద్యులకి పెట్టాల్సి వస్తుందనే తీరులో ఆలోచించుకోండి. మన సంపాదనని మన కుటుంబ సభ్యులు కదా అనుభవించాలి. యోచన చేసుకోండి. కార్మికులకి నాయకునిగా, ఉద్యోగులకి ప్రతినిధిగా ఉండ వలసిందిగా ప్రోత్సాహాలూ ఒత్తిడులూ రావచ్చు. ఓ దశలో మీకూ ఆనందమన్పించవచ్చు. అది పూర్తిగా ప్రమాదకరం. వద్దు వద్దు.

**లౌకిక పరిహారం:** ఓ సంస్థకో కొంతమందికో ప్రతినిధిగా ఉంటూ సమస్యా పరిష్కారాలకి ప్రయత్నిం చడం మానుకోండి. ఎవరికీ నాయకత్వం వహించవద్దు.
**అలౌకిక పరిహారం:** కృష్ణాష్టమి సందర్భంగా పిల్లలందరికీ కృష్ణ కథని అర్థమయ్యేలా చెప్పండి.

## కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

**వ్యా**పారాభివృద్ధికోసం ఎవరెవరి దగ్గర రుణాలని తీసుకున్నారో, వాటన్నింటినీ క్రమంగా తీర్చే ప్రణాళికని వేసుకోవడం, రుణదాతలని సమావేశపరిచి మీరు తీర్చే విధానాన్ని విడమరిచి చెప్పడం మంచిది. మీరు క్రమంగా వ్యాపారాన్ని విదేశాలక్కూడ విస్తరింప జేసే ఆలోచనలతో ఉంటూ రుణదాతలతో సంప్రదింపుల్లేకుండా ఉన్న కార ణంగా కొంత వ్యతిరేకత వాళ్లలో పెరిగి ఉండచ్చు. పరిస్థితిని సరిచేసుకోండి. వాగ్దానా లని చేయద్దు. నిజంగా చేయగలపనినైనా 'చేసే అవకాశముంది. చేయగలనని అను కుంటున్నా'ననే తీరుగా మాట్లాడండి తప్ప హామీలనీయద్దు. వివాహాలకి సంబంధిం చిన ప్రయత్నాలని కుటుంబంలోని వారి విషయంలో చేయదలిస్తే ప్రతి విషయాన్నీ కూలంకషంగా చర్చించుకున్న మీదటే – అంటే – వివాహాన్ని చేసుకునే ఉద్దేశ్యముందా? ఎలాంటి వ్యక్తి? ఎవరినైనా చేసుకోవాలనే ఊహ ఇంతకుముందే ఉందా? – వంటి వాటిని గమనించి మాత్రమే ఆ ప్రయత్నా లకి దిగండి. సంతానానికి విద్యలో మంచి ప్రావీణ్యం లభిస్తుంది. వాళ్ల ప్రవర్తన కూడ చక్కగా ఉండే కార ణంగా మనశ్శాంతితో ఉండగలుగుతారు. మెడ నడుము మోకాళ్లు మడమలు వంటి సంధిభాగాల్లో నొప్పులు వచ్చే అవకాశముంది కాబట్టి వీలయినంత విశ్రాంతిని ఆ భాగాలకి ఈయడం మంచిది. ఔషధ సేవ కంటె ముందు జాగ్రత మంచిది. వ్యవసాయదారులైన పక్షంలో పెట్టుబడులకి ఎక్కువగా వ్యయం చేయవలసి రావచ్చు. అలాగే వ్యాపారులైన పక్షంలో వ్యాపారస్థలానికి తగిన మరమ్మతులూ చేయవలసి రావచ్చు. కొంత ఆర్థికమైన పెట్టుబడిన పెట్టవలసిన కారణంగానూ, అది సద్ వ్యయమే (అభివృద్ధి కోసం చేసే ఖర్చు) అయిన కారణంగానూ ఆనందంగానే ఉన్నా తాత్కాలికమైన ఆర్థిక మాంద్యానికి గురికావచ్చు. వీలైనంత తక్కువ మాట్లాడుతూ ఉండండి. రుణాలని మాట తప్పకుండా తీర్చే ప్రయత్నంలో ఉండండి.

**లౌకిక పరిహారం:** రుణాలని తీర్చే ప్రణాళికని పటిష్ఠం చేసుకోండి. మాట తప్పకండి.
**అలౌకిక పరిహారం:** కృష్ణాష్టమి సందర్భంగా పిల్లలతో కృష్ణునికి పూజని చేయించండి.

## వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

**ఏ**ది ఎలా ఎప్పుడు జరిగితే అలాగే జరగనీ! ఆ పరిస్థితిని ఆనందకరంగా ఆహ్వానిద్దాం! అనే తీరు వైరాగ్య దృక్పథం బాగా వచ్చేసి ఉండచ్చు మీకు. నిజంగా ఆ మనోధైర్యం ఉన్న పక్షంలో ఆటుపోటులు మిమ్మల్ని ఏమీ చేయ(లే)వు ప్రస్తుత దశలో. దాదాపు 6 సంవత్సరాలుగా శని ప్రభావానికి కిందూ మీదూ పడుతున్న మీకు మంచిరోజులు రాబోతున్నాయి. కొంత లోతుగా ఆలోచిస్తే మీ సంతానాన్ని కూడా మీరు చూసుకునే వీలు ఉండి ఉండకపోవచ్చు అవతలివారి పట్టుదల కారణంగా. తట్టుకోక తప్పదు దశా ప్రభావం వల్ల. పర స్త్రీ/ పుర పురుష సంబంధాలు ఏమాత్రమూ మంచివి కావని గ్రహించి, మీకు మీరు ఒకటికి రెండు మార్లు ఆ విషయాన్ని గురించి ఆలోచించుకుని, కుటుంబాలెన్నో మిమ్మల్ని మీరు తోవలో పెట్టుకోండి. లేనిపక్షంలో పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లవుతుంది. ఆ మీదట చింతించి ప్రయోజనం లేదు. పరిస్థితులు కారాగారం దాకా కూడా వెళ్లచ్చు. చేస్తున్న లేదా ఎంచుకున్న ఉద్యోగంలో పని ఒత్తిడి ఊహించిన దానికంటె మరింతగా ఉండే కారణంగా మీ కుటుంబాన్ని గురించి ఆలోచించుకునేందుక్కూడా సమయం చిక్కక పోవచ్చు. ఉద్యోగపు స్థిరత్వం కోసం కొత్త చదువుని కూడా చదవ వలసిన అవసరం రావచ్చు. ఓ దశలో ఈ ఉద్యోగం నుండి మరో ఉద్యోగానికి మారడమే మంచిదనే తలంపుకి వచ్చే అవకాశముంది కూడా. అయితే ప్రస్తుత దశలో ఉద్యోగపు మార్పు మంచిది కాదు– సాధ్యం కాదు కూడా. అనుభవించడమే చేయగల పని.

నూతనమైన ఇంటినీ పొలాన్నీ లేదా రెంటినీ సమకూర్చుకోగలుగుతారు. నిలవ చేసుకున్న దానితో మంచి సౌకర్యాలని అనుభవించడం కోసం తగిన ప్రణాళికల్ని మీదైన శైలిలో వేసుకుంటారు. ఇల్లంతా పటి ష్ఠంగా ఉన్నా ప్రధాన ద్వారం లేనట్టుగా జీవిత కష్టం కారణంగా నిరాశతో ఉంటారు.

**లౌకిక పరిహారం:** ఏది ఎలా జరిగితే అది మీ మంచికేనన్న ధోరణిలోనే ఉండండి.
**అలౌకిక పరిహారం:** కృష్ణాష్టమి సందర్భంగా పిల్లలతో మంచి ఆటల్ని ఆడించండి ఓ రోజున.

## మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

**ఎ**ప్పుడో నాటి మొక్క ఇప్పటికి అక్కరకు వచ్చి పువ్వుల్నీ పిందెల్నీ కాయల్నీ కాసి మొత్తా నికి రుచికరమైన ఫలాలని అందించినట్టుగా, గతంలో ఎప్పుడో కొందరికి మీరు చేసిన మేలు మీకు విశేష సహాయానికి తోడ్పడుతుంది. మానసికమైన ధైర్యాన్ని కలుగజేస్తుంది. దాదాపుగా ఇక మీకు వివాహమే కాదనుకున్న నిర్ణయానికి వచ్చేసిన కాలంలో అనూ హ్యంగా వివాహ ప్రయత్నం నెరవేరుతుంది. ఎంత ఆదాయం వస్తుందో అంతకి సరి పడిన వ్యయం దాదాపుగా సిద్ధంగా ఉండచ్చు కాబట్టి వ్యయాన్ని కొంత అదుపులో ఉంచుకోవడం అవసరం. ఆదాయం అంతే ఉంటుంది. అది మన చేతిలో లేదు గాని వ్యయమనేది మన చేతిలో ఉండేదేగా! గమనించుకోండి. ఎక్కువగా బంధుమిత్రులకి ఆడంబరం అట్టహాసం చేస్తూ ఖర్చు చేసినంతకాలం పొగిడినవాళ్లే ఒక్క రూపాయిని రుణంగా అడిగితే చాలు.. వాళ్ల నిజరూపాన్ని చూపించేస్తారు. మీకు మానసికంగా తీవ్ర నిరుత్సాహాన్ని కలగజే సేస్తారు. జాగ్రత! ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని పన్నులనీ – అలాగే ప్రభుత్వానికి చూపవలసిన అన్ని లెక్క లనీ – సమర్పించాల్సిన పత్రాలనీ సకాలంలో చేసుకోవడం మంచిది. ప్రస్తుత దశ అంత గొప్పగా లేని కార ణంగా జరిమానా రూపంలో ఎక్కువ మొత్తాన్ని చెల్లిస్తూ తీవ్ర ఆర్థిక మాంద్యానికి లోను కావచ్చు. ఇటు చెల్లిం చక తప్పదు. అటు మానసికమైన దిగులునీ పడచ్చు. 'ఎందుకంత చేసుకోవాలి?' అని ముందుకి ముందే జాగ్ర తపడండి. నిండుకుండా పాడికుండా వంటి ఈ ఉద్యోగం నుండి మరో ఉద్యోగానికి మారుదామనే ఆలోచనని పూర్తిగా విరమించుకోండి. 'తెలిసిన దయ్యం కంటె తెలియని పిశాచం మంచి'దనే ఊహతో ఉండకండి. సొమ్ముని జీతంగా ఇచ్చే సంస్థలన్నీ కఠినంగానే వ్యవహరిస్తాయి. మానసిక బాధని కలిగిస్తూనే ఉంటాయి. సున్నితమైన హృదయాన్ని దెబ్బకొడుతూనే ఉంటాయి. అది సర్వసాధారణమని అనుకోండి.

**లౌకిక పరిహారం:** ఈ ఉద్యోగం మానేస్తే లభించబోయే ఉద్యోగం ఇంతకంటె గొప్పదని అనుకోకండి.
**అలౌకిక పరిహారం:** కృష్ణాష్టమి సందర్భంగా పిల్లలకి కృష్ణవేషాలని వేసి వినోదించేలా చేయండి.

## మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

**కొ**త్తగా మరో వ్యాపారాన్ని చేసే ఆలోచనలో భాగంగా భాగస్వాముల కోసం వెదు కుతూ ఉండచ్చు. అయితే వ్యాపారాన్ని సొంతంగానే చేసుకునే ఆలోచనే మంచిది. తగి నంత పెట్టుబడి లేని పక్షంలో భాగస్వాములని రుణదాతలుగా మార్చుకుంటూ వారి నుండి రుణాన్ని తీసుకోవడం మంచిది. ఎంత అవసరమో అంతకంటె ఎక్కువ సొమ్ముని తీసుకోవద్దు. సంతానపు ప్రవర్తనా దాంతో పాటు విద్యలో అభివృద్ధీ అలాగే మంచి కళాశాలా ప్రవేశం వంటివన్నీ నెరవేరుతాయి. అయితే వాళ్ల ఆరోగ్య విష యంలో శ్రద్ధని వహించక తప్పదు. ముఖ్యంగా స్త్రీ సంతానమయ్యాంటే తగిన వైద్యాన్ని చేయించండి. దంతాలూ ఉదరాన్ని గురించిన జాగ్రత తప్పనిసరి. పిత్రార్జి తంగా వచ్చిన గృహాన్ని విక్రయించే ఆలోచనలో ఉండచ్చు. అది మంచి మూల్యానికే వెళ్లే అవకాశముంది. అయితే రాతకోతలతో కాలక్షేపం చేయడం కాకుండా ఒక్కసారిగా ధనాన్నిచ్చి కొను గోలు చేసేవారికోసం ప్రయత్నాన్ని చేస్తే ఫలించవచ్చు. అది మీకు మనస్తాపాన్ని కల్గించేదిగా కాకపోవచ్చు. ఒకసారంటూ ఒప్పందపు పత్రాలని (అగ్రిమెంట్) రాసుకున్న పక్షంలో ఆలస్యం అయ్యే అవకాశం ఎందుకో కన్పిస్తోంది. చిల్లర వ్యాపారాలకంటె గుత్త వ్యాపారులకి (హోల్‌సేల్) మంచి లాభాలొచ్చే అవకాశముంది. అయితే వచ్చిన వస్తువుని వచ్చినట్టుగా స్వల్పలాభంతో నెట్టెయ్యడం మంచిది తప్ప, అత్యాశతో దాన్ని నిల వచేసుకుని ఎంతో మొత్తానికి కలల్ని కంటూ కూచోడం సరికాదు. ఇంట్లో శుభకార్యం జరిగే అవకాశముంది. బంధుమిత్రుల రాకపోకలు జరిగే సూచనలూ ఉన్నాయి. ముఖ్యంగా సొంత ఊళ్లో ఉన్న స్థిరమైన ఆస్తుల ధరలు అనూహ్యంగా పెరిగి ఉన్న కారణంగా ఆర్థికమాంద్యాన్ని గురించి చింత లేకుండా గడపగలుగు తారు. కష్టాలంటూ ఏమీ లేవు. ఏవైనా రాబోతున్నాయంటే దానికి అత్యాశే కారణమని భావించండి.

**లౌకిక పరిహారం:** అత్యాశకి పోకండి. వ్యవహారాలని సత్వరం పరిష్కరించుకోండి. సాగదీతలు వద్దు.
**అలౌకిక పరిహారం:** కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి ఉత్సవాన్ని సామూహికంగా జరుపుకోండి.

epaper.sakshi.com

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ
శనివారం 24-8-2019

# యువ రాక్షసుడు

సినిమా సినిమాకు లుక్స్ మార్చే హీరోల్లో తమిళ నటుడు ధనుష్ ఒకరు. ఒకే సినిమాలో విభిన్నమైన పాత్రల్లో కనిపిస్తుంటారు. ప్రస్తుతం ధనుష్ 'అసురన్' (రాక్షసుడు అని



● ధనుష్

అర్థం) అనే సినిమా చేస్తున్నారు. వెట్రిమారన్ దర్శకుడు. గతంలో వీరి కాంబినేషన్‌లో 'పొల్లాదవన్, ఆడుకళం, వడ చెన్నై' సినిమాలు వచ్చాయి. 'అసురన్' సినిమాలో ధనుష్ సెకండ్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ సినిమాలో రెండు విభిన్న గెటప్స్‌లో ధనుష్ కనిపిస్తారు. యంగ్ ఏజ్‌లో లుక్ ఒకటి. ఓల్డ్ ఏజ్ లుక్ మరోటి. వృద్ధుడిగా ఉన్న లుక్‌ను ఇంతకుముందే రిలీజ్ చేసేశారు. ఆ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు రిలీజ్ చేసిన యంగ్ లుక్ కూడా బాగుందంటున్నారు. 'వేక్కై' అనే తమిళ నవల ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న విడుదల కానుంది.



● ఎన్టీఆర్

# బల్గేరియా వెళ్లారయా

బల్గేరియా వెళ్లింది 'ఆర్ఆర్ఆర్' బృందం. నెక్ట్స్ మూడు నాలుగు వారాలు అక్కడే మకాం. ఓ పెద్ద యాక్షన్ సీన్ చిత్రీకరించుకుని రావడం ప్లాన్. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లు హీరోలుగా తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం 'ఆర్ఆర్ఆర్'. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. చరణ్‌కు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ ఆలియా భట్ నటిస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్' కొత్త షెడ్యూల్ బల్గేరియాలో మొదలైంది. ఈ షెడ్యూల్‌లో కేవలం ఎన్టీఆర్ మాత్రమే పాల్గొంటారని సమాచారం. చిత్రబృందం ఆల్రెడీ గురువారం బల్గేరియా బయలుదేరింది. ఈ నాలుగు వారాల షెడ్యూల్‌లో ఓ పెద్ద యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేశారు రాజమౌళి. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూలై 31న రిలీజ్ కానుంది.

# యాక్షన్ రాజా

ఓ రాజకీయ నాయకుడితో గొడవ పడ్డారంట రవితేజ. దీంతో వారిద్దరి మధ్య వైరం మొదలైంది. ఆ నెక్ట్స్ ఆ రాజకీయ నాయకుడు వేసిన స్కెచ్‌కి దీటుగా ఓ యాక్షన్ రిప్లై ఇచ్చారట రవితేజ. రాజకీయ నాయకుడితో రవితేజ గొడవ 'డిస్కోరాజా' సినిమా కోసమే. ఆ గొడవకి కారణం ఏంటి? అనే విషయం తెలుసుకోవాలంటే మాత్రం కొంత సమయం వేచి ఉండక తప్పదు. రవితేజ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'డిస్కో రాజా'. ఈ సినిమాలో పాయల్ రాజ్‌పుత్, నభా నటేష్, తాన్యా హోప్ కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని తెలిసింది. ఇందులో రవితేజ డ్యూయల్ రోల్ చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు.



● రవితేజ

# విద్యావంతురాలు

విద్యాబాలన్ ఈ మధ్య వరుసగా విద్యావంతురాలి పాత్రల్లోనే కనిపిస్తున్నారు. 'మిషన్ మంగళ్'లో ఇస్రో శాస్త్రవేత్తగా కనిపించిన విద్యా, ప్రస్తుతం 'హ్యూమన్ కంప్యూటర్' అనే పేరు పొందిన గణిత ప్రావీణురాలు శకుంతలా దేవి బయోపిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. అను మీనన్ దర్శకురాలు. ఈ సినిమాలో తన లుక్ గురించి విద్యాబాలన్ మాట్లాడుతూ– ''ఈ పాత్రలో బాబ్డ్ హెయిర్ కట్‌లో కనిపిస్తాను. నా సౌతిండియన్ ఫేస్ కట్ ఈ మ్యాథ్స్ జీనియస్‌కు బాగా మ్యాచ్ అవుతుందనుకుంటున్నాను. శకుంతలగారి 20 ఏళ్ల నుంచి వృద్ధాప్యం వయసు వరకు అన్ని లుక్స్‌లో కనిపిస్తాను'' అన్నారు. ఇదే కాకుండా ఇందిరాగాంధీ బయోపిక్‌లోనూ నటిస్తున్నారు విద్యా.



● విద్యా బాలన్



● ఐరా ఖాన్

# ఆమిర్ కూతురు డైరెక్షన్‌లో...

ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోషూట్ ఫొటోలతో తరచూ వార్తల్లో ఉంటుంటారు బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ కూతురు ఐరా ఖాన్. ఈ స్టార్ కిడ్ త్వరలో నటిగా కెమెరా ముందుకు రాబోతుందన్న వార్తలు కూడా వచ్చాయి. అయితే ఐరా డైరెక్షన్ దిశగా అడుగులు వేస్తున్నట్లున్నారు. ఇంత చిన్న వయసులో డైరెక్షన్ వంటి పెద్ద బాధ్యతను ఐరాకు అప్పజెప్పింది ఎవరా? అనే ఆలోచన చేయవద్దు. ఎందుకుంటే ఐరా డైరెక్ట్ చేయబోయేది ఫీచర్ ఫిల్మ్‌ని కాదు. ఓ నాటకానికి దర్శకత్వ బాధ్యతలు చేపట్టబోతున్నారు. గ్రీక్ ట్రాజిడీ డ్రామా 'మేడియా'ను డైరెక్ట్ చేయబోతున్నారు ఐరా. ''ఒరిజినల్ 431 బీసీ కాలానికి చెందినది. నా ప్రజెంటేషన్‌లో కొన్ని మార్పులు ఉంటాయని చెప్పగలను. ఏమో భవిష్యత్‌లో సినిమాను కూడా డైరెక్ట్ చేస్తానేమో ఇప్పుడే చెప్పలేను'' అని ఐరా ఖాన్ చెప్పుకొచ్చారు. దేశంలోని ప్రముఖ నగరాల్లో ఈ డ్రామా ప్రీమియర్‌ను డిసెంబర్‌లో ప్రదర్శించాలని ప్లాన్ చేస్తున్నారట.

# పోలీసుల చేత ఫోన్లు చేయించారు

**- అడివి శేష్**

''నన్ను థ్రిల్లింగ్ స్టార్, బడ్జెట్ స్టార్ అంటున్నారు. అవేమీ వద్దు. పూల దండలు, పొగడ్తలు అవసరం లేదు. ఎప్పటికీ మంచి సినిమాల శేష్‌గా ప్రేక్షకులు నన్ను గుర్తు పెట్టుకుంటే చాలు'' అన్నారు అడివి శేష్. వెంకట్ రామ్‌జీ దర్శకత్వంలో అడివి శేష్, రెజీనా, నవీన్ చంద్ర ముఖ్య తారాగణంగా తెరకెక్కిన చిత్రం 'ఎవరు'. పీవీపీ పతాకంపై పెరల్ వి. పొట్లూరి, పరమ్ వి. పొట్లూరి, కెవిన్ అన్నే నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదలైంది. సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చిత్రబృందం పేర్కొంది. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడివి శేష్ మాట్లాడుతూ– ''కుర్రాడు కాలిఫోర్నియా నుంచి వచ్చాడు. ఇంగ్లీష్ టాకింగ్, వాకింగ్ బాగుంది. ఇక్కడ సినిమాలు చేస్తూ అక్కడ సౌకర్యవంతమైన జీవితం లీడ్ చేస్తుంటాడని నా గురించి మొదట్లో అనుకుని ఉంటారు. కానీ అలాంటిది ఏం లేదు. మాది అక్కడ మిడిల్ క్లాస్ ఫ్యామిలీయే. మా నాన్నగారు హోటల్ మేనేజర్‌గా చేశారు. మా అమ్మగారు వెయిట్రస్‌గా చేశారు. నాకూ కృష్ణానగర్ కష్టాలు ఉన్నాయి. 'పంజా' తర్వాత కూడా అవి తగ్గలేదు. ఆ సినిమా తర్వాత విలన్‌గా నీకు ఫాలోయింగ్ వచ్చింది. హీరోగా ట్రై చేయమన్నారు. ఆ సమయంలో 'కిస్' సినిమా చేశాను. మ్యాట్నీ షో టైమ్‌కి ఓ డిస్ట్రిబ్యూటర్ ఫోన్ చేసి రెండు మూడు కోట్లు పోతాయన్నాడు. నా జేబులో పది రూపాయలు కూడా లేని పరిస్థితి. అప్పులు ఇచ్చిన వారు కొందరు పోలీసుల చేత ఫోన్లు చేయించారు. సినిమా నిలబడితేనే అందరూ మాట్లాడతారు. నా సినిమా నిలబడాలని కోరుకుంటాను. ఎందుకంటే మరోసారి నేను పోలీస్ స్టేషన్‌లో నిలబడను. 'ఎవరు' సక్సెస్ తర్వాత 48 గంటల్లో ఆరుగురు నిర్మాతలు ఫోన్ చేసి 'కథ ఉందా? నీపై నమ్మకం ఉంది' అన్నారు. ఆ నమ్మకం కోసమే కష్టపడుతున్నాను. డబ్బు లేనప్పుడు కూడా నన్ను నమ్మింది రచయిత అబ్బూరి రవిగారే. నా బ్యాక్‌గ్రౌండ్ ఆయనే. నాపై నమ్మకం ఉంచిన పీవీపీ గారికి థ్యాంక్స్'' అన్నారు. ''అవుట్‌పుట్ ప్రేక్షకులకు నచ్చేలా రావడానికి మాలో మేం గొడవలు పడ్డాం. ఫైనల్‌గా సినిమా గెలిచింది. ఈగోల కన్నా సినిమా చాలా పెద్దది. శేష్ ఇంకా మంచి సినిమాలు చేయాలి. రామ్‌జీ తన చుట్టూ ఉన్నవారిని సంతోషంగా ఉంచుతాడు. 'ఎవరు' లైబ్రరీ ఫిల్మ్ వంటిది'' అన్నారు అబ్బూరి రవి. ''శేష్ ఆల్రెడీ రెండు హిట్స్ (క్షణం, గూఢచారి)తో ఉన్నాడు. ఏం చేయాలా? అనుకున్నా. 'ఏం చేసినా నమ్మకంతో చేయి' అన్న అబ్బూరి రవిగారి మాటలు నాకు సహకరించాయి. మా సినిమాకు కో డైరెక్టర్ లేడు. మా ఏడీ టీమ్ సుధీర్, సూర్య, మనీషా, దివ్య బాగా కష్టపడ్డారు. నాకు కృష్ణానగర్ కష్టాలు లేవు. నా ఫ్యామిలీ నన్ను బాగా సపోర్ట్ చేస్తోంది. నా స్నేహితులే నా ఎమోషనల్ సపోర్ట్'' అన్నారు వెంకట్ రామ్‌జీ. ''థ్రిల్లింగ్ స్టార్ అనేది శేష్‌కు కరెక్ట్‌గా సరిపోతుందనిపిస్తుంది. ఈ సినిమాను పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు థ్యాంక్స్'' అన్నారు రెజీనా. నటులు సాయి, శశి, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్, డీఓపీ వంశీ పచ్చిపులుసు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత కేకే, భాను మాట్లాడారు.



● కేకే, రెజీనా, అడివి శేష్, వెంకట్ రామ్‌జీ

# మళ్లీ తల్లి కాబోతున్నారు

కొన్ని రోజులుగా కంగ్రాచులేషన్ మెసేజ్‌లు, ఫోన్లతో బిజీ బిజీగా ఉన్నారు స్నేహ. రెండోసారి తల్లి కానుండటమే అందుకు కారణం. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మరోసారి తల్లి కాబోతున్నట్టు ప్రకటించారు స్నేహ. తమిళ నటుడు ప్రసన్న, స్నేహ 'అచ్చముండు అచ్చముండు' సినిమా షూటింగ్ సమయంలో ప్రేమలో పడ్డారు. 2012లో వివాహం చేసుకున్న ఈ జంటకు విహాన్ అనే నాలుగేళ్ళ బాబు కూడా ఉన్నాడు.



● స్నేహ

# భారతీయుడిగా అది నా బాధ్యత

ఈ ఏడాది ఫిబ్రవరిలో పాకిస్తాన్‌లో జరిగిన బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ సంఘటనలు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌ను పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్ బృందం అరెస్టు చేయడం, తర్వాత పాకిస్తాన్ అతన్ని విడిచిపెట్టేలా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం.. ఫైనల్‌గా అభినందన్ తిరిగి భారత్‌కు రావడం.. ఇలా అన్ని విషయాలను దేశ ప్రజలు చాలా ఆసక్తితో గమనించారు. ఇప్పుడు ఈ విషయాలనే వెండితెరపై చూపించబోతున్నారు బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్. ''బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ సంఘటనల ఆధారంగా సినిమా తీయడానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విభాగం నాకు అనుమతులు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఒక భారతీయుడిగా, దేశ భక్తుడిగా, మన ఆర్మీ బలగాల సమర్థతను ఈ సినిమా ద్వారా మరోసారి గుర్తు చేయాలనుకుంటున్నాను. పుల్వామా ఎటాక్స్, బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్ ఘటనలకు చెందిన వార్తలను నేను ఫాలో అవుతూనే ఉన్నాను. తమ ఆర్మీ, ఇంటెలిజెన్సీ ఇండస్ట్రీస్, పొలిటికల్ లీడర్స్ గురించి హాలీవుడ్ ఫిల్మ్‌మేకర్స్ గొప్పగా చెప్పుకుంటారు. మనం ఎందుకు అలా చేయకూడదు? అందుకే ఈ ప్రయత్నం'' అన్నారు వివేక్. ఈ చిత్రానికి 'బాలాకోట్: ది ట్రూ స్టోరీ' అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది చివర్లో ప్రారంభం కానుంది. హిందీ, తమిళ, హిందీ భాషల్లో వచ్చే ఏడాది ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు. ఇంకా నటీనటుల ఎంపిక జరగాల్సి ఉంది. జమ్ము కశ్మీర్, ఢిల్లీ, ఆగ్రా ప్రాంతాల్లో చిత్రీకరణ ప్లాన్ చేశారు. మరి.. ఈ సినిమాలో వివేక్ నటిస్తారా? లేక కేవలం నిర్మాతగానే వ్యవహరిస్తారా? అనేది మాత్రం తెలియాల్సి ఉంది.



● వివేక్ ఒబెరాయ్

# పగ ఎత్తు ఎంతో చూపిస్తా

''ఏ వస్తువుని కొలవడానికి అయినా ఎత్తును ప్రమాణంగా చూస్తారు. ఇప్పుడు నా పగ ఎత్తెంతో చూపిస్తాను'' అంటున్నారు రితేష్ దేశ్‌ముఖ్. 'మర్జావాన్' సినిమాలో మరుగుజ్జు పాత్రలో కనిపించనున్నారు రితేష్. 'నా ఎత్తు సంగతి తర్వాత.. నేను వేసే ఎత్తుల గురించి చూడండి' అన్నట్టు ఆయన పాత్ర ఉంటుందట. మిలాప్ జావేరి దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రా, రితేష్ దేశ్‌ముఖ్ ముఖ్యపాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'మర్జావాన్'. రకుల్‌ప్రీత్ సింగ్, తారా సుతారియా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇందులో రితేష్ మూడు అడుగుల ఎత్తు ఉండే విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్స్‌ను శుక్రవారం విడుదల చేశారు. నవంబర్ 22న ఈ చిత్రం రిలీజ్ కానుంది. గతంలో ఈ కాంబినేషన్‌లో (మిలాప్– సిద్ధార్థ్ – రితేష్) 'ఏక్ విలన్' సినిమా వచ్చింది.



● రితేష్ దేశ్‌ముఖ్

# శిక్షణ ముగిసింది

స్టంట్స్ చేయడానికి శిక్షణ పూర్తి చేసుకున్నారు శ్రుతీ హాసన్. ఇక వాటిని స్క్రీన్ మీద చూపించడమే ఆలస్యం అంటున్నారామె. 'ట్రెడ్‌స్టోన్' అనే అమెరికన్ టీవీ సిరీస్‌లో యాక్ట్ చేయనున్నారు శ్రుతీ. తన పాత్రకు సంబంధించి చాలా యాక్షన్ సన్నివేశాలు చేయాల్సి ఉంటుందట. దానికోసం కొంత కాలంగా హంగేరీలోని బుడాపెస్ట్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. ట్రైనింగ్ పూర్తికావడంతో షూటింగ్‌కు రెడీ అయ్యారు. ''చాలా ఏళ్ల తర్వాత నాలో శక్తిని మళ్లీ బయటకు తీసుకు వచ్చారు నా ట్రైనర్ జిల్వీ. తనతో ట్రైనింగ్ చాలా సరదాగా సాగింది'' అని పేర్కొన్నారు శ్రుతీ. ఈ షూటింగ్‌లో జాయిన్ అవడానికి తైవాన్ వెళ్లారు శ్రుతీ. ఈ సిరీస్‌లో పగలంతా వెయిట్రెస్‌గా పని చేస్తూ రాత్రి హత్యలు చేసే వ్యక్తి పాత్రలో శ్రుతీ కనిపిస్తారు.



● శ్రుతీహాసన్

# రచ్చ మళ్లీ మొదలవుతుంది

'బావమరదలు' చిత్రం ఫేమ్ మోహన్ కృష్ణ హీరోగా కిషోర్ బాబు దర్శకత్వంలో సింగులూరి మోహన్ రావు నిర్మించిన చిత్రం 'గ్యాంగ్ లీడర్'. 'మళ్ళీ మొదలవుతుంది రచ్చ' అనేది ఉపశీర్షిక. హరిణి రెడ్డి కథానాయిక. కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ ఈ సినిమాను సమర్పిస్తున్నారు. గురువారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు స్వామి నాయుడు, మెగా అభిమాని మోహన్ కృష్ణ ఈ సినిమా టీజర్‌ను విడుదలచేశారు. సీహెచ్ రవికిషోర్ బాబు మాట్లాడుతూ– ''సినిమా షూటింగ్ దాదాపు పూర్తయింది. చిరంజీవిగారి సూపర్ హిట్ సినిమా టైటిల్ కావడం వల్ల రాజీ పడకుండా తెరకెక్కిస్తున్నాం. త్వరలోనే సినిమాని విడుదల చేస్తాం'' అన్నారు. ''స్వతహాగా చిరంజీవిగారి అభిమానినైన నేను ఆయన సూపర్ హిట్ సినిమా 'గ్యాంగ్‌లీడర్' టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా. మెగా అభిమానులను అలరించేలా టీజర్, సినిమా ఉంటుంది'' అన్నారు.



● మోహన్ కృష్ణ, హరిణి

# ఏం జరుగుతుంది?

తనిష్క్ రెడ్డి, ఎలక్సియస్ జంటగా రామకృష్ణ వెంప దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దర్పణం'. శ్రీనంద ఆర్ట్స్ పతాకంపై క్రాంతి కిరణ్ వెల్లంకి నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. రామకృష్ణ వెంప మాట్లాడుతూ– ''థ్రిల్లర్ జోనర్‌లో ఇటీవల వచ్చిన సినిమాలు విజయం సాధించాయి. వాటి తరహాలోనే క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జోనర్‌లో మా సినిమా తెరకెక్కింది. చివరి నిమిషం వరకు ఏం జరుగుతుందా? అని సస్పెన్స్‌ని క్రియేట్ చేస్తూ ఆద్యంతం ప్రేక్షకులను అలరిస్తుంది. క్రాంతి కిరణ్‌గారి సహకారం మర్చిపోలేనిది'' అన్నారు. క్రాంతి కిరణ్ వెల్లంకి మాట్లాడుతూ– ''ఇప్పటివరకూ వచ్చిన థ్రిల్లర్ సినిమాలకు మించి మా చిత్రంలో మంచి కథాంశం ఉంది. రామకృష్ణ మేకింగ్ మా చిత్రానికి మంచి అసెట్ అవుతుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కి విశేష స్పందన లభిస్తోంది. సినిమా విజయంపై నమ్మకంగా ఉన్నాం'' అన్నారు.



● తనిష్క్, ఎలక్సియస్



తొలి గేమ్‌లో భారీ ఆధిక్యం ఇవ్వడంతో కోలుకోలేకపోయాను. రెండో గేమ్‌లో తీవ్రంగా పోరాడాను. ఇక మూడో గేమ్ కూడా హోరాహోరీగానే సాగింది. కీలక సమయాల్లో నిగ్రహం కోల్పోకుండా ఆడి విజయాన్ని అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది. నేడు జరిగే సెమీఫైనల్లో మరోసారి నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శిస్తాను. - పీవీ సింధు

“సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసుకున్నందుకు చాలా అద్భుతంగా అనిపిస్తోంది. కెంటో మొమోటాతో నేడు జరిగే సెమీస్‌పై పూర్తి దృష్టి సారిస్తా. ప్రపంచ నంబర్‌వన్ మొమోటాను ఓడించాలంటే అంతసులువు కాదు. ఆద్యంతం అతను ఒత్తిడిలో ఉండేలా చూడాలి. ఈ మ్యాచ్‌లోనూ నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శిస్తా. తుది ఫలితం ఎలా ఉంటుందో చూద్దాం. - సాయిప్రణీత్

# సింధు సాయి చరిత్ర

**ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సెమీస్ చేరిన తెలుగు తేజాలు**
- పురుషుల సింగిల్స్‌లో 36 ఏళ్ల పతక నిరీక్షణకు తెరదించిన సాయిప్రణీత్
- మెగా ఈవెంట్ చరిత్రలో ఐదో పతకంతో రికార్డు పుస్తకాల్లోకి సింధు



ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్‌లో అత్యధికంగా ఐదు పతకాలు నెగ్గిన రికార్డు చైనా ప్లేయర్ జాంగ్ నింగ్ (స్వర్ణం, 2 రజతాలు, 2 కాంస్యాలు) పేరిట ఉంది. తాజా ప్రదర్శనతో సింధు ఈ రికార్డును సమం చేసింది.

కల కాదు నిజమే. నమ్మశక్యంకానీ రీతిలో... కళ్లు చెదిరే ప్రదర్శనతో... ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ఒకేరోజు ఇద్దరు తెలుగు తేజాలు పూసర్ల వెంకట (పీవీ) సింధు, భమిడిపాటి సాయిప్రణీత్ గర్జించారు. కొన్నేళ్లుగా అంతర్జాతీయ టోర్నీల్లో తనకు కొరకరాని కొయ్యగా మారిన ప్రపంచ రెండో ర్యాంకర్ తై జు యింగ్‌ను సింధు మట్టికరిపించగా... ప్రపంచ నాలుగో ర్యాంకర్ జొనాథన్ క్రిస్టీని బోల్తా కొట్టించిన సాయిప్రణీత్ అందరి అంచనాలను తారుమారు చేసి సెమీఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. సెమీఫైనల్ చేరడంతో సింధు, సాయిప్రణీత్‌లకు కనీసం కాంస్య పతకాలు ఖాయమయ్యాయి. దాంతో 42 ఏళ్ల ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ చరిత్రలో తొలిసారి భారత్ ఖాతాలో మహిళల సింగిల్స్, పురుషుల సింగిల్స్‌లో పతకాలు చేరనున్నాయి. 1983 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత దిగ్గజ క్రీడాకారుడు ప్రకాశ్ పదుకొనే కాంస్యం సాధించాక... పురుషుల సింగిల్స్‌లో భారత్‌కు మళ్లీ పతకం అందించనున్న ప్లేయర్‌గా సాయిప్రణీత్ చరిత్ర లిఖించాడు.

**బాసెల్ (స్విట్జర్లాండ్):** కొడితే కుంభ స్థలం కొట్టాలి. ఈ విషయాన్ని భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, సాయిప్రణీత్ నిజం చేసి చూపించారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తమకంటే మెరుగైన ర్యాంక్ ఉన్న క్రీడాకారులపై అద్వితీయ విజయాలు సాధించారు. ఈ ఏడాది అంతర్జాతీయ టోర్నీల్లో భారత అగ్రశ్రేణి క్రీడాకారుల నిరాశాజనక ప్రదర్శనను అందరూ మర్చిపోయేలా చేశారు. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఐదో ర్యాంకర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి పీవీ సింధు 71 నిమిషాల్లో 12–21, 23–21, 21–19తో రెండో ర్యాంకర్ తై జు యింగ్ (చైనీస్ తైపీ)పై నెగ్గగా... పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 19వ ర్యాంకర్, తెలంగాణ ప్లేయర్ సాయిప్రణీత్ 51 నిమిషాల్లో 24–22, 21–14తో నాలుగో ర్యాంకర్ జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)ను మట్టికరిపించాడు.

**వెనుకంజలో ఉన్నా...**

ఈ మ్యాచ్‌కంటే ముందు తై జు యింగ్‌తో ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన సింధు... తొలి గేమ్ తర్వాత ఈసారి కూడా తన ఖాతాలో మరో ఓటమి వేసుకుంటుందనిపించింది. తొలి గేమ్‌ను సులువుగా సమర్పించుకున్న సింధు... రెండో గేమ్‌లో 5–8తో వెనుకంజ లో ఉంది. ఈ కీలక సమయంలో సంయమనం కోల్పోకుండా ఆడిన సింధు వరుసగా ఐదు పాయింట్లు గెలిచి 10–8తో ఆధిక్యంలోకొచ్చింది. అయితే తై జు యింగ్ కూడా పట్టుదలతో ఆడటంతో ఐదుసార్లు స్కోర్లు సమమయ్యాయి. స్కోరు 21–21 వద్ద సింధు చక్కటి రిటర్న్ షాట్, ఆ తర్వాత క్రాస్ కోర్టు షాట్‌లతో వరుసగా రెండు పాయింట్లు గెలిచి గేమ్‌ను దక్కించుకుంది. నిర్ణాయక మూడో గేమ్ ఆరంభంలోనూ సింధు తడబడింది. 4–8తో వెనుకబడింది. అయితే ఈసారి సింధు అద్భుతంగా పుంజుకుంది. స్కోరును 14–14 వద్ద సమం చేశాక ఇద్దరూ ప్రతీ పాయింట్ కోసం నువ్వా నేనా అన్నట్లు పోరాడారు. స్కోరు 19–19 వద్ద ఉన్నపుడు సింధు స్మాష్ షాట్‌తో ఒక పాయింట్ సాధించగా... ఆ తర్వాత తై జు యింగ్ కొట్టిన రిటర్న్ షాట్ బయటకు వెళ్లడంతో సింధు విజయం ఖాయమైంది.

**సూపర్ సాయి...**

ప్రిక్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో ర్యాంకర్ జిన్‌టింగ్ (ఇండోనేసియా)ను ఓడించిన సాయిప్రణీత్ క్వార్టర్ ఫైనల్లోనూ అదే జోరు కనబరిచాడు. సుదీర్ఘ ర్యాలీల్లో పైచేయి సాధించాడు. కీలకదశలో స్మాష్ షాట్‌లతో చెలరేగాడు. తొలి గేమ్ నెగ్గిన తర్వాత రెండో గేమ్‌లో సాయిప్రణీత్ మరింత దూకుడు పెంచాడు. జొనాథన్ క్రిస్టీకి తేరుకునే అవకాశం ఇవ్వకుండా మ్యాచ్‌ను ముగించాడు.



**1** ప్రపంచ సీనియర్, జూనియర్ చాంపియన్‌షిప్‌లలో పతకాలు నెగ్గిన తొలి భారతీయ ప్లేయర్ సాయిప్రణీత్. 2010 ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్‌లో సాయిప్రణీత్ కాంస్యం గెలిచాడు.

**2** ఒకే ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు రెండు పతకాలు రావడం ఇది రెండోసారి. 2017లో సింధు, సైనా రజత, కాంస్య పతకాలు నెగ్గారు.

**నేడు జరిగే సెమీఫైనల్స్‌లో వరల్డ్ నంబర్‌వన్ కెంటో మొమోటా (జపాన్)తో సాయిప్రణీత్... ప్రపంచ మూడో ర్యాంకర్ చెన్ యుఫె (చైనా)తో సింధు ఆడతారు. మధ్యాహ్నం గం. 2.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌–1లో ప్రత్యక్ష ప్రసారం ఉంది.**

## ‘నాడా’కు షాకిచ్చారు!

WORLD ANTI-DOPING AGENCY play true | National Dope Testing Laboratory

- ల్యాబ్‌ను సస్పెండ్ చేసిన ‘వాడా’
- నాణ్యతా ప్రమాణాలు లేవంటూ ప్రకటన

**న్యూఢిల్లీ:** భారత క్రీడాకారులకు డోపింగ్ పరీక్షలు నిర్వహించే జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) పనితీరును ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) ప్రశ్నించింది. ‘నాడా’కు చెందిన ల్యాబ్ (ఎన్‌డీటీఎల్)లో ప్రమాణాలు బాగా లేవంటూ ఆరు నెలల పాటు గుర్తింపును రద్దు చేసింది. టోక్యో ఒలింపిక్స్‌కు ఏడాది కూడా సమయం లేని నేపథ్యంలో సొంత డోపింగ్ సంస్థపై నిషేధం ‘నాడా’ను ఇబ్బంది పరిచే అంశం. ‘ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఫర్ ల్యాబొరేటరీస్ (ఐఎస్‌ఎల్) నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఈ వేదికలో సౌకర్యాలు లేవని ‘వాడా’ పరిశీలనలో తేలింది. అందుకే ఈ ల్యాబ్ గుర్తింపు రద్దు చేస్తున్నాం’ అని ‘వాడా’ ప్రకటించింది. తమ గుర్తింపు ఉన్న ల్యాబ్‌లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలో భాగంగానే ఇది జరిగినట్లు కూడా వెల్లడించింది. 20 ఆగస్టు, 2019 నుంచి ఎన్‌డీటీఎల్‌పై సస్పెన్షన్ వర్తిస్తుంది. ఇకపై అన్ని రకాల పరీక్షలు నిలిపేయాల్సిందిగా కూడా ‘వాడా’ ఆదేశించింది. అయితే శాంపిల్‌ను తీసుకునే అవకాశం మాత్రం ‘నాడా’కు ఉంది. వాటిని తాము పరీక్షించకుండా ఇతర గుర్తింపు పొందిన సంస్థకు పంపించాల్సి ఉంటుంది. తాజా చర్యపై కోర్ట్ ఆఫ్ ఆర్బిటేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్)లో 21 రోజుల్లోగా అప్పీల్ చేసుకునే అవకాశం ఎన్‌డీటీఎల్‌కు ఉంది. ఒలింపిక్ ఏడాది కావడంతో కనీసం 5000కు పైగా డోపింగ్ పరీక్షలు నిర్వహించాల్సి ఉన్న ‘నాడా’ ఇప్పుడు ఆ పరీక్షలను బయట జరిపితే భారీ మొత్తాన్ని ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**వాణిజ్య ప్రయోజనాలే కారణం!**

‘నాడా’పై సస్పెన్షన్ విధించడం పట్ల కేంద్ర క్రీడా శాఖ విస్మయం వ్యక్తం చేసింది. దీని వెనక ‘వాడా’ వాణిజ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని క్రీడా కార్యదర్శి రాధేశ్యామ్ జులనియా అన్నారు. ‘గత ఏడాది సెప్టెంబరులో ‘వాడా’ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి కొన్ని అంశాల్లో తమ అభ్యంతరాలు వ్యక్తం చేస్తే వాటిని మేం పరిష్కరించాం. అయినా సరే సస్పెన్షన్ విధించడం ఆశ్చర్యం కలిగించింది. రోగం కుదిరిపోయిన తర్వాత వారు మందు ఇస్తున్నట్లుగా ఉంది. నిజానికి ప్రపంచంలోని ఇతర ల్యాబొరేటరీలతో పోలిస్తే మన వద్ద ఖర్చు చాలా తక్కువ. దాంతో పెద్ద ఎత్తున తూర్పు ఆఫ్రికా దేశాలు శాంపిల్స్‌ను పరీక్షించేందుకు మన వద్దకు పంపిస్తున్నారు. ఇది ‘వాడా’కు నచ్చలేదు’ అని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని విషయాలు పరిశీలించిన తర్వాతే అప్పీల్ గురించి ఆలోచిస్తామని రాధేశ్యామ్ స్పష్టం చేశారు.

## గ్యారీ కిర్‌స్టెన్‌కు గుడ్‌బై

**ఆర్‌సీబీ కొత్త కోచ్‌గా కటిచ్ • ఆశిష్ నెహ్రాపైనా వేటు**



**బెంగళూరు:** ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా టైటిల్ గెలవని రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు మరోసారి సహాయక సిబ్బందిని మార్చే పనిలో పడింది. ఏరికోరి తెచ్చుకున్న ప్రముఖ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌పై వేటు వేసింది. అతనితో పాటు బౌలింగ్ కన్సల్టెంట్‌గా పని చేసిన భారత మాజీ పేసర్ ఆశిష్ నెహ్రాను కూడా తప్పించింది. 2019 ఐపీఎల్‌లో బెంగళూరు చిట్టచివరి స్థానంలో నిలిచింది. ఇప్పుడు జట్టు ప్రధాన కోచ్‌గా మాజీ ఆసీస్ ఆటగాడు సైమన్ కటిచ్‌ను ఎంచుకుంది. కటిచ్ ఇటీవలి వరకు కోల్‌కతా నైట్‌రైడర్స్ సహాయక కోచ్‌గా పని చేశాడు. ‘డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్’ పేరుతో మరో ప్రధాన బాధ్యతను కివీస్ మాజీ కోచ్ మైక్ హెసన్‌కు అప్పగించింది. ‘ఆర్‌సీబీ క్రికెట్ వ్యవహారాలు, విధాన రూపకల్పన, వ్యూహాలు, ప్రతిభాన్వేషణ తదితర అన్ని అంశాలకు హెసన్ బాధ్యత వహిస్తారు. ఆయనే టీమ్ మేనేజ్‌మెంట్‌లో ప్రధాన వ్యక్తి’ అని ఆర్‌సీబీ ప్రకటించింది. ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌కు కోచ్‌గా పని చేసిన హెసన్... ఇటీవల భారత హెడ్ కోచ్ పదవికి పోటీ పడి విఫలమయ్యాడు. గతంలో మరో ఏడాది కాంట్రాక్ట్ మిగిలి ఉన్నా సరే... వరుస వైఫల్యాల కారణంగా కిర్‌స్టెన్‌ను ఢిల్లీ డేర్‌డెవిల్స్ కూడా ఇదే తరహాలో కోచ్ పదవి నుంచి తొలగించింది.

## గావస్కర్ పిలుపునకు స్పందన

- పిల్లల ఆపరేషన్లకు రూ.85 లక్షల విరాళం
- అట్లాంటా ఎన్నారైల దాతృత్వం



అమెరికా క్రికెట్ బోర్డు డైరెక్టర్ వేణుకుమార్ రెడ్డి, భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్

**అట్లాంటా:** హృదయ సంబంధ లోపాలతో జన్మించే పేద దేశాల పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించే ‘హార్ట్ టు హార్ట్ ఫౌండేషన్’కు ప్రవాస భారతీయులు 1.2 లక్షల డాలర్ల (సుమారు రూ.85 లక్షలు) సహాయం అందించారు. ఫౌండేషన్ తరపున క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్‌కు ఈ మొత్తాన్ని అందజేశారు. అమెరికా క్రికెట్ బోర్డు డైరెక్టర్ వేణుకుమార్ రెడ్డి పీసీకే ఆధ్వర్యంలో అట్లాంటా క్రికెట్ లీగ్ నిర్వహించిన ఈ దాతృత్వ కార్యక్రమంలో పలువురు ఎన్నారైలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు. గౌతమ్ గోలి, ఫణి గుమ్మరాజు, మహేశ్ పవార్, కిరణ్ మంచికంటి, కరుణాకర్ పీసీకే తదితరులు నిధుల సేకరణలో ముఖ్య భూమిక పోషించారు. ‘హార్ట్ టు హార్ట్ విత్ సునీల్ గావస్కర్’ పేరుతో నిర్వహించిన ప్రోగ్రాంలో ఆహ్వానితులు ఉదారంగా విరాళాలు అందజేశారు. వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు సన్నీ అమెరికా పర్యటనలో ఉన్నారు. తన క్రికెట్ కెరీర్లో సాధించిన 34 టెస్టు సెంచరీలకు గుర్తుగా గావస్కర్ ఇటీవల 40,800 డాలర్లు అందజేశారు. ఒక్కో గుండె ఆపరేషన్‌కు సుమారు 1200 డాలర్లు ఖర్చవుతుంది. రెండు నెలల క్రితం ఇంగ్లండ్ లో జరిగిన ప్రపంచ కప్ క్రికెట్ పోటీల సందర్భంగా అమెరికా క్రికెట్ బోర్డు తరపున తనను మర్యాద పూర్వకంగా కలిసిన వేణు పీసీకే, ఫణి గుమ్మరాజులను నిధుల సేకరణకు సహకరించాల్సిందిగా గావస్కర్ కోరారు. అంతకు ముందే కొన్ని నగరాల్లో ఆయన పర్యటన ఖరారు కాగా అట్లాంటా సిటీని కూడా చేర్చి ఆహ్వానం పలికారు.

**ట్రంప్‌ను కలిసిన సన్నీ:** అమెరికా పర్యటనలో సునీల్ గావస్కర్ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కూడా కలిశారు. న్యూయార్క్‌లోని ట్రంప్ బెడ్‌మిన్‌స్టర్ గోల్ఫ్ కోర్సులో ఈ భేటీ జరిగినట్లు అధికారిక మీడియా వెల్లడించింది.

## మరో ముగ్గురు భాగస్వాములు

**ముంబై:** భారత క్రికెట్ జట్టు స్వదేశంలో ఆడే మ్యాచ్‌లు, ఇతర దేశవాళీ మ్యాచ్‌లకు అధికారిక వాణిజ్య భాగస్వాములుగా వ్యవహరించేందుకు మూడు సంస్థలు ముందుకొచ్చాయి. డ్రీమ్ 11, ఏసీసీ సిమెంట్ అండ్ అంబుజా సిమెంట్, హ్యుందాయ్ మోటార్స్‌తో 2019–23 మధ్య కాలానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. ఈ నాలుగేళ్లకు ఒక్కో సంస్థ రూ. 222.74 కోట్ల చొప్పున చెల్లిస్తుంది. అంటే మ్యాచ్‌కు రూ.2.59 కోట్లు బోర్డు ఖాతాలో చేరతాయి. గతంలో వచ్చిన మ్యాచ్‌కు రూ. 1.5 కోట్లతో పోలిస్తే ఇది 72 శాతం ఎక్కువ కావడం విశేషం.

## ఇంగ్లండ్ పేకమేడలా...

- తొలి ఇన్నింగ్స్‌లో 67కే ఆలౌట్
- 283 పరుగుల ఆధిక్యంలో ఆసీస్



**లీడ్స్:** ఇంగ్లండ్ చెత్త ప్రదర్శనతో కుప్పకూలింది. దీంతో యాషెస్ సిరీస్ మూడో టెస్టు రెండోరోజే ఆస్ట్రేలియా చేతిలోకొచ్చింది. శుక్రవారం ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 27.5 ఓవర్లలో 67 పరుగులకే ఆలౌటైంది. టెస్టుల్లో ఇంగ్లండ్ జట్టుకిది రెండో అత్యల్ప స్కోరు. డెన్లీ (12) ఇన్నింగ్స్‌లో టాప్‌స్కోరర్. హాజల్‌వుడ్ (5/30), కమిన్స్ (3/23), ప్యాటిన్సన్ (2/9) ఇంగ్లండ్‌ను హడలెత్తించారు. తొలి ఇన్నింగ్స్‌లో 112 పరుగుల ఆధిక్యం పొందిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 171 పరుగులు చేసింది. మొత్తం 283 పరుగుల ఆధిక్యంలో ఉంది.

**శ్రీలంక 144/6**

**కొలంబో:** శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్‌కు మళ్లీ వాన అంతరాయం కలిగించింది. ఫలితంగా శుక్రవారం 29.3 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. కివీస్ పేసర్లు బౌల్ట్ (2/33), సౌతీ (2/40) చెలరేగడంతో లంక తమ తొలి ఇన్నింగ్స్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 144 పరుగులు చేసింది.

## మనదే పైచేయి

- తొలి టెస్టులో విండీస్‌పై భారత్‌కు పట్టు
- తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 297 ఆలౌట్
- అర్ధశతకంతో రాణించిన జడేజా
- సెంచరీ అందుకోలేకపోయిన రహానే



**నార్త్‌సౌండ్ (అంటిగ్వా):** వెస్టిండీస్‌పై తొలి టెస్టులో టీమిండియా క్రమంగా పట్టు బిగిస్తోంది. ఇక్కడ జరుగుతున్న మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (112 బంతుల్లో 58; 6 ఫోర్లు, సిక్స్) అర్ధ సెంచరీ సాయంతో శుక్రవారం రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌లో 96.4 ఓవర్లలో 297 పరుగులకు ఆలౌటై గౌరవప్రద స్కోరు చేసిన భారత్... అనంతరం ప్రత్యర్థి టాపార్డర్‌ను పడగొట్టింది. టీ విరామ సమయానికి ఓపెనర్లు క్రెయిగ్ బ్రాత్‌వైట్ (14); క్యాంప్‌బెల్ (23)తో పాటు అరంగేట్ర బ్యాట్స్‌మన్ షమారా బ్రూక్స్ (11) వికెట్లు కోల్పోయిన విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లకు 82 పరుగులు చేసింది. చేతిలో ఏడు వికెట్లుండగా ఆ జట్టు మరో 215 పరుగులు వెనుకబడి ఉంది. షమీ, ఇషాంత్, జడేజా తలా ఒక వికెట్ పడగొట్టారు. టీమిండియా ఇన్నింగ్స్‌లో రహానే (81; 10 ఫోర్లు) టాప్ స్కోరర్. గురువారం ఆంధ్ర క్రికెటర్ విహారి (32; 5 ఫోర్లు)తో కలిసి జట్టు ఇన్నింగ్స్‌ను నిలిపిన అతడు సెంచరీని మాత్రం అందుకోలేకపోయాడు. ఐదో వికెట్‌కు వీరు 82 పరుగులు జత చేశారు. వర్షం కారణంగా తొలి రోజు ఆటను 68.5 ఓవర్ల వద్దే ముగించారు. ఓవర్‌నైట్ స్కోరు 203/6తో శుక్రవారం ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్... పంత్ (24) వికెట్‌ను త్వరగానే కోల్పోయింది. 207/7తో ఉన్న ఈ దశలో జట్టు 250 దాటడమే గగనం అనిపించింది. కానీ, జడేజా, ఇషాంత్ (62 బంతుల్లో 19) 8వ వికెట్‌కు 60 పరుగులు జోడించారు.

**స్కోరు వివరాలు: భారత తొలి ఇన్నింగ్స్:** రాహుల్ (సి) హోప్ (బి) చేజ్ 44; మయాంక్ (సి) హోప్ (బి) రోచ్ 5; పుజారా (సి) హోప్ (బి) రోచ్ 2; కోహ్లి (సి) బ్రూక్స్ (బి) గాబ్రియెల్ 9; రహానే (బి) గాబ్రియెల్ 81; విహారి (సి) హోప్ (బి) రోచ్ 32; పంత్ (సి) హోల్డర్ (బి) రోచ్ 24; జడేజా (సి) హోప్ (బి) హోల్డర్ 58; ఇషాంత్ (బి) గాబ్రియెల్ 19; షమీ (సి అండ్ బి) చేజ్ 0; బుమ్రా (నాటౌట్) 4; ఎక్స్‌ట్రాలు 19; **మొత్తం (96.4 ఓవర్లలో ఆలౌట్) 297. వికెట్ల పతనం:** 1–5, 2–7, 3–25, 4–93, 5–175, 6–189, 7–207, 8–267, 9–268, 10–297. **బౌలింగ్:** రోచ్ 25–6–66–4; గాబ్రియెల్ 22–5–71–3; హోల్డర్ 20.4–11–36–1; కమిన్స్ 13–1–49–0; చేజ్ 16–3–58–2.

## గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ గెలుపు

**చెన్నై:** డబుల్ హ్యాట్రిక్ ఓటములకు గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ ఫుల్‌స్టాప్ పెట్టింది. ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 29–26తో పట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది. రోహిత్ గులియా సూపర్ ‘టెన్’తో చెలరేగాడు. 10–3తో వెనుకబడి ఉన్న గుజరాత్‌ను తన రైడింగ్ నైపుణ్యంతో రోహిత్ గెలిపించాడు. పట్నా రైడర్ ప్రదీప్ నర్వాల్ తన డుబ్కీ రైడ్‌తో సాధించిన ‘సూపర్ రైడ్’ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. అనంతరం జరిగిన మరో మ్యాచ్‌లో యు ముంబా జట్టు 29–24తో తమిళ్ తలైవాస్‌పై విజయం సాధించింది. మొదటి అర్ధ భాగంలో వెనుకంజ వేసినా రెండో అర్ధ భాగంలో పుంజుకున్న ముంబై ప్రత్యర్థిని ఆలౌట్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరును చివరి వరకు కొనసాగించిన ముంబై విజయాన్ని ఖాయం చేసుకుంది. ఆ జట్టు రైడర్ అతుల్ 7 పాయింట్లతో రాణించాడు. నేడు జరిగే మ్యాచ్‌ల్లో దబంగ్ ఢిల్లీతో బెంగళూరు బుల్స్... జైపూర్ పింక్‌పాంథర్స్‌తో తెలుగు టైటాన్స్ తలపడతాయి.



## సఫారీ బ్యాటింగ్ కోచ్‌గా క్లూసెనర్



**జొహన్నెస్‌బర్గ్:** దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్‌ను ఆ దేశ క్రికెట్ బోర్డు బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. టీమిండియాతో వచ్చే నెలలో జరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం ముగ్గురు స్పెషలిస్ట్‌లను కోచ్‌లుగా నియమించినట్లు క్రికెట్ దక్షిణాఫ్రికా (సీఎస్ఏ) డైరెక్టర్ కోరి వాన్ జిల్ తెలిపారు. ‘వైట్‌బాల్ క్రికెట్‌లో క్లూసెనర్ అత్యుత్తమ ఆల్‌రౌండర్. కెరీర్ అనంతరం ఫ్రాంచైజీ, అంతర్జాతీయ క్రికెట్‌లో కోచ్‌గాను సేవలందించాడు. ఈ అనుభవంతోనే అతన్ని బ్యాటింగ్ కోచ్‌గా నియమించాం. ప్రస్తుతానికి టి20 సిరీస్ వరకే కోచ్‌గా వ్యవహరిస్తాడు’ అని వాన్ జిల్ పేర్కొన్నారు. గతంలో హాలీవుడ్‌బెట్స్ డాల్ఫిన్స్ ఫ్రాంచైజీ, జింబాబ్వే జట్టుకు అతను కోచ్‌గా పనిచేశాడు. తన క్రికెట్ కెరీర్‌లో 80 టెస్టులాడిన క్లూసెనర్ 1,906 పరుగులు చేశాడు. 192 వన్డేల్లో 3,576 పరుగులు చేశాడు.

## రాణించిన నాయర్: భారత్ ‘రెడ్’ 163/2

**భారత్ ‘బ్లూ’తో దులీప్ ట్రోఫీ మ్యాచ్**

**బెంగళూరు:** వర్షం అంతరాయం కలిగించిన దులీప్ ట్రోఫీ రెండో మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి 68 ఓవర్లలో భారత్ ‘రెడ్’ రెండు వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసింది. శుక్రవారం భారత్ ‘బ్లూ’తో ఆరంభమైన టెస్టులో ‘రెడ్’ ఆటగాడు, భారత జట్టు మాజీ సభ్యుడు కరుణ్ నాయర్ (189 బంతుల్లో 92 నాటౌట్; 9 ఫోర్లు) ఆకట్టుకున్నాడు. 43 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ‘రెడ్’ను అంకిత్ (48 నాటౌట్; 4 ఫోర్లు)తో కలిసి అబేధ్యమైన మూడో వికెట్‌కు 120 పరుగులను జోడించి భారీ స్కోరు చేయడానికి బాటలు వేశాడు. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన ‘రెడ్’ జట్టుకు మొదటి ఓవర్లలోనే తొలి దెబ్బ తగిలింది. భారత్ ‘బ్లూ’ లెఫ్టార్మ్ పేసర్ అనికేత్ చౌదరి బౌలింగ్‌లో రెడ్ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ (0) వికెట్ల ముందు దొరికిపోయాడు. ఈ దశలో ‘రెడ్’ సారథి ప్రియాంక్ పాంచల్‌కు జత కలిసిన కరుణ్ నాయర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 40 పరుగులు జోడించిన అనంతరం దివేశ్ పఠానియా బౌలింగ్‌లో ప్రియాంక్ (15) కీపర్‌కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

## ఇవేం ‘విరుద్ధ ప్రయోజనాలు’!

- శాస్త్రీయంగా కసరత్తు చేయండి
- పాంటింగ్‌ను చూసైనా నేర్చుకోండి
- సౌరవ్ గంగూలీ వ్యాఖ్య



**ముంబై:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో తరచూ వార్తల్లోకి ఎక్కుతున్న ‘పరస్పర విరుద్ధ ప్రయోజనాలు’ అంశంపై మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఘాటుగా వ్యాఖ్యానించాడు. బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అధ్యక్షుడైన గంగూలీ మాట్లాడుతూ ఆ వివాదాస్పద నిబంధనపై ముందుగా శాస్త్రీయ కసరత్తు జరగాలని సూచించాడు. ‘తాజాగా ఇప్పుడు ద్రవిడ్‌ను ఈ నిబంధనలోకి లాగారు.. ఇండియా సిమెంట్స్ ఉపాధ్యక్షుడైన అతన్ని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) డైరెక్టర్‌గా నియమించడంపై వివాదాన్ని రేపుతున్నారు. నిజానికి ఏది విరుద్ధ ప్రయోజనమో ప్రాక్టికల్‌గా ఆలోచించాలి. ఎన్‌సీఏ డైరెక్టర్ పదవో, మరేదైన క్రికెట్ జాబ్‌లేవీ శాశ్వతమైన ఉద్యోగాలు కావు. దీనికి ఓ శాస్త్రీయ పరిష్కారాన్ని కనుగొనాలి. టీవీ వ్యాఖ్యానం, కోచింగ్ ఎలా పరస్పర విరుద్ధ ప్రయోజనాలవుతాయో నాకైతే అర్థం కావట్లేదు. మీరు మిగతా క్రికెట్ ప్రపంచాన్ని చూస్తే... ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ ఆ దేశ జట్టుకు కోచింగ్ ఇస్తున్నాడు. టీవీ వ్యాఖ్యానం కూడా చేస్తాడు. దీంతో పాటు వచ్చే ఏప్రిల్‌లో ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తాడు. ఇవి ఏవైనా నైపుణ్యానికి సంబంధించినవే తప్ప... విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించినవి కావు. ఎవరికైతే నైపుణ్యముంటే వారినే ఎంచుకుంటారు. ఇందులో తప్పేంటి’ అని మాజీ కెప్టెన్ గంగూలీ విశ్లేషించాడు. అయితే దిగ్గజాలకు విరుద్ధ ప్రయోజనాల అంశం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ అలాంటిది ఆశించడం లేదని... సరైన కసరత్తు చేయాలనే కోరుతున్నట్లు చెప్పాడు. గురువారం టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోడ్‌ను నియమించారని, ఆయన బావ ఆశిష్ కపూర్ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ కావడంతో దీన్ని కూడా విరుద్ధ ప్రయోజనాల కోణంలో చూడటం అర్థరహితమని అన్నాడు. భారత దిగ్గజాలైన గంగూలీ, సచిన్, లక్ష్మణ్‌లు ఆ విరుద్ధ ప్రయోజనాల నిబంధనతోనే క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) నుంచి తప్పుకున్నారు.

సాక్షి బిజినెస్
శనివారం
24-8-2019
WWW.SAKSHIBUSINESS.COM


## స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 228 ▲ | 88 ▲ |
| 36,701 | 10,829 |

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

| | | |
|---|---|---|
| నాస్‌డాక్ | 7,775 | ▽ 215 |
| డోజోన్స్ | 25,720 | ▽ 532 |
| ఎఫ్‌టీఎస్‌ఈ 100 | 7,095 | ▽ 33 |
| డాక్స్ | 11,612 | ▽ 136 |
| షాంఘై | 2,897 | ▲ 13 |
| నికాయ్ | 20,711 | ▲ 83 |

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

## ఫారెక్స్ రేట్లు రూ. లలో

| | | కొనుగోలు | అమ్మకం |
|---|---|---|---|
| యూఎస్ డాలర్ | ఎస్‌బీఐ | 71.25 | 72.90 |
| బ్రిటన్ పౌండ్ | ఎస్‌బీఐ | 86.60 | 89.74 |
| యూరో | ఎస్‌బీఐ | 78.30 | 81.25 |
| జపాన్ ఎన్ (100) | ఎస్‌బీఐ | 66.40 | 68.90 |
| ఆస్ట్రేలియా డాలర్ | ఎస్‌బీఐ | 47.67 | 49.86 |
| సింగపూర్ డాలర్ | ఎస్‌బీఐ | 51.11 | 52.86 |
| సౌదీ రియాల్ | థామస్‌కుక్ | 18.33 | 20.09 |
| యూఏఈ దిర్హామ్ | థామస్‌కుక్ | 18.77 | 20.33 |
| చైనా యువాన్ | థామస్‌కుక్ | 9.50 | 10.85 |

# ఆర్థిక రంగాన్ని సరిదిద్దుతాం...

## వ్యవస్థకు మధ్యంతర బూస్ట్!



- ఆటో సహా పలు రంగాలకు ప్రోత్సాహకాలు
- దేశ, విదేశీ ఇన్వెస్టర్లపై సర్‌చార్జీ పెంపు ఉపసంహరణ
- హెచ్‌ఎఫ్‌సీలకు అదనంగా రూ.20,000 కోట్లు
- ప్రభుత్వరంగ బ్యాంకులకు రూ.70,000 కోట్లు
- చౌకగా హౌసింగ్, ఆటో, రిటైల్ రుణాలు
- ఎంఎస్‌ఎంఈలకు 30 రోజుల్లోనే జీఎస్టీ రిఫండ్‌లు
- కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రకటన

న్యూఢిల్లీ

మందగమనంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థలో ఉత్సాహాన్ని నింపే పలు చర్యలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు. రియల్ ఎస్టేట్, ఆటోమొబైల్, ఎంఎస్‌ఎంఈ, ప్రభుత్వరంగ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ/హెచ్‌ఎఫ్‌సీ ఇలా ఎన్నో రంగాలను లక్ష్యంగా చేసుకుని ఇవి ఉన్నాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లపై ఆదాయపన్ను సర్‌చార్జీని భారీగా పెంచుతూ గత బడ్జెట్‌లో చేసిన ప్రకటన దేశ స్టాక్ మార్కెట్లను తీవ్రంగా నష్టపరిచింది. దీంతో సర్‌చార్జీ పెంపును తొలగించాలన్న ఎఫ్‌పీఐల డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గింది. దేశ, విదేశీ ఇన్వెస్టర్లపై ఆదాయపన్ను సర్‌చార్జీ అదనపు పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. పరిశ్రమలకు చౌకగా మూలధన నిధుల రుణాలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల(హెచ్‌ఎఫ్‌సీ)కు నేషనల్ హౌసింగ్ బ్యాంకు (ఎన్‌హెచ్‌బీ) నుంచి అదనంగా రూ.20,000 కోట్ల నిధుల మద్దతు (మొత్తం రూ.30,000 కోట్లు అవుతుంది), సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ)కు నిధుల కొరత సమస్య తీర్చేందుకు గాను వారికి జీఎస్టీ రిఫండ్‌లను 30 రోజుల్లోనే చేసేయడం, ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.70,000 కోట్ల మూలధన నిధుల సాయం, ఇన్‌ఫ్రా, హౌసింగ్ ప్రాజెక్టులకు రుణాల లభ్యత పెంచేందుకు ఓ సంస్థను ఏర్పాటు చేయడం, ప్రభుత్వ శాఖలు, విభాగాలు పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాల కొనుగోలుపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడం, వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఫీజు సవరణను 2020 జూన్ వరకు వాయిదా వేయడం, రిజిస్టర్డ్ స్టార్టప్‌లపై ఏంజెల్‌ట్యాక్స్ రద్దు, సహా ఎన్నో నిర్ణయాలు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన వాటిల్లో ఉన్నాయి.

### ఇన్వెస్టర్లపై సర్‌చార్జీ భారం తొలగింపు



విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) నుంచి వచ్చిన వినతులను ప్రభుత్వం మన్నించింది. రూ.2–5 కోట్ల మధ్య ఆదాయంపై సర్‌చార్జీని 15 శాతం నుంచి 25 శాతానికి, రూ.5 కోట్ల పైన ఆదాయం కలిగిన వారిపై సర్‌చార్జీని 15 శాతం నుంచి 37 శాతానికి పెంచుతున్నట్టు బడ్జెట్ సందర్భంగా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీనికి అదనంగా ఆర్థిక రంగ పునరుత్తేజానికి ఎటువంటి చర్యల్లేకపోవడంతో... నాటి నుంచి ఎఫ్‌పీఐలు మన మార్కెట్లలో పెద్ద ఎత్తున అమ్మకాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.25,000 కోట్ల వరకు నిధులను వెనక్కి తీసుకున్నారు. సర్‌చార్జీ పెంపును ఉపసంహరించుకోవాలని వారు గట్టిగా కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశారు. ''క్యాపిటల్ మార్కెట్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఫైనాన్స్ యాక్ట్ 2019 ద్వారా స్వల్ప, దీర్ఘకాల మూలధన లాభాలపై విధించిన సర్‌చార్జీ పెంపును వెనక్కి తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది'' అని మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.1,400 కోట్ల మేర ఆశించిన ఆదాయం రాకుండా పోతుంది. సర్‌చార్జీ ఉపసంహరణ దేశ, విదేశీ ఇన్వెస్టర్లు అందరికీ వర్తిస్తుంది.

### స్టార్టప్‌లకు ఊరట



రిజిస్టర్డ్ స్టార్టప్‌లకు ఏంజెల్ ట్యాక్స్ నుంచి ఉపశమనం కల్పించడం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటి. ''స్టార్టప్‌లు, వాటిల్లో ఇన్వెస్ట్ చేసే వారు ఎదుర్కొంటున్న నిజమైన ఇబ్బందులను తొలగించేందుకు గాను, డీపీఐఐటీ వద్ద నమోదైన స్టార్టప్‌లకు ఆదాయపన్ను చట్టంలోని 56(2)(7బీ)ను అమలు చేయరాదని నిర్ణయించడం జరిగింది'' అని మంత్రి వెల్లడించారు. ఆదాయపన్ను సర్‌చార్జీ పెంపు, ఏంజెల్ ట్యాక్స్ రద్దును నిపుణులు స్వాగతించారు. క్యాపిటల్ మార్కెట్లకు ఇవి జోష్‌నిస్తాయని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ రాజేష్ గాంధీ అభిప్రాయపడ్డారు.

### రుణాలు ఇక చౌక!




గృహ, వాహన, వినియోగ రుణాలు చౌకగా మారనున్నట్టు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఆర్‌బీఐ రేట్ల కోతను బ్యాంకులు ఎంసీఎల్‌ఆర్ విధానంలో రుణ గ్రహీతలకు బదిలీ చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. రెపో రేటు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్‌తో అనుసంధానమైన రుణ ఉత్పత్తులను బ్యాంకులు ప్రారంభిస్తాయని, ఫలితంగా గృహ, వాహన, ఇతర రిటైల్ రుణాల ఈఎంఐలు తగ్గుతాయని పేర్కొన్నారు. అలాగే, వ్యవస్థలో రుణ వితరణను పెంచేందుకు ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రభుత్వం రూ.70,000 కోట్లను మూలధన సాయంగా అందించనున్నట్టు చెప్పారు. తద్వారా ఆర్థిక వ్యవస్థలో రూ.5 లక్షల కోట్ల వరకు అదనపు లిక్విడిటీ, రుణ వితరణ సాధ్యపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇక రుణాల వితరణ ప్రక్రియను మరింత సులభంగా మార్చేందుకు పీఎంఎల్‌ఏ, ఆధార్ నిబంధనలను ప్రభుత్వం సులభతరం చేయనుంది. రుణాలను తీర్చేసిన 15 రోజుల్లోపు వాటి డాక్యుమెంట్లను రుణ గ్రహీతలకు ప్రభుత్వరంగ బ్యాంకులు తిరిగి ఇచ్చేయడం ఇకపై తప్పనిసరి. దీనివల్ల కస్టమర్లు బ్యాంకుల చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పిపోతాయి.

### ఎన్‌బీఎఫ్‌సీలకు నిధుల మద్దతు




హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు (హెచ్‌ఎఫ్‌సీలు) అదనంగా రూ.20,000 కోట్ల నిధులను ఎన్‌హెచ్‌బీ ద్వారా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. హెచ్‌ఎఫ్‌సీలకు లోగడ ఎన్‌హెచ్‌బీ ప్రకటించిన రూ.10,000 కోట్లకు ఇది అదనపు సాయం. దీనివల్ల హౌసింగ్ రంగానికి నిధుల వితరణ పెరగనుంది. ఆధార్ ఆధారిత కేవైసీని వినియోగించేందుకు ఎన్‌బీఎఫ్‌సీలను అనుమతించనున్నట్టు మంత్రి తెలిపారు. ఎన్‌బీఎఫ్‌సీలు, హెచ్‌ఎఫ్‌సీల నుంచి రూ.లక్ష కోట్ల వరకు ఆస్తులను బ్యాంకులు కొనుగోలు చేసేందుకు పాక్షిక క్రెడిట్ స్కీమ్‌ను ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించగా, ప్రతీ బ్యాంకు స్థాయిలో దీనిపై అత్యున్నత స్థాయిలో సమీక్ష చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

### మన దగ్గరే వృద్ధి వేగం...



అంతర్జాతీయంగా మరే ఇతర ఆర్థిక వ్యవస్థతో పోల్చి చూసినా భారత జీడీపీయే వేగంగా వృద్ధి చెందుతోందని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అంతర్జాతీయ జీడీపీ వృద్ధి అంచనాలను 3.2 శాతానికి సవరించే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ సగటు కంటే భారత ఆర్థిక రంగం వృద్ధి వేగంగా ఉందన్నారు.

### ఆటో రంగానికి ఉద్దీపనలు



దేశంలో వాహన విక్రయాలు 19 ఏళ్ల కనిష్టానికి పడిపోయిన తరుణంలో ఈ రంగానికి ఉద్దీపనం కల్పించే నిర్ణయాలను మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఫీజును వాయిదా వేసింది. ప్రభుత్వ విభాగాలు పెట్రోల్, డీజిల్ వాహనాలు కొనుగోలు చేయకుండా ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. అయితే, అన్ని రకాల వాహనాలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించాలన్న డిమాండ్‌ను మాత్రం పట్టించుకున్నట్టు లేదు. 2020 ఏప్రిల్ నుంచి బీఎస్–6 వాహనాలనే కంపెనీలు విక్రయించాల్సి ఉంటుంది. అయితే, ప్రతికూల పరిస్థితుల కారణంగా బీఎస్–4 వాహనాల నిల్వలు పెరిగిపోతుండడం, ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహంపై ఆసక్తిగా ఉందన్న వార్తల నేపథ్యంలో... 2020 మార్చి 31 వరకు కొనుగోలు చేసే వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ గడువు వరకు రోడ్లపై తిరిగేందుకు అనుమతించనున్నట్టు మంత్రి చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంటర్నల్ కంబస్టన్ వాహనాలకూ రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆటో రంగంలో ఇప్పటికే 2 లక్షల ఉద్యోగాలకు గండి పడినట్టు నివేదికలు కూడా వచ్చిన విషయం తెలిసిందే. మార్చి వరకు కొనుగోలు చేసే వాహనాలపై తరుగుదలను 15 శాతానికి బదులు 30 శాతానికి పెంచుతున్నట్టు మంత్రి చెప్పారు. వాహనాలను తుక్కుగా మార్చడం సహా పలు చర్యలను పరిశీలించనున్నట్టు తెలిపారు.

### ఎంఎస్‌ఎంఈలకు వేగంగా రిఫండ్‌లు



ఎంఎస్‌ఎంఈలకు జీఎస్‌టీ రిఫండ్‌లను ప్రభుత్వం ఇకపై 30 రోజుల్లోపు చెల్లించనున్నట్టు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. జీఎస్‌టీ సంబంధిత బకాయిలు అన్ని వేళలా సగటున రూ.7,000 కోట్ల వరకు ఉంటాయని అంచనా. జీఎస్‌టీ బకాయిలను 30రోజుల్లోపు పూర్తి చేయడం అన్నది ఎంఎస్‌ఎంఈ రంగానికి ఎంతో మేలు చేస్తుందని, అంతిమంగా ఉపాధి అవకాశాల పెంపునకు దారితీస్తుందని ఎంఎస్‌ఎంఈ శాఖా మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. ఎంఎస్‌ఎంఈలకు ఒకటే నిర్వచనం ఇచ్చే దిశగా చట్ట సవరణను పరిశీలించనున్నట్టు చెప్పారు.




సీనియర్ అధికారులతో కలిసి కీలక ప్రకటన చేసిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

### భారతీయ కంపెనీలను కాపాడాలి

కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు కాంపిటీషన్ కమీషన్ సన్నద్ధం కావాలని మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. మారిన అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో విదేశీ సంస్థల నుంచి పోటీ పరంగా భారత కంపెనీలకు ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ శాఖ వ్యవహారాలనూ కూడా మంత్రి నిర్మలా సీతారామనే చూస్తున్నారు. సీసీఐ పదో వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... పోటీ పరంగా దేశీయ మార్కెట్‌పై అంతర్జాతీయ సంస్థల ప్రభావాన్ని తెలుసుకునేందుకు సీసీఐ స్వచ్ఛందంగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. భారతీయ వినియోగదారులను, భారత కంపెనీలను పరిరక్షించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు.

### ఊతమిస్తాయి...

*ప్రభుత్వం ప్రకటించిన పలు చర్యలు విశ్వాసాన్ని పెంచి, ఆర్థిక రంగంలో సహజ స్ఫూర్తి ఫరిడవిల్లేలా చేస్తాయని దేశీయ పరిశ్రమలు అభిప్రాయపడ్డాయి. ఆటో రంగం టర్న్ అరౌండ్ అయ్యేందుకు తోడ్పడుతుందని పరిశ్రమ పేర్కొంది.*

“ఎఫ్‌పీఐలు, దేశీయ ఇన్వెస్టర్ల లాభాలపై సర్‌చార్జీని తొలగించడం కీలకమైన ప్రకటన. ఇది తిరిగి ఉత్సాహాన్ని పాదుకొల్పుతుంది.

*– ఆనంద్ మహీంద్రా, మహీంద్రా గ్రూపు చైర్మన్*

“అద్భుతమైన ప్యాకేజీ. ఆర్థిక రంగాన్ని తదుపరి దశకు తీసుకెళుతుంది.

*– చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ డైరెక్టర్ జనరల్*

“మందగమనం సంకేతాలను ఇస్తున్న ఆర్థిక రంగ పునరుత్తేజానికి ప్రభుత్వ చర్యలు ఎంతో మేలు చేస్తాయి. వ్యాపారాలు, ఇన్వెస్టర్ల నమ్మకాన్ని ఈ చర్యలు తప్పకుండా నిలబెడతాయి.

*– సందీప్ సోమానీ, ఫిక్కీ ప్రెసిడెంట్.*

“ప్రభుత్వ ప్యాకేజీ మొత్తం మీద ఆర్థిక రంగానికి భారీగా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇది వాస్తవంగా నిర్వహణ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టింది. రాష్ట్రాలు సైతం తమవంతుగా రోడ్డు ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించేందుకు ముందుకు రావాలి.

*– భార్గవ, మారుతి సుజుకీ ఇండియా చైర్మన్*

“ప్రభుత్వ చర్యలు ఆటో పరిశ్రమకు తక్షణ ఉపశమనాన్నిస్తాయి.

*– వేణు శ్రీనివాసన్, టీవీఎస్ మోటార్ చైర్మన్*

“ప్రభుత్వ సానుకూల నిర్ణయాలు ఆటో రంగానికి తోడ్పాటునివ్వడంతోపాటు స్పష్టమైన రోడ్ మ్యాప్‌నకు వీలు కల్పిస్తాయి. ఈ నిర్ణయాలు అమలైతే వృద్ధికి, ఆటో రంగంలో డిమాండ్‌కు దారితీస్తాయి.

*– మార్టిన్ ష్వ్యావెంక్, మెర్సెడెస్ బెంజ్ ఇండియా సీఈవో*

“మార్కెట్లకు ఉద్దీపనల ప్యాకేజీ మేలు చేస్తుంది. ఎఫ్‌పీఐలపై సర్‌చార్జీని తొలగించడం తిరిగి విదేశీ నిధులు మన మార్కెట్ల వైపు వచ్చేలా చేస్తుంది. పండుగల సీజన్‌కు ముందు ఈ ఉద్దీపనల ప్యాకేజీ ఆర్థిక రంగానికి మేలు చేస్తుంది.

*– గౌతం ష్రాఫ్, ఎడెల్‌వీజ్ సెక్యూరిటీస్ కోహెడ్*

## మరిన్ని ముఖ్యాంశాలు...



- రూ.100 లక్షల కోట్లను మౌలిక సదుపాయాల రంగంపై వెచ్చించాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా... ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను షార్ట్‌లిస్ట్ చేసేందుకు అంతర్గత మంత్రిత్వ శాఖ టాస్క్ ఫోర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.
- అలాగే, మౌలికరంగ, హౌసింగ్ ప్రాజెక్టులకు రుణాల వితరణ పెంచేందుకు ఓ సంస్థను ఏర్పాటు చేయనుంది.
- కార్పొరేట్ సామాజిక బాధ్యత నిబంధనలను ఉల్లంఘించడాన్ని నేరపూరిత చర్యగా పరిగణించబోమని, సివిల్ లయబులిటీగానే చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. సంపద సృష్టికర్తలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.
- ఆదాయపన్ను శాఖ నుంచి ఆదేశాలు, నోటీసుల జారీకి కేంద్రీకృత వ్యవస్థ.
- స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సీబీడీటీలో సెల్ ఏర్పాటు.

## రూపాయికీ ప్యాకేజీ వార్తల జోష్

- 72 దాటినా... చివరకు బలం
- 15 పైసలు లాభంతో 71.66 వద్దకు రూపాయి



**ముంబై:** డాలర్ మారకంలో రూపాయి విలువ శుక్రవారం మొట్టమొదటిసారి 72 దిగువకు పడిపోయింది. అయితే చివరకు బలపడింది. ఇంటర్ బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో గురువారం ముగింపుతో పోల్చిచూస్తే, 15 పైసలు బలపడి 71.66 వద్ద ముగిసింది. ఎఫ్‌పీఐ పారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లపై సర్‌చార్జ్ తీసివేస్తారని, వృద్ధికి దోహద పడే చర్యలను ప్రభుత్వం ప్రకటించనుందని వచ్చిన వార్తలు, ఈ వార్తలతో లాభాల బాటన నడిచిన ఈక్విటీ మార్కెట్లు రూపాయిని బలోపేతం చేశాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సాయంత్రం పత్రికా సమావేశంలో ప్రసంగించనున్నారన్న ప్రకటన అటు ఈక్విటీ మార్కెట్లను ఇటు ఫారెక్స్ మార్కెట్‌ను ఒడిదుడుకుల బాటనుంచి స్థిరీకరణ దిశగా నడిపించాయి. అంతర్జాతీయంగా కీలక స్థాయికన్నా దిగువన ఉన్న క్రూడ్ ధరలూ రూపాయి సెంటిమెంట్‌కు కొంత బలాన్ని ఇచ్చాయని చెప్పవచ్చు. గురువారం రూపాయి ఎనిమిది నెలల కనిష్టం 71.81 వద్ద ముగిసింది. శుక్రవారం ఉదయం టేడింగ్ మొదట్లో బలహీనతలోనే 71.93 వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 72.05ను తాకింది. 71.58 గరిష్టస్థాయిని నేటి ట్రేడింగ్‌లో రూపాయి చూసింది. అక్టోబర్ 9వ తేదీన రూపాయి చరిత్రాత్మక కనిష్ట స్థాయి 74.39 వద్ద ముగిసింది.




## ఐపీఓ రూట్లో స్టార్టప్‌లు!

- రూ.1,000 కోట్లు సమీకరించనున్న 200 స్టార్టప్‌లు
- ఐపీవోకి వస్తున్న తొలి స్టార్టప్ 'ఆల్ఫాలాజిక్ టెక్‌సైస్'
- ఇష్యూ సోమవారం ప్రారంభం; రూ.5 కోట్ల సమీకరణ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో

దేశీయ స్టార్టప్స్ ఐపీఓ బాట పట్టాయి. బెంగళూరు, పుణె, ముంబై, హైదరాబాద్ తదితర నగరాలకు చెందిన 200కు పైగా స్టార్టప్‌లు ప్రస్తుతం ఐపీఓకి ముస్తాబయ్యాయి. దాదాపు రూ.1,000 కోట్ల నిధుల సమీకరించాలన్నది వీటి లక్ష్యం. వీటిలో భాగంగా అన్ని అనుమతులతో సోమవారం పుణెకు చెందిన టెక్నాలజీ కన్సల్టింగ్ సర్వీసెస్ అండ్ సపోర్ట్ సంస్థ 'ఆల్ఫాలాజిక్ టెక్‌సైస్ లిమిటెడ్'... ఇష్యూకు వస్తోంది. ముంబైకి చెందిన వైద్య పరికరాల తయారీ సంస్థ ట్రాన్స్‌పాక్ట్ ఎంటర్‌ప్రైసెస్ లిమిటెడ్ ఐపీఓకు కూడా అనుమతి వచ్చింది. వీటి దరఖాస్తులు అనుమతి పొందాయని బీఎస్‌ఈ ఇండియా ప్రతినిధి ముఖేష్ షా 'సాక్షి బిజినెస్ బ్యూరో'తో చెప్పారు. ఒక్కో స్టార్టప్స్ తొలి దశలో రూ.5 కోట్ల నిధులను సమీకరిస్తాయని తెలియజేశారు. లిస్టింగ్‌కు దరఖాస్తు చేసిన స్టార్టప్స్ కార్యకలాపాలు, లావాదేవీలు, మేనేజ్‌మెంట్ ఇతరత్రా అంశాలను పరిశీలించిన తర్వాత ఐపీఓకి అనుమతి వస్తుంది కనక... దీనికి దాదాపు 3 నెలల సమయం పడుతుందని చెప్పారాయన.

### పరిశ్రమలో కొత్త ట్రెండ్..

దేశీ స్టార్టప్స్ పరిశ్రమలో ఐపీవో అనేది కొత్త ట్రెండే. ఎందుకంటే స్టార్టప్స్‌కు కార్యకలాపాల విస్తరణకు నిధులు కావాలంటే ఇప్పటిదాకా వెంచర్ క్యాపలిస్ట్ (వీసీ), సంస్థాగత పెట్టుబడిదారుల వైపు చూడాల్సి వస్తోంది. దీంతో స్టార్టప్‌లలో మెజారిటీ వాటా వారి చేతుల్లోకి వెళ్లటం, వారి నియంత్రణలో కార్యకలాపాలు సాగించాల్సి రావటం జరుగుతోంది. బీఎస్‌ఈ లిస్టింగ్‌తో ఈ ఇబ్బందులు తప్పుతాయని స్టార్టప్ వర్గాలు చెబుతున్నాయి.

### ఐపీఓకి అర్హతలివే..

- ఐటీ, ఐటీఈఎస్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బిగ్ డేటా, ఈ–కామర్స్, వర్చువల్ రియాలిటీ , బయోటెక్నాలజీ అండ్ లైఫ్ సైన్సెస్, త్రీడీ ప్రింటింగ్, స్పేస్ టెక్నాలజీ, హైటెక్ డిఫెన్స్, నానో టెక్నాలజీ వంటి విభాగాల్లోని స్టార్టప్స్‌కు లిస్టయ్యే అవకాశముంది.
- ఎంఎస్ఎంఈ లేదా డిఐపీపీలో నమోదైన స్టార్టప్స్‌కు మాత్రమే బీఎస్ఈలో లిస్టయ్యే అర్హత ఉంటుంది. వీటిల్లో నమోదు కాని వాటికి రూ.కోటి చెల్లించిన మూలధనం ఉండాలి.
- కంపెనీల చట్టం కింద రిజిస్టరయి... కనీసం రెండేళ్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించి ఉండాలి. వెబ్‌సైట్‌తో పాటు షేర్లు డీమ్యాట్ రూపంలో ఉండాలి.
- ఏడాది కాలంలో స్టార్టప్స్ ప్రమోటర్లలో ఎలాంటి మార్పులూ ఉండకూడదు. డైరెక్టర్లపై నిషేధం ఉండకూడదు కూడా.

# మూడు రోజుల నష్టాలకు విరామం

- సెన్సెక్స్ 228 పాయింట్లు అప్
- నిఫ్టీ 88 పాయింట్లు లాభం
- ప్రభుత్వ ప్రోత్సాహకాలపై ఆశలతో కొనుగోళ్లు



**ముంబై:** ప్రభుత్వ ప్రోత్సాహక నిర్ణయాలపై ఆశలతో స్టాక్ మార్కెట్లు మూడు రోజుల వరుస నష్టాల నుంచి ఒడ్డెక్కాయి. శుక్రవారం ఆరంభంలో బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 350 పాయింట్ల వరకు నష్టపోయింది. కేంద్ర ఆర్థిక మంత్రి మార్కెట్లు ముగిసిన తర్వాత మీడియా సమావేశం నిర్వహిస్తారంటూ ప్రకటన వెలువడడం... దీంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ)పై పన్నును ప్రభుత్వం ఉపసంహరించుకోనుందన్న అంచనాలు మార్కెట్లలో కొనుగోళ్లకు దారితీశాయి. క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థ కోలుకునేందుకు పలు చర్యలను, పన్ను పరమైన ఉపశమనాన్ని ప్రభుత్వం ఇవ్వొచ్చన్న అంచనాలు మార్కెట్లకు మద్దతునిచ్చినట్టు ట్రేడర్లు తెలిపారు.

**వేదాంతకు అధిక లాభాలు**

సెన్సెక్స్ 350 పాయింట్ల నష్టాలను పూడ్చుకుని, చివరకు 228 పాయింట్ల లాభంతో (0.63శాతం) 36,701 వద్ద క్లోజయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 88 పాయింట్లు పెరిగి (0.82 శాతం) 10,829 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో వేదాంత అత్యధికంగా 6.55 శాతం పెరిగింది. ఆ తర్వాత యస్ బ్యాంకు 5 శాతం, ఓఎన్‌జీసీ, ఎంఅండ్‌ఎం సైతం 5 శాతం వరకు లాభపడ్డాయి. సూచీల్లో బలమైన వెయిటేజీ కలిగిన ఆర్ఐఎల్ సైతం 2.36 శాతం పెరగ్గా, హెచ్‌డీఎఫ్‌సీ 2 శాతం లాభపడింది. సెన్సెక్స్‌లో ఇండస్ఇండ్ బ్యాంకు 2 శాతం వరకు నష్టపోయింది. అయితే, సూచీలు ఈ వారంలో నికరంగా నష్టాలను చవిచూశాయి. ఈ వారంలో సెన్సెక్స్ 649 పాయింట్లు (1.74 శాతం), నిఫ్టీ 218 పాయింట్లు (1.98 శాతం) వరకు నష్టపోయాయి.

**డిమాండ్‌ను పెంచుతుంది.:** ''ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక చర్యల అంచనాలతో ఆరు నెలల కనిష్టాల నుంచి మార్కెట్లు కోలుకున్నాయి. వాహనాల తుక్కు విధానంలో మార్పులు ఆటోరంగంలో డిమాండ్ పెరిగేందుకు దారితీస్తుంది. ఎఫ్‌పీఐలపై సర్‌చార్జీని వెనక్కి తీసుకోవడం ప్రస్తుత మార్కెట్ సెంటిమెంట్‌ను మార్చేస్తుంది. 2020 ఆర్థిక సంవత్సరం క్యూ1 జీడీపీపై ఇన్వెస్టర్లలో అంచనాలు ఏవీ లేవు. ప్రస్తుత తరుణంలో దేశంలో వ్యాపార విశ్వాసం మెరుగుపడాల్సి ఉంది. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సత్వర చర్యలకు శ్రీకారం చుట్టాలి.'' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు.

### స్టాక్ మార్కెట్ డేటా

| | టర్నోవర్ (రూ. కోట్లలో) |
|---|---|
| బీఎస్ఈ | 2,201 |
| ఎన్ఎస్ఈ | 33,682 |
| ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్) | 10,43,154 |
| ఎఫ్ఐఐ | -1,737 |
| డీఐఐ | 1,584 |

### నిఫ్టీ 50

**టాప్ 10 గెయినర్స్** (రూపాయిల్లో)

| Symbol | LTP | (%)Change |
|---|---|---|
| ZEEL | 350.5 | 6.55 |
| UPL | 550.05 | 6.18 |
| VEDL | 136.4 | 5.7 |
| YESBANK | 59.45 | 5.6 |
| BPCL | 329.35 | 5.22 |
| ONGC | 122.65 | 4.87 |
| M&M | 536 | 4.73 |
| GRASIM | 720 | 4.57 |
| IOC | 122.7 | 4.16 |
| COALINDIA | 187.8 | 3.84 |

**టాప్ 10 లూజర్స్** (రూపాయిల్లో)

| Symbol | LTP | (%)Change |
|---|---|---|
| INDUSINDBK | 1,311.85 | -1.78 |
| ITC | 236.45 | -1.5 |
| EICHERMOT | 15,377.00 | -0.94 |
| ICICIBANK | 395.9 | -0.8 |
| KOTAKBANK | 1,469.45 | -0.6 |
| POWERGRID | 201.8 | -0.47 |
| HDFCBANK | 2,164.90 | -0.42 |
| HINDUNILVR | 1,865.50 | -0.35 |
| LT | 1,290.00 | -0.33 |

# హైదరాబాద్ వద్ద ఎన్‌సీఎల్ మరో ప్లాంటు

- ప్రీ-ఇంజనీర్డ్ స్టీల్ స్ట్రక్చర్స్ తయారీ
- చైనా కంపెనీ సిండావోతో జేవీ



ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ ఎండీ కె.రవి

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** సిమెంటు, బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్ రంగంలో ఉన్న ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్.. ప్రీ-ఇంజనీర్డ్ స్టీల్ స్ట్రక్చర్స్ విభాగంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలోని మల్కాపూర్ వద్ద ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. చైనాకు చెందిన సిండావో జింగ్‌జాంగ్ స్టీల్ స్ట్రక్చర్స్‌తో కలిసి ఈ యూనిట్‌ను స్థాపిస్తున్నారు. జేవీలో ఎన్‌సీఎల్‌కు 70 శాతం, సిండావోకు 30 శాతం వాటా ఉంటుంది. తొలి దశలో ఇరు సంస్థలు రూ.35 కోట్లు పెట్టుబడి పెడుతున్నాయి. జేవీలో ఎన్‌సీఎల్ ఈక్విటీ కింద రూ.7.70 కోట్లు పెట్టుబడి చేస్తోంది. మల్కాపూర్ వద్ద ఎన్‌సీఎల్‌కు 53 ఎకరాల స్థలం ఉంది. ఇక్కడే రూ.50 కోట్లతో డోర్స్ తయారీ ప్లాంటును ఇటీవలే ప్రారంభించింది. డ్యూరాడోర్ బ్రాండ్‌లో వీటిని తయారు చేస్తోంది. 1997లో ప్రారంభమైన సిండావో 80కిపైగా దేశాల్లో పలు ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. స్టీల్ స్ట్రక్చర్స్ రంగంలో చైనాలో లిస్టింగ్‌కు వెళ్లిన తొలి కంపెనీ ఇదే.

**బహుళ అంతస్తుల భవనాల కోసం..**

ప్రీ-ఇంజనీర్డ్ స్టీల్ స్ట్రక్చర్స్ యూనిట్ 10 ఎకరాల్లో రానుంది. ప్లాంటు వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 10,000 టన్నులని ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ ఎండీ కె.రవి సాక్షి బిజినెస్ బ్యూరోకు తెలిపారు. 'నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఆరు నెలల్లో పూర్తి చేస్తాం. తయారీ కేంద్రం కోసం 80 మందిని నియమించుకుంటాం. ఆన్ సైట్ ఉద్యోగులు 100 మంది దాకా ఉంటారు. బహుళ అంతస్తుల నిర్మాణాలకు అవసరమైన స్టీల్ స్ట్రక్చర్స్ తయారు చేస్తాం. సిండావోకు ఈ రంగంలో అపార అనుభవం ఉంది. భారత్‌లో భవిష్యత్‌లో స్టీల్ స్ట్రక్చర్స్‌కు డిమాండ్ అధికంగా ఉండనుంది. ఈ విభాగంలో ప్రవేశించడం ద్వారా నిర్మాణ రంగంలో వన్ స్టాప్ సొల్యూషన్ సంస్థగా నిలుస్తాం' అని వివరించారు. ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో రూ.288 కోట్ల టర్నోవర్‌పై రూ.29 కోట్ల నికరలాభం ఆర్జించింది.

## ఎయిర్ ఇండియా ఇంధన రుణభారం రూ.5,000 కోట్లు

ఎనిమిది నెలలుగా చెల్లింపులు లేవు



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ఎయిర్ ఇండియా చెల్లించాల్సిన రుణ మొత్తం రూ.5,000 కోట్లుగా తేలింది. దాదాపు ఎనిమిది నెలల నుంచి చెల్లింపులు చేయనందున రుణ భారం ఈస్థాయిలో ఉన్నట్లు ప్రభుత్వరంగ విమానయాన సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సంస్థలకు ఈ మొత్తం చెల్లించాల్సి ఉందని వివరించింది. ఇక వాణిజ్య నిబంధనల అంగీకారం ప్రకారం ఎయిర్ ఇండియాకు 90 రోజుల క్రెడిట్ సమయం ఉంది. ఈ సమయంలో చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించక పోగా.. ఏకంగా 230 రోజులు పూర్తయినా రుణాలు వసూలుకాలేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వెల్లడించాయి. గురువారం సాయంత్రం 4 గంటల నుంచి విశాఖపట్టణం, కొచ్చిన్, మోహాలీ, రాంచి, పుణే, పాట్నా విమానాశ్రయాల్లో ఎయిర్ ఇండియాకు ఇంధన సరఫరాలను నిలిపివేశాయి.

**ప్రాఫిట్ ప్లస్ డైలీ**

# డిపాజిట్లపై ఎస్‌బీఐ వడ్డీరేట్ల తగ్గింపు

**వివిధ కాలపరిమితులపై అరశాతం వరకూ కోత**



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం– స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) స్థిర డిపాజిట్లపై వడ్డీరేటును 50 బేసిస్ పాయింట్ల వరకూ (100 బేసిస్ పాయింట్లు ఒకశాతం) తగ్గించింది. దీనితో డిపాజిట్‌దారులకు తక్కువ రిటర్న్ మాత్రమే చేతికి అందుతాయన్నమాట. ఆగస్టు 26వ తేదీ నుంచీ తాజా రేట్లు అమల్లోకి వస్తాయని బ్యాంక్ ప్రకటన తెలిపింది.

**లక్ష పైబడితే 2.65 శాతం వడ్డీయేనా?**

నిజానికి ఈ ఏడాది మే 1వ తేదీ నుంచే లక్ష పైబడిన బ్యాలెన్స్‌కు సంబంధించి సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లను ఎస్‌బీఐ రెపో రేటుకు అనుసంధానించింది. ఈ రేటు రెపో రేటు కన్నా 275 బేసిస్ పాయింట్లు (2.75 శాతం) తక్కువగా ఉంటుంది దీనిప్రకారం చూస్తే, ఈ నెల మొదట్లో (ఆగస్టు 7న) రెపో రేటు 35 బేసిస్ పాయింట్లు తగ్గి, 5.4 శాతానికి దిగివచ్చింది. దీనిలో 2.75 శాతం తీసివేస్తే, మిగిలేది 2.65 శాతం. అయితే సేవింగ్స్ బ్యాంక్ డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ ఉద్దేశంగా ఈ రేటును 3 శాతంగానే కొనసాగించాలని ఎస్‌బీఐ ప్రస్తుతానికి నిర్ణయించింది.

**ముఖ్యాంశాలను చూస్తే..**

- వివిధ కాలపరిమితుల డిపాజిట్లపై రేట్లు 10 నుంచి 50 బేసిస్ పాయింట్లు తగ్గాయి. బల్క్ డిపాజిట్ల విషయంలో రేట్లు 30 నుంచి 70 బేసిస్ పాయింట్లు తగ్గాయి.
- 7 నుంచి 47 రోజుల మెచ్యూరిటీలపై ప్రస్తుత రేటు 5 శాతం ఉంటే, ఈ రేటు 4.5 శాతానికి దిగివచ్చింది.
- 46 నుంచి 179 రోజుల మధ్య రేటు పావు శాతం తగ్గి, 5.5 శాతానికి చేరింది.
- 180 రోజుల నుంచి ఏడాది మధ్య డిపాజిట్ రేటు కూడా 0.25 బేసిస్ పాయింట్లు (పావు శాతం) తగ్గి 6 శాతానికి చేరింది.
- ఏడాది నుంచి రెండేళ్ల మధ్య డిపాజిట్ రేటు 0.10% తగ్గి 6.70 శాతానికి దిగివచ్చింది.
- ఐదు నుంచి పదేళ్ల మధ్య రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గి, 6.25కి చేరింది.
- లక్ష వరకూ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్‌పై రేటు 3.50గా ఉంటుంది.

## అమెరికా ఉత్పత్తులపై చైనా టారిఫ్‌ల మోత

**75 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై మరో 10 శాతం**

**బీజింగ్:** అమెరికాకు దీటుగా చైనా స్పందించింది. అమెరికాకు చెందిన 75 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై అదనంగా 10 శాతం టారిఫ్‌లను అమలు చేయనున్నట్టు చైనా శుక్రవారం ప్రకటించింది. చైనాకు చెందిన మరో 300 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై టారిఫ్‌లను 10 శాతం మేర అదనంగా పెంచనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికకు ప్రతీకారంగా చైనా ఈ నిర్ణయాన్ని వెలువరించింది. చైనాకు చెందిన ఉత్పత్తులపై అమెరికా నూతనంగా పెంచిన టారిఫ్‌లకు స్పందనగా... అమెరికాకు చెందిన 75 బిలియన్ డాలర్ల దిగుమతులపై అదనపు టారిఫ్‌లను బీజింగ్ అమలు చేస్తుందని చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ ప్రకటించింది. అలాగే, డిసెంబర్ 15 నుంచి అమెరికన్ తయారీ వాహనాలు, ఆటో విడిభాగాలపై అదనంగా 25 శాతం లేదా 5 శాతం టారిఫ్‌లను అమలు చేయనున్నట్టు మరో ప్రకటన కూడా వెలువరించింది. చైనా ఉత్పత్తులపై సెప్టెంబర్ 1, డిసెంబర్ 15 నుంచి రెండు విడతల్లో టారిఫ్‌ల పెంపును అమలు చేయనున్నట్టు అమెరికా ప్రకటించిన విషయం గమనార్హం.

# ప్రాజెక్టుల జాప్యంపై బ్యాంకర్ల ఆందోళన

**కోల్‌కతా:** విద్యుత్ రంగంలో భారీ ప్రాజెక్టులు వివిధ కారణాలతో నిల్చిపోవడంపై బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేశాయి. 34 మెగా ప్రాజెక్టులు నిల్చిపోవడంతో వాటికి ఇచ్చిన దాదాపు రూ. 1.74 లక్షల కోట్ల మేర రుణాలు ఇరుక్కుపోయాయని యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశోక్ కుమార్ ప్రధాన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులను పునరుద్ధరించి, మొండిబాకీల వసూలుకు దోహదపడే చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని బ్యాంకర్లు కోరుతున్నాయన్నారు.

# బంధన్ బ్యాంక్... 'కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్'.!

**స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ భాగస్వామ్యంతో సేవలు**



**కోల్‌కతా:** ప్రైవేట్ రంగానికి చెందిన బంధన్ బ్యాంక్ తమ కస్టమర్లకు 'కో–బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్'లను జారీ చేయనుంది. ఈ సేవలను అందించడం కోసం తాజాగా స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ఆ బ్యాంక్ ఎండీ, సీఈఓ చంద్రశేఖర్ ఘోష్ ప్రకటించారు. మూడు వేరియంట్లలో కార్డుల జారీ కానుండగా, క్రెడిట్ పీరియడ్ 52 రోజులుగా నిర్ణయించామని ఆయన వివరించారు. ఈ అంశంపై స్టాండర్డ్ చార్టర్ సీఈఓ జరీన్ దారువాలా మాట్లాడుతూ.. 'అనేక కో–బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ సేవలను మేం అందిస్తున్నప్పటికీ.. ఒక బ్యాంకుతో కలిసి ఈ సేవలను అందించడం ఇదే ప్రథమం. వినియోగదారుల వ్యయాలు బాగా పెరుగుతున్నందున క్రెడిట్ కార్డు వ్యాపారం వేగంగా వృద్ధి చెందుతోంది. ఇక బంధన్ బ్యాంక్‌తో భాగస్వామ్యం విషయానికి వస్తే.. బ్యాక్–ఎండ్ సపోర్ట్ ఇవ్వనున్నాం. అప్లికెంట్ల క్రెడిట్ ఫిల్టర్ సేవలను మేం అందించనున్నాం' అని వివరించారు.

# జూన్‌లో 12.19 లక్షల నూతన ఉద్యోగాలు

**ఎన్ఎస్ఓ గణాంకాల ద్వారా వెల్లడి**

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా గతనెల్లో నమోదైన నూతన ఉద్యోగుల సంఖ్య 12.19 లక్షలుగా నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) తన నివేదికలో వెల్లడించింది. అంతకుముందు నెల్లో (మే) ఉద్యోగుల సంఖ్య 12.88 లక్షలుగా కాగా, జూన్‌లో తగ్గదల చోటుచేసుకుంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) గణాంకాల ద్వారా నివేదికలను రూపొందించింది. సెప్టెంబర్ 2017 నుంచి మార్చి 2018 వరకు ఈపీఎఫ్ఓ వద్ద 86.73 లక్షల మంది నూతన ఉద్యోగులు నమోదయ్యారు. 2018–19 ఏడాదిలో వీరి సంఖ్య స్థూలంగా 1.49 కోట్లుగా ఉంది.

# ఇక నుంచి వెర్షన్ సంఖ్యతోనే ఆండ్రాయిడ్ ఓఎస్

**లేటెస్ట్ వెర్షన్ పేరు 'ఆండ్రాయిడ్ 10'**

**న్యూఢిల్లీ:** స్మార్ట్‌ఫోన్స్‌లో విరివిగా వాడకంలో ఉన్న ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్)కు ఇక నుంచి చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల పేర్లు పెట్టకుండా.. సింపుల్‌గా వెర్షన్ నంబరుతో మాత్రమే విడుదల చేయాలని టెక్ దిగ్గజం గూగుల్ నిర్ణయించింది. వివిధ వెర్షన్లకు వివిధ రకాల పేర్లు కొనుగోలుదారుల్లో గందరగోళం రేపుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమ బ్లాగ్‌లో వెల్లడించింది. దీంతో కొత్తగా రాబోయే వెర్షన్‌ను కేవలం 'ఆండ్రాయిడ్ 10'గా మాత్రమే వ్యవహరించనున్నట్లు వివరించింది. సాధారణంగా తమ ఇంజినీరింగ్ టీమ్ ఏదైనా కొత్త వెర్షన్‌ను తయారు చేసేటప్పుడు ఏదైనా ఫలహారం పేరిట అంతర్గతంగా కోడ్ నేమ్‌తో పిల్చుకుంటూ ఉంటుందని, తర్వాత కూడా దాదాపు అలాంటి పేర్లతోనే ఆయా వెర్షన్‌లను విడుదల చేస్తూ వస్తున్నామని గూగుల్ తెలిపింది. 2009 ఏప్రిల్‌లో ప్రవేశపెట్టినప్పట్నుంచీ కప్‌కేక్ (ఆండ్రాయిడ్ 1.5), డోనట్, ఎక్లెయిర్, ఫ్రోయో, జింజర్‌బ్రెడ్, హనీకోంబ్, ఐస్‌క్రీమ్ శాండ్‌విచ్, జెల్లీ బీన్, కిట్‌కాట్, లాలీపాప్, మార్ష్‌మాలో, నూగాట్, ఓరియో పేర్లతో ఆండ్రాయిడ్ వెర్షన్స్‌ను గూగుల్ విడుదల చేస్తూ వచ్చింది. గతేడాది ఆగస్టులోనే ఆండ్రాయిడ్ పై పేరిట కొత్త వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఇవన్నీ తినుబండారాలు, చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లు మొదలైన ఆహారపదార్థాల పేర్లే కావడం గమనార్హం. ఆండ్రాయిడ్ ఎల్ ప్రవేశపెట్టడానికి ముందు దీనికి 'లడ్డూ' పేరు పెట్టొచ్చన్న ఊహాగానాలు కూడా వచ్చాయి.

# ఫ్యూచర్ కూపన్స్‌లో అమెజాన్‌కు వాటాలు

- 49 శాతం కొనుగోలుకు ఒప్పందం
- పరోక్షంగా ఫ్యూచర్ రిటైల్‌లో 3.58 శాతం వాటాలు




**న్యూఢిల్లీ:** అమెరికా ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్ తాజాగా ఫ్యూచర్ కూపన్స్‌లో 49 శాతం వాటాలు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా పరోక్షంగా ఫ్యూచర్ రిటైల్‌లో (ఎఫ్ఆర్ఎల్) కూడా వాటాలు దక్కించుకోనుంది. ఫ్యూచర్ కూపన్స్‌కు ఫ్యూచర్ రిటైల్‌లో 7.3 శాతం వాటాలు ఉన్నాయి. ఫ్యూచర్ కూపన్స్‌లో వాటాలను కొనుగోలు చేయడం ద్వారా ఫ్యూచర్ రిటైల్‌లో అమెజాన్‌కు 3.58 శాతం వాటాలు దక్కనున్నాయి. దేశీయంగా సుమారు 400 పైగా నగరాల్లో బిగ్ బజార్, ఎఫ్‌బీబీ, ఈజీడే క్లబ్ వంటి 2,000 పైచిలుకు స్టోర్స్‌ను ఫ్యూచర్ రిటైల్ నిర్వహిస్తోంది. ఒప్పందం విలువ వెల్లడించడానికి ఫ్యూచర్ రిటైల్ నిరాకరించింది. అయితే, మరిన్ని కొత్త ఉత్పత్తులు ప్రవేశపెట్టడానికి, డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తేవడానికి ఈ ఒప్పందం ఉపయోగపడగలదని సంస్థ పేర్కొంది. భారత కస్టమర్లకు అత్యుత్తమ షాపింగ్ అనుభూతి కల్పించే విషయంలో తమ నిబద్ధతకు ఈ పెట్టుబడులు నిదర్శనమని వివరించింది. అంతర్జాతీయంగా డిజిటల్ పేమెంట్స్ ట్రెండ్స్ గురించి తెలుసుకునేందుకు, కొత్త సాధనాలు ప్రవేశపెట్టేందుకు ఈ ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా తమకు అవకాశం దక్కగలదని ఫ్యూచర్ గ్రూప్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఫ్యూచర్ గ్రూప్‌లో అమెజాన్ సుమారు 10 శాతం వాటాల కొనుగోలు చర్చల్లో ఉందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ డీల్ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒప్పందం ప్రకారం ఎఫ్ఆర్ఎల్‌లో ప్రమోటర్లకు ఉన్న వాటాలను పూర్తిగా లేదా పాక్షికంగా కొనుగోలు చేసేందుకు అమెజాన్‌కు అవకాశం ఉంటుంది. 2019 జూన్ ఆఖరు నాటికి ప్రమోటరు గ్రూప్‌నకు ఎఫ్ఆర్ఎల్‌లో 47.02 శాతం వాటాలు ఉన్నాయి.

**1.2 లక్షల కోట్ల మార్కెట్..**

ప్రపంచంలోనే అత్యంత వేగవంతంగా భారత మార్కెట్ ఎదుగుతోంది. 2021 నాటికల్లా ఇది 1.2 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ ఇండియా, రిటైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం 2017లో దేశీ మార్కెట్ విలువ 795 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికన్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్, దేశీ పారిశ్రామిక దిగ్గజం ముకేశ్ అంబానీ ప్రతిపాదిత ఈ–కామర్స్ వెంచర్‌తో అమెజాన్ భారత మార్కెట్లో పోటీపడాల్సి వస్తోంది. అందుకే ఇటు ఆన్‌లైన్, అటు ఆఫ్‌లైన్ విభాగాల్లో కార్యకలాపాలు మరింతగా విస్తరించుకుంటూ స్థానం పటిష్టం చేసుకుంటోంది. ఇప్పటికే కే రహేజా కార్పొరేషన్ గ్రూప్‌నకు చెందిన షాపర్స్ స్టాప్, ఆదిత్య బిర్లా రిటైల్‌కు చెందిన మోర్ సూపర్‌మార్కెట్స్‌లో అమెజాన్ వాటాలు కొనుగోలు చేసింది. ఇది మూడో ఒప్పందం. ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్స్ విభాగంలో అమెజాన్ తన స్థానం మరింత పటిష్టం చేసుకోవడానికి ఈ డీల్ దోహదపడనుంది. అమెజాన్ ఇప్పటికే భారత మార్కెట్‌పై 5 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. నిత్యావసరాల సరుకుల విభాగంపై 500 మిలియన్ డాలర్ల పైగా ఇన్వెస్ట్ చేస్తోంది. అమెజాన్ ఈ వారమే ప్రపంచంలోనే తమ క్యాంపస్‌లో అతి పెద్ద దాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కరించింది. 15,000 మంది పైచిలుకు సిబ్బందికి ఇది సరిపోతుంది.

# 'జెట్' గోయల్ సంస్థల్లో ఈడీ సోదాలు

**విదేశీ మారక చట్ట ఉల్లంఘన ఆరోపణలు**



**న్యూఢిల్లీ:** విదేశీ మారక నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనలు ఉల్లంఘించిన ఆరోపణలపై జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ నివాసంతో పాటు ఆయనకు చెందిన పలు సంస్థల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం సోదాలు నిర్వహించింది. అదనపు సాక్ష్యాధారాలను సేకరించేందుకు ముంబైలోని గోయల్ నివాసం, ఆయన గ్రూప్ కంపెనీలు, వాటి డైరెక్టర్లు, జెట్ ఎయిర్‌వేస్ కార్యాలయాల్లోనూ తనిఖీలు చేసినట్లు అధికారులు తెలిపారు. విక్రయం, పంపిణీ, నిర్వహణ వ్యయాల ముసుగులో ఈ సంస్థలు అనుమానాస్పద లావాదేవీలు నిర్వహించాయని ఆరోపణలు ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సంస్థలన్నీ ఖర్చులు పెంచేసి చూపించడం ద్వారా భారీ నష్టాలు ప్రకటించేవని అధికారులు తెలిపారు. మరోవైపు, రూ. 18,000 కోట్ల మోసం కేసు విచారణలో నరేష్ గోయల్ సహకరించడం లేదని ఢిల్లీ హైకోర్టుకు కేంద్రం వెల్లడించింది. విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలన్న పిటిషన్‌ను గోయల్ ఉపసంహరించుకున్న సందర్భంగా జరిగిన వాదనల్లో ఈ మేరకు తెలియజేసింది.

# పండుగల సీజన్‌పై మారుతీ ఆశలు

- గతంలో కంటే ఈసారి మరిన్ని ఆఫర్లు
- నూతన మోడళ్లతో డిమాండ్ పెంచే యోచన




**జైపూర్:** ప్రభుత్వం నిర్ణయాల సంగతి ఎలావున్నా... తమ వంతు వ్యూహాలతో డిమాండ్ పెంచే దిశగా నిర్ణయాలను తీసుకుంటున్నట్లు మారుతీ సుజుకీ ఇండియా వెల్లడించింది. తమ వినియోగదారులకు సాధ్యమైనంత వరకు ఆఫర్లను ఇచ్చి ఈ పండుగ సీజన్‌లో విక్రయాలను పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) శశాంక్ శ్రీవాత్సవ చెప్పారు. 'ఈసారి పండుగల సీజన్ టర్న్‌అరౌండ్‌కు సమయంగా భావిస్తున్నాం. మొదటి త్రైమాసికంలో కంటే ఆగస్టులో ఆఫర్లు అధికంగానే ఉంటాయి. షోరూంలకు వస్తున్న ఎంక్వైరీల ఆధారంగా అమ్మకాలు పెరుగుతాయనే ధీమాతో ఉన్నాం. నూతన వాహనాలను మార్కెట్లోకి ప్రవేశపెడుతూ విక్రయాలను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. 'ఎక్స్‌ఎల్ 6' పేరిట మల్టీ పర్పస్ వెహికిల్ (ఎంపీవీ)ని బుధవారం నూతన కారును ప్రవేశపెట్టాం. తర్వలోనే మరో నూతన వాహన విడుదలకు సన్నద్ధంగా ఉన్నాం' అని వ్యాఖ్యానించారు.

## బులియన్ రూ.లలో

| | | |
|---|---|---|
| **ముంబై** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 38,640 | ▲ 210 |
| బంగారం (22 క్యారెట్లు) | 36,800 | ▲ 200 |
| వెండి (కిలో) | 48,200 | ▼ 100 |
| **చెన్నై** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 37,800 | ▼ 80 |
| బంగారం (22 క్యారెట్లు) | 36,000 | ▼ 80 |
| వెండి (కిలో) | 48,200 | ▼ 100 |
| **హైదరాబాద్** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 37,800 | ▼ 80 |
| బంగారం (22 క్యారెట్లు) | 32,160 | ▼ 80 |
| వెండి (కిలో) | 48,200 | ▼ 100 |
| **ప్రొద్దుటూరు** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 37,300 | ▲ 50 |
| బంగారం (22 క్యారెట్లు) | 34,550 | 0 |
| వెండి (కిలో) | 43,800 | 0 |
| **విశాఖపట్నం** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 38,680 | 0 |
| బంగారం (22 క్యారెట్లు) | 35,980 | 0 |
| వెండి (కిలో) | 45,500 | 0 |
| **ఏపీ బులియన్ అసోసియేషన్** | | |
| బంగారం (24 క్యారెట్లు) | 38,910 | ▲ 10 |
| బంగారం (22 క్యారెట్లు) | 36,000 | ▼ 80 |
| వెండి (కిలో) | 48,200 | ▲ 100 |

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

## ముడిచమురు... (బ్యారెల్)

| | | |
|---|---|---|
| నైమెక్స్ లైట్ స్వీట్ | 53.66 (రాత్రి 11.30కు) | $ 55.35 (గురువారం ముగింపు) |
| బ్రెంట్ | 58.84 (రాత్రి 11.30కు) | $ 59.92 (గురువారం ముగింపు) |

## కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 24-08-2019

| | |
|---|---|
| విశాఖ | 361-00 |
| చిత్తూరు | 348-00 |
| వరంగల్ | 313-00 |
| చెన్నై | 355-00 |
| ముంబై | 365-00 |
| విజయవాడ | 330-00 |
| నమక్కల్ | 340-00 |
| గోదావరి | 330-00 |
| **23-08-2019 ఫామ్ ధర...** | |
| హైదరాబాద్ | 310-00 |
| రిటైల్ (ఒక గుడ్డుకు) | 3.70 |
| బెంగళూరు | 335-00 |
| కోల్‌కత్త | 360-00 |
| ఢిల్లీ | 337-00 |

## ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

| కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు |
|---|---|---|
| ADANI PORT | 349.35 | 345.05 |
| ASIAN PAINT | 1580.4 | 1570.2 |
| AXIS BANK L | 663.9 | 661.15 |
| BAJAJ AUTO | 2749.15 | 2744.25 |
| BAJAJ FINSE | 6884.6 | 6767.35 |
| BAJAJ FINAN | 3174.35 | 3114.1 |
| BHARTI AIRTEL | 356.4 | 352.75 |
| BPCL | 329.35 | 313 |
| BRITANNIA I | 2466.65 | 2440.75 |
| CIPLA LTD | 465.9 | 464 |
| COAL INDIA | 188 | 180.85 |
| EICHER MOTO | 15383.45 | 15523.35 |
| GAIL (INDIA) | 124.4 | 120.65 |
| GRASIM INDU | 719.45 | 688.55 |
| HCL TECHNOL | 1087 | 1078.9 |
| HDFC LTD | 2043.75 | 2014.1 |
| HDFC BANK L | 2162.7 | 2174.1 |
| HERO MOTOCO | 2640.2 | 2626.25 |
| HINDALCO I | 180.25 | 176.55 |
| HUL | 1860 | 1872.1 |
| INDIABULLS | 467.85 | 450.55 |
| ICICI BANK | 395.4 | 399.1 |
| INDUSIND BA | 1310.5 | 1335.65 |
| BHARTI INFR | 246.95 | 246.55 |
| INFOSYS LIM | 802.2 | 795.7 |
| INDIAN OIL | 122.8 | 117.8 |
| ITC LTD | 236.1 | 240.05 |
| JSW STEEL L | 220.65 | 217 |
| KOTAK MAHIN | 1470.2 | 1478.25 |
| LARSEN & T | 1286.5 | 1294.25 |
| MAHINDRA &M | 533.25 | 511.8 |
| MARUTI SUZU | 6254.35 | 6208.55 |
| NTPC LTD | 118.5 | 114.75 |
| ONGC | 122.25 | 116.95 |
| POWER GRID | 201.5 | 202.75 |
| RIL | 1275.85 | 1246.75 |
| SBI | 271.1 | 268.55 |
| SUN PHARMAC | 427.8 | 414.55 |
| TATA MOTORS | 111.05 | 107.7 |
| TATA STEEL | 345.25 | 333.7 |
| TATA CONSUL | 2247.7 | 2216 |
| TECH MAHIND | 683.85 | 682.75 |
| TITAN COMPA | 1073.5 | 1061.75 |
| ULTRATECH C | 3861.8 | 3838.15 |
| UPL LIMITED | 547.25 | 518.05 |
| VEDANTA LIM | 137.4 | 129.05 |
| WIPRO LTD | 251.4 | 252.05 |
| YES BANK LI | 59.25 | 56.3 |
| ZEE ENTERTA | 351.15 | 328.95 |

**నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ**

| కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు |
|---|---|---|
| ABB INDIA L | 1339.8 | 1349.45 |
| ACC LIMITED | 1468.75 | 1464.6 |
| AMBUJA CEME | 197.3 | 197.55 |
| ASHOK LEYLA | 60.25 | 57.9 |
| BAJAJ HOLDI | 3335.3 | 3350.2 |
| BANDHAN BAN | 459.85 | 458.45 |
| BANK OF BAR | 93.5 | 90.65 |
| BHEL | 48.3 | 48 |
| BIOCON LIMI | 224.15 | 221.9 |
| BOSCH LIMIT | 13757.6 | 13402.95 |
| CADILA HEAL | 220.4 | 213.85 |
| COLGATE PAL | 1191.35 | 1189.9 |
| CONTAINER C | 487.75 | 482.3 |
| DABUR INDIA | 424.4 | 427.5 |
| DLF LIMITED | 152.1 | 144.45 |
| AVENUE SUPE | 1470.2 | 1485.75 |
| GENERAL INS | 168.2 | 160.25 |
| GODREJ CONS | 600.4 | 607.8 |
| HAVELLS IND | 647.2 | 657.2 |
| HDFC AMC LI | 2175.7 | 2138.2 |
| HDFC LIFE I | 517.2 | 528.45 |
| HINDUSTAN P | 238.3 | 226.45 |
| HINDUSTAN Z | 202.45 | 199.4 |
| ICICI LOMBA | 1179.9 | 1139.45 |
| ICICI PRU L | 386.6 | 382.6 |
| VODAFONE ID | 5.75 | 5.3 |
| INTERGLOBE | 1645.5 | 1621.1 |
| L&T FINANCE | 89.9 | 93.15 |
| LUPIN LIMIT | 738.65 | 737.35 |
| MARICO LIMI | 380.05 | 391.6 |
| UNITED SPIR | 582.5 | 564.4 |
| MOTHERSON S | 97.8 | 96.75 |
| MRF LTD | 57859.5 | 57572.45 |
| NHPC LTD | 23.25 | 23.25 |
| THE NEW IND | 105.45 | 104.4 |
| NMDC LTD. | 80.05 | 78.7 |
| ORACLE FIN | 3016.45 | 2909 |
| PAGE INDUST | 18107.3 | 17677.4 |
| PIRAMAL ENT | 1779.95 | 1724.5 |
| PETRONET LN | 238.8 | 238.75 |
| P&G HYGIENE | 10298.85 | 10279.55 |
| PIDILITE IN | 1359.7 | 1361.35 |
| STEEL AUTHO | 31.35 | 30.05 |
| SBI LIFE IN | 821.25 | 815.2 |
| SHREE CEMEN | 18409.35 | 18439.05 |
| SIEMENS LTD | 1147.6 | 1139.25 |
| SHRIRAM TRA | 1010.35 | 986.55 |
| UNITED BREW | 1305.25 | 1291.45 |

## బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

| కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు |
|---|---|---|
| Alphageo | 188.45 | 181.3 |
| Alu Flouride | 91.65 | 95.45 |
| Amar Raja Bat | 617.25 | 602.5 |
| And Bank | 17.55 | 17.6 |
| And Cemen | 2.23 | 2.13 |
| And Paper | 440.05 | 441 |
| And Petro | 39.2 | 37.4 |
| Anjani Portl | 138 | 143.35 |
| Aries Agro Ltd | 48.75 | 49.15 |
| Aurobindo Ph | 600.25 | 590.85 |
| Avantel Soft | 200 | 201.35 |
| Avanti Feeds | 281.55 | 282.4 |
| BN Rathi Sec | 19.15 | 19 |
| Balaji Amin | 250 | 231.65 |
| Bambino Agro | 150 | 157 |
| Bartronics | 2.36 | 2.36 |
| Bhagira Chem | 409.65 | 400 |
| Bhagya Nag | 20 | 19 |
| Bhagya Wood | 16.15 | 17 |
| Brilliant Sec | 0.7 | 0.67 |
| CIL Securi | 11.94 | 11.52 |
| Cont Coffee | 240.45 | 244.05 |
| CoroFert | 359.2 | 357.1 |
| Cosboard Ind | 6.35 | 6.55 |
| Country Club | 3.57 | 3.46 |
| Cubex Tub | 10.4 | 10.48 |
| Cybermate | 1.81 | 1.69 |
| DR Reddy | 2539.6 | 2545.1 |
| Danlaw Tec | 75 | 75 |
| DecCement | 347.2 | 351.05 |
| Divi's Lab | 1571 | 1568.4 |
| Divya Granit | 62 | 61.3 |
| Dolphin Medi | 1.02 | 1.02 |
| Dredgin Corp | 303.25 | 301.6 |
| Everest Org | 210 | 215.35 |
| Fortune Info | 24.9 | 23.55 |
| Four Soft | 19.45 | 20.3 |
| GMR Infra | 14.87 | 14.69 |
| GVK Power | 4.65 | 4.37 |
| Gati Corpn | 39.55 | 37.5 |
| Gayatri Proj | 109.1 | 112.3 |
| Gennex Lab | 3.55 | 3.33 |
| GodavDru | 14.1 | 17.45 |
| Goldstn Tele | 185 | 181 |
| Goldstone Tech | 10.5 | 10.77 |
| Granules (I) | 88.2 | 88.6 |
| HBL Nife Pow | 13.95 | 13.15 |
| HYDIndus | 1183.25 | 1189.85 |
| Heritage Food | 329.2 | 328.7 |
| HindFlurocarb | 12.39 | 12.18 |
| ICSA Ltd | 1.54 | 1.62 |
| IDL Industrs | 289 | 280.75 |
| IVRCL Infras | 0.43 | 0.41 |
| Incap | 22.8 | 24 |
| IndoNationl | 443 | 445.9 |
| Infotech En | 440.9 | 440 |
| Innaredy Com | 1.54 | 1.62 |
| JSTL | 19.5 | 20 |
| KCP LTD | 70.8 | 70.7 |
| KNR Constructio | 228.65 | 241 |
| KakatiCem | 144 | 144.1 |
| Kallam Spg | 8.5 | 8.79 |
| Kernex Micro | 19.75 | 20.75 |
| Krebs Bio | 70.55 | 74 |
| LGS Global | 3.25 | 3.14 |
| LancoIndus | 168.35 | 166.9 |
| Lokesh Mach | 34.6 | 33 |
| Lotus Choc | 15.85 | 15.4 |
| MIC Elec | 0.78 | 0.78 |
| Maytas Infra | 3.26 | 3.43 |
| Mold-tek | 47 | 46.65 |
| Moldtek Plastic | 286 | 274 |
| Moschip Semi | 11.25 | 11.78 |
| NCLInd | 103.05 | 104.2 |
| NETTLINX | 20.25 | 19.1 |
| NMDC Ltd | 80 | 78.65 |
| NagarAgrich | 27 | 26.05 |
| NagarConst | 53.85 | 51.85 |
| Natco Pharma | 546.05 | 542.8 |
| Nava Bh Ventur | 85.25 | 83.65 |
| Neha Inter | 1.03 | 1.08 |
| Neuland Lab | 445.8 | 459.35 |
| Nihar Info Glo | 8.6 | 9 |
| Nile | 184.8 | 186.15 |
| Northgate Tech | 0.29 | 0.28 |
| Oil Country | 5.43 | 5.99 |
| Ortin Lab | 9.44 | 9.63 |
| PennInd | 25.75 | 24.8 |
| PennProf | 2.08 | 2.18 |
| Phytochem I | 24.8 | 26.3 |
| Pitti Lamin | 32 | 31.65 |
| Pokarna | 121.5 | 119 |
| Prajay Engs | 6.76 | 6.19 |
| PremiExpl | 161 | 153.9 |
| Prism Cement | 83 | 83.25 |
| Ragsan Petro | 79.45 | 81.3 |
| Rain Industries | 80.3 | 79.95 |
| Raj Packagin | 24.95 | 23.85 |
| Ram Informat | 34.3 | 34.25 |
| RavilGr | 13.14 | 12.52 |
| Restile Cer | 2.61 | 2.62 |
| Roopa Indus | 8.85 | 9.21 |
| Sagar Cem | 562.4 | 555.7 |
| Samkrg Pist | 98.5 | 96.3 |
| Sampre Nutri | 15.75 | 16.55 |
| SangInd | 49.2 | 50.2 |
| Satvah. Ispat | 8.61 | 8.2 |
| Saven Techno | 15.05 | 16 |
| Sibar Auto | 18.2 | 17.35 |
| SrRayAlk | 21.7 | 20.7 |
| Srinivasa Ship | 17.05 | 17.2 |
| Sujana Towers | 0.64 | 0.67 |
| Surana Tele | 3.89 | 3.81 |
| Suryachakra Pow | 0.19 | 0.19 |
| Suryalata Sp | 121.3 | 121.25 |
| SuvarCem | 54.5 | 56.15 |
| Suven Pharma | 256.5 | 253.4 |
| TCI Finance | 10.5 | 9 |
| Taj Gvk Hotel | 120.95 | 120.7 |
| Tanla Solutions | 54.45 | 54.4 |
| Trans Biotek | 2.55 | 2.68 |
| Transport Co | 283.6 | 271.3 |
| Ushakiran Fi | 4.4 | 4.4 |
| V&K Soft | 1.89 | 1.98 |
| VBC Ferro | 25.9 | 25.25 |
| VST Indus | 3396.05 | 3408.65 |
| Viceroy Hotels | 1.24 | 1.19 |
| VijayTextil | 29 | 30.4 |
| Vimta Labs | 98.4 | 97.2 |
| Virat Crane | 20 | 22.2 |
| Virinchi Con | 42.95 | 41.4 |
| VisakaInd | 299 | 283.9 |
| Vision Tech | 1.06 | 1.01 |
| Vista Pharma | 8.4 | 8.33 |
| Vivimed Labs | 14.75 | 14.45 |
| ZenoTech Lab | 22 | 22 |



# నిజమేనా.. వాళ్లేనా?

**అంతరిక్షం నుంచి వస్తున్న గుర్తుతెలియని తరంగాలు**
**గుర్తించిన 'కెనడా టెలీస్కోప్' • గ్రహాంతర వాసులే పంపిస్తున్నారా..**
**వేరే ఏదైనా బలమైన కారణాలున్నాయా..?**

సడన్‌గా ఆకాశంలో భారీగా ఉరుములు.. మెరుపులు.. పైకి చూస్తే.. దట్టంగా కమ్ముకున్న మబ్బులో నుంచి ఏదో గుర్తుతెలియని వాహనం నెమ్మదిగా కిందకు వస్తోంది.. ఓ ఎడారి ప్రాంతంలో ఆ వాహనం ఆగింది.. అందులో నుంచి ఓ వ్యక్తి దిగాడు.. అతడే.. గ్రహాంతరవాసి.. ఈ సీన్ చాలా సినిమాల్లో చూసే ఉంటారు. అలాంటి సీన్ నిజంగా మన దగ్గర జరుగుతుందా.. సమీప భవిష్యత్తుల్లో గ్రహాంతరవాసులను మనం చూస్తామా.. అసలు గ్రహాంతరవాసులు ఉన్నారా..? ఈ ప్రశ్న ఇప్పటివరకు చాలాసార్లు విన్నాం.. వింటున్నాం.. వింటూనే ఉంటాం. గ్రహాంతరవాసుల ఉనికి కనుక్కునేందుకు కొన్నేళ్లుగా ఖగోళ శాస్త్రవేత్తలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వారి గురించి తెలుసుకునేందుకు మన శాస్త్రవేత్తలు కొన్ని రకాల సిగ్నల్స్‌ను అంతరిక్షంలోకి పంపుతూ ఉన్నారు. ఒకవేళ వారు మన సిగ్నల్స్‌ను విని తిరిగి మనకు పంపిస్తారేమోనన్న చిన్న ఆశతో ఇలా చేస్తున్నారు.

### ఎఫ్‌ఆర్‌బీ అంటే..

ఇటీవల మన పాలపుంత నుంచి కాకుండా వేరే నక్షత్ర సమూహం నుంచి భూమిపైకి గుర్తుతెలియని సిగ్నల్స్ వస్తున్నాయట. కెనడాకు చెందిన హైడ్రోజన్ ఇంటెన్సిటీ మ్యాపింగ్ ఎక్స్‌పెరిమెంట్ టెలీస్కోప్ తాజాగా కొన్ని వింత సిగ్నల్స్‌ను గుర్తించిందని పరిశోధకులు వెల్లడించారు. ఈ శబ్దాలకు ఫాస్ట్ రేడియో బరస్ట్ (ఎఫ్‌ఆర్‌బీ) అని పిలుస్తారు. ఇవి కొన్ని మిల్లీసెకన్ల సమయం మాత్రమే ఉంటాయి. మనం గ్రహాంతరవాసుల గురించి తెలుసుకునేందుకు పంపినట్లే.. వేరే గ్రహం నుంచి కూడా ఇలా సిగ్నల్స్‌ను పంపిస్తున్నారా అనే కోణంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. 2007లో తొలిసారిగా ఎఫ్‌ఆర్‌బీని గుర్తించారు. ఆ తర్వాత కూడా చాలా వచ్చాయి. కానీ అందులో రెండు సిగ్నల్స్ మాత్రమే మళ్లీ మళ్లీ వచ్చాయి. కెనడా టెలీస్కోప్ గుర్తించిన వాటిల్లో 8 సిగ్నల్స్ మళ్లీ మళ్లీ వచ్చినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

### నిజంగా వారే పంపిస్తున్నారా..?

మళ్లీ మళ్లీ వచ్చే సిగ్నల్స్‌ను మరింత లోతుగా విశ్లేషించే అవకాశం ఉంటుందని, వాటిలో ఏమైనా మార్పులు జరిగాయా అనేది కూడా తెలుసుకోవచ్చని కెనడాలోని మెక్‌గిల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుడు శ్రీహర్ష టెండుల్కర్ వివరించారు. 'ఎఫ్‌ఆర్‌బీల గురించి ఇప్పటివరకు ఎవరికీ తెలియదు. గెలాక్సీలను దాటుకుని వస్తున్నాయంటే దాని వెనుక ఏదో పెద్ద వ్యవహారమే ఉండి ఉంటుంది. ఏదైనా నక్షత్రం కృష్ణబిలంగా మారొచ్చు.. లేదా ఎవరైనా గ్రహాంతరవాసులు పంపిస్తూ ఉండొచ్చు'అని ఆయన పేర్కొన్నారు.

– సాక్షి సెంట్రల్ డెస్క్

# 26న కాంగ్రెస్ తమ్మిడిహెట్టి పర్యటన

**సాక్షి, హైదరాబాద్:** కాంగ్రెస్ నేతలు ఈ నెల 26వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలోని తమ్మిడిహెట్టి పరిశీలనకు వెళ్లనున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ్మిడిహెట్టి వద్ద రూ.38 వేల కోట్లతో 16.5 లక్షల ఎకరాలకు నీరదించే ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. తర్వాత టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక రీడిజైన్ పేరుతో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. అయితే తమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా నీరు వచ్చేదని, ఈ పాటికే ప్రాజెక్టు పూర్తి అయ్యేదని కాంగ్రెస్ వాదిస్తుంది. ఈ నేపథ్యంలో సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలతో పాటు పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రులు, పార్టీ నేతలు కరీంనగర్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ్మిహెట్టి ప్రాజెక్ట్ వద్దకు వెళ్లనున్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు రైల్లో ప్రయాణం చేసి అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ప్రాజెక్టు సైట్‌కు వెళ్లి పరిశీలిస్తారు.

# పీఆర్ శాఖలో 2,800 ఖాళీలు!

- పదోన్నతుల ద్వారా పోస్టుల భర్తీ
- మిగిలిన పోస్టులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా..

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖలోని వివిధ విభాగాల్లో దాదాపు 2,800 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిలో 700 వరకు పాత కార్యదర్శులు, 1,300 వరకు జూనియర్ పంచాయతీ సెక్రటరీ పోస్టులు, 800 వరకు ఎంపీడీవో, ఎంపీవో పోస్టులున్నట్లు జిల్లాల నుంచి రాష్ట్ర పీఆర్ శాఖ అధికారులకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జెడ్పీ సీఈవో మొదలుకుని డిప్యూటీ సీఈవో, డీపీవో, ఎంపీడీవో, ఎంపీవో, సెక్రటరీ పోస్టుల వరకు పదోన్నతులు, ఇతరత్రా రూపాల్లో భర్తీ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజాగా 311 పోస్టులకు మంజూరీ ఇచ్చిన నేపథ్యంలో ఈ ప్రక్రియ వేగవంతం కానుంది. పదోన్నతులు, బదిలీల ద్వారా వివిధ స్థాయిల్లోని పోస్టులు భర్తీ చేశాక, అవసరమైన మేర ఎంపీడీవో, ఎంపీవో, సెక్రటరీ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియామకాలు చేపట్టే అవకాశం ఉన్నట్లు పీఆర్ శాఖ వర్గాల సమాచారం. ఈ శాఖను పటిష్టం చేసి పచ్చదనం, పరిశుభ్రత, ఇతర కార్యక్రమాల అమలుకు పంచాయతీరాజ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీలలో అవసరమైన పోస్టుల భర్తీకి అనుగుణంగా విభాగాల వారీగా, హోదాల వారీగా పోస్టుల వివరాలను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసే అభివద్ధి, సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసేందుకు గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు కొన్ని పర్యవేక్షణ పరమైన అధికారాలిచ్చేందుకు యోచిస్తున్నట్లు సమాచారం.

### ఎంపీడీవో పోస్టుల భర్తీ ఇలా..

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 208 ఎంపీడీవో పోస్టులను 146 పదోన్నతుల ద్వారా, 62 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద భర్తీ చేయాలని పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాస్ ఆదేశించారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కింద 62 ఎంపీడీవో పోస్టులు భర్తీ అయ్యే వరకు తాత్కాలిక పద్ధతిలో స్టేట్, సబార్డినేట్ రూల్స్ సడలిస్తూ ప్రమోషన్ల కల్పన ద్వారా వాటిని నింపాలని సూచించారు. శుక్రవారం ఈ మేరకు వికాస్‌రాజ్ ఒక మెమో జారీ చేశారు. మొత్తం 208 పోస్టులకు 98 పోస్టులను ఎంపీవో (ఈవో–పీఆర్ ఆర్‌డీ), 101 పోస్టులను జెడ్పీపీ సూపరింటెండెంట్‌ల నుంచి, 9 పోస్టులు సెక్రటేరియట్‌లోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల నుంచి ప్రమోషన్లు కల్పించాలని సూచించారు. మొత్తం 539 మండలాలకు 539 ఎంపీడీవోలు అవసరం కాగా, ప్రస్తుతం 438 మంది ఉన్నారు. కొత్తగా ప్రభుత్వం 101 ఎంపీడీవో పోస్టులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## నేటి నుంచి పాఠశాలల్లో

# టీ–హాజరు

**ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ**

**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో నేటినుంచి టీ–హాజరు పేరుతో ఆన్‌లైన్ హాజరువిధానం అమలు కానుంది. ఈమేరకు విద్యా శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా టీ–హాజరు పేరుతో యాప్ రూపొందించింది. రాష్ట్రంలోని 29వేల పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసి ఆన్‌లైన్ హాజరు విధానం అమలు చేయాలని పాఠశాల విద్యా కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో రోజువారీగా ఎంతమంది టీచర్లు, విద్యార్థులు హాజరవుతున్నారు? ఎంతమంది గైర్హాజరు అవుతున్నారన్న లెక్క సంబంధిత పాఠశాలలో తప్ప మరెవరికీ తెలియని పరిస్థితి. రాష్ట్రంలోని 29 వేల పాఠశాలల్లోని 30 లక్షల మంది విద్యార్థుల్లో ఎంతమంది బడికి వస్తున్నారు? బడికి వస్తున్న వారిలో బాలికలు ఎంతమంది? బాలురు ఎంతమంది అన్న వివరాలేవీ తెలియట్లేదు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ ఈ మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ వివరాలతో నెలలో.. ఆరు నెలల్లో.. ఎప్పుడంటే అప్పుడు నిర్ణీత సమయంలో సగటున ఎంత మంది విద్యార్థుల హాజరీ వివరాల లెక్క తెలుస్తుందని విజయ్ కుమార్ వెల్లడించారు.







Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792